భాస్కర శతకము

21 ఉ. ఎడ్డమనుష్యుఁ డేమెఱుఁగు - నెన్ని దినంబులు గూడియుండినన్
దొడ్డగుణాఢ్యునందుఁగల - తోరపువర్తనలెల్లఁ బ్రజ్ఞనే
ర్పడ్డ విధంబు రీతి రుచి - పాకము నాలుకగాక యెఱుంగునే?
తెడ్డది కూరలోఁ గలయఁ - ద్రిప్పుచునుండిన నైన భాస్కరా.

22. ఎప్పుడదృష్టతామహిమ - యించుక పాటిలు నప్పుడెంత సొం
పొప్పుచునుండుఁగాక యది - యొప్పని పిమ్మట రూపుమాయఁగా
నిప్పున నంటియున్న యతి - నిర్మలినాగ్ని గురుప్రకాశముల్
దప్పిన నట్టి బొగ్గునకుఁ - ద్రాక్షణ పెంతయుఁ బట్టభాస్కరా.

23. ఏగతి బాటుపడ్డఁ గలదే - భువి నల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖగల - పుణ్యునకుం బలెఁ భూరిసత్వసం
యోగమదేభకుంభయుగ - యోగ్యతమాంసము నక్కకూనకే
లాగు ఘటించుఁ? సింహము త - లంచినఁ జేకురుఁగాని భాస్కరా

24. ఏడననర్హుఁడుండు నట - కేగు ననర్హుఁ డునర్హుఁడున్న చోఁ
జూడఁగ నొల్లఁడెట్లన న - శుద్ధగుణస్థితి నీఁగ పూయముం
గూడిన పుంటిపై నిలువఁ - గోరిన యటులు నిల్వనేర్చునే,
సూడిదఁబెట్టు నెన్నుదుటి - చొక్కపుగస్తురి మీఁద భాస్కరా.

25. ఏల సమస్తవిద్యల నొ - కించుక భాగ్యము గల్గియుండినన్
జాలు ననేకమార్గముల - సన్నుతికెక్కు నదెట్లొ యన్నన్
ఱాలకునైన విద్యలం తి - రంబుగ దేవరరూపుచేసినన్;
వ్రాలి నమస్కరించి ప్ర - సవంబులు పెట్టరె మీఁద భాస్కరా.

26. ఒక్కఁడె చాలు నిశ్చల బ - లోన్నతుఁడెంతటి కార్యమైన దా
జక్కఁగఁ జేయఁ గౌరవుల - [illegible] పట్టిన సేనకోటులం

జిక్కఁగనీక శత్రుబల - సేన ననేక శిలీముఖంబులన్
ముక్కపడంగఁ జేసి తుద - ముట్టఁడె యొక్క కిరీటి భాస్కరా.

27. కట్టడదప్పి తాముచెడు - కార్యముఁ జేయుచు నుండిరేని దోఁ
బుట్టినవారినైన విడి - పోవుట కార్యము దౌర్మదాంధ్యమున్
దొట్టిన రావణాసురునిఁ - దోఁ నెడఁబాసి విభీషణాఖ్యుఁడా
పట్టున రాముఁ జేరి చిర - పట్టముగట్టుకొనండె భాస్కరా.

28. కట్టడయైనయట్టి నిజ - కర్మము చుట్టుచువచ్చి యేగతిం
బెట్టునొ పెట్టినట్లనుభ - వింపక తీరదు; కాళ్లు మీఁదుగాఁ
గిట్టక వ్రేలుఁడంచుఁ దల - క్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
చెట్టున గబ్బిలంబులకుఁ - జేసిన కర్మముగాక భాస్కరా.

29. కట్టడలేని కాలమునఁ - గాదు శుభం బొరులెంతవారు చే
పట్టిన నైన మర్త్యునకు - భాగ్యము రాదనుచెల్లఁగల్ల కా
దెట్టని పల్కినన్; ధరణి - దేవవశిష్ఠులు రామమూర్తికిన్
బట్టము గట్టఁగోరి రది - పాయక చేకురెనోటు భాస్కరా.

30. కానక చేరఁబోలదతి - కర్ముఁడు నమ్మిక లెన్ని చేసినం
దానది నమ్మిడాసికద - తాయఁగఁబోయిన పాఁచివచ్చు; క
చ్చోవది మొట్టలంగొడుకు - చూపుచు నొక్కిన బోనుఁ జేతులుగాఁ
బోనని కానకాసమది - పోవుచుఁ గూలదె కోఁతి భాస్కరా.

31. కానిప్రయోజనంబు నను - కట్టడ శాంభవి నంతవిద్యవాఁ
డైనను [illegible] - కైవసమెట్టులా మహాశివట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ - దాను గురుండగు వినాయకుండు వాఁ
నేసును [illegible] - [illegible] కానకమెంతి? భాస్కరా.

32. కామితవస్తుసంపదలు - గల్గుఫలంబొరులాసపడ్డచో
నేమియుఁ బెట్టఁడేని సిరి - యేటికి? నిష్ఫల మున్నఁబోయినన్
బ్రామికపడ్డలోకులకుఁ - బండఁగనేమది యెండిపోవఁగా
నేమిఫలంబు? చేఁదువిడ - దెన్నటికైన ముసిండి భాస్కరా.

33. కారణమైన కర్మములు - గాక దిగంబడ వెన్నిగొందులం
దూరిన నెంతవారలకుఁ - దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధినొప్పు నుప్పరిగె - వైఖరిలంబుగ డాఁగియుండినం
గ్రూరభుజంగదంతహతిఁ - గూలఁడె లోకు లెఱుంగ? భాస్కరా.

34. చ. కులమున నక్కడక్కడన - కుంఠిత ధార్మికుఁ డొక్కఁ డొక్కఁడే
కలిగెడుఁగాక పెందఱుచు - గల్గఁగనేరరు; చెట్టుచెట్టునన్
గలుగఁగ నేర్చునే గొడుగు - కాయలు చూడఁగ నాడనాడ నిం
పలరఁగ నొక్కటొక్కటిన - యంబునఁ జేకురుఁగాక భాస్కరా.

35. ఉ. క్రూరమనస్కులౌ పతులఁ - గొల్చి భజించిన మంచివారికిన్
వారిగుణంబె పట్టిచెడు - వర్తన వాటిలు; మాధురీజలో
దారలు గౌతమీముఖము - పాయనదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి - కట్టడలన్నియుఁ దప్పి భాస్కరా.

36. గిట్టుట కేడఁ గట్టడలి - ఖంచిన నచ్చటఁగాని యొండుచోఁ
బుట్టదుచావు; జానువుల - పుస్కలనూడిచి కాశిఁజావఁగా
గట్టిన భూదరీకరంభ్రమలఁ - గప్పుచు దద్వ్యథి గుజ్జువాచునా
పట్టునఁ గొంచుమట్టికడఁ - బ్రాణము తీసెఁగదయ్య భాస్కరా.

37. చ. ఘనబలవత్త్వమచ్చుపడఁ - గల్గిన వానికి హాని లేనిచోఁ
దనదగు సత్త్వము ఱెచుచుఁ - దన్నిన నెట్లన? నీరులావుగాఁ

గనుపసియుంచినన్ జెరుకు - కట్టకు సత్వము చాలకున్నచోఁ
గనుపులు పెట్టినట్టి గడి - గండి తెగంబడకున్నె? భాస్కరా.

38. ఘనుఁడగు నట్టివాఁడు నిజ - కార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని - బ్రార్థన చేయుట తప్పుగాదుగా?
యనఘతఁగృష్ణజన్మమున - నావసుదేవుఁడు మీఁదకెత్తుగాఁ
గనుఁగొని గాలిగాఁ డకట - కాళ్లకు మ్రొక్కఁడె నాఁడు భాస్కరా.

39 ఘనుఁడొకవేళఁ గీడ్పడినఁ - గ్రమ్మఱ నాతని లేమి వాపఁగాఁ
గనుఁగొన నొకసత్ప్రభువు · గాక నరాధము లోపతెందఱుం
బెనుచెఱువెండినట్టి తఱిఁ - బెల్లున మేఘుఁడు గాక నీటితోఁ
దనుపఁదుపారముల్ శత శ - తంబులు చాలునటయ్య భాస్కరా

40. ఉ. చంద్రకళావతంసుకృప - చాలనినాఁడు మహాత్ముఁడైన నా
సాంద్రవిభూతిఁ బాసియొక - జాతివిహీనుని గొల్చియుంటతా
గీంద్రసుతాంఘ్రిపద్మమతి - హీనత నొందుట కాదుగా హరి
శ్చంద్రుఁడు వీరబాహుని ని - జంబుగఁ గొల్వఁడె నాఁడు భాస్కరా

41. చక్కఁదలంపఁగా విధి వ - శంబున నల్పునిచేతనైన నాఁ
జిక్కి యవస్థలం బొరలుఁ - జెప్పఁగరాని మహాబలాఢ్యుఁడున్
మిక్కిలి సత్వసంపదల - మీఱిన గంధగజంబు మావటీఁ
డెక్కి యదల్చికొట్టి కుది - యించిన నుండదె యోర్చి భాస్కరా.

42 చ. చదువదియెంతగల్గినర - సజ్ఞత యించుక చాలకున్న యా
చదువు నిరర్థకంబు గుణ - సంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం
బదనుగ మంచికూరనల - పాకముచేసిన నైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి - పుట్టఁగ నేర్చునటయ్య? భాస్కరా.

43 ఉ. చాలఁ బవిత్రవంశమున - సంజనితుండగునేని యెట్టి దు
శ్శీలుని నైన దత్కులవి - శేషముచే నొకకొంతయుం
జాలిమి నుద్ధరించును; సు - ధానిధిఁ బుట్టఁగఁగాదె శంభుఁడా
హాలహలానలంబు గళ - మందు ధరించుట పూని భాస్కరా.

44 ఉ. చేరి బలాధికుండొకఁడు - చెప్పినకార్యము చేయకుండినన్
బారము ముట్టలేఁడొక ని - షంబునఁ దాఁ జెడు నెట్టిధన్యుఁడున్
బోరక పాండుపుత్రులకు - భూస్థలిభాగము పెట్టకున్న కం
సారిని గాకుచేసి చెడఁ - డాయెనె కౌరవభర్త భాస్కరా.

45. చేసిన దుష్టచేష్టనది - చెప్పక నేర్పునఁ గప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయలు - ముట్టక యుండదదెట్లు? రాగిపైఁ
బూసిన బంగరుం జెదరి - పోవఁగ గడంగిన నాఁడు నాఁటికిన్
వాసినరాగి గానఁబడ - నాజనులెల్ల నెఱుంగ భాస్కరా.

46. చ. తగిలి మదంబుచే నెదిరిఁ - దన్ను నెఱుంగక దొడ్డవానితోఁ
బగఁగొని పోరుటెల్ల నతి - పామరుఁడై చెడు టింతెకాక తా
నగడి జయింపనేరఁడది - నిక్కము తప్పదు ధాత్రిలోపలన్
దెగి యొక కొండతోఁ దగరు - ఢీకొని తాఁకిననేమి భాస్కరా.

47. తడవఁగరాదు దుష్టగుణుఁ - దత్వమెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణమిట్లు వల్వదని - చెప్పినఁ గ్రొవ్వునఁ గోపచిత్తుఁడై
కడుఁదెగఁజూచుఁగా, పురుగ - గాఁగిన తైలము నీటిబొట్టుపై
బడునెడ నాక్షణంబెగసి - భగ్గున మండకయున్నె? భాస్కరా.

48. తనకు ఫలంబులేదని యె - దం దలపోయఁడు కీర్తిఁ గోరు నా
ఘనగుణశాలి లోకహిత - కార్యము మిక్కిలి శ్లాఘ్యమైన మే

లనుకొన్నఁ బ్రాణశేషుఁడు న - హస్రముఖంబులఁ గాలిఁ గ్రోలి తా
ననిశము మోవఁడే మఱి మ - హాభరమైన ధరిత్రి భాస్కరా.

49. తనకు నదృష్టరేఖ పిఱి - దంబుగఁ గల్గినఁగాని, లేదిఁకో
జనునకు నెయ్యెడన్ బరుల - సంపదవల్ల ఫలంబు లేదుగా,
కనుఁగవ లెస్సగాఁ దెలివి - గల్గిన వారికిఁగాక గ్రుడ్డికిన్
కనుపడునట్లు వెన్నెలలు - గాయఁగ నందొక రూపు, భాస్కరా.

50 ఉ. తాలిమితోడుతం దగవు - తప్పక నేర్పరి యొప్పుతప్పులం
బాలన సేయుఁగాక కట ను - పాయవిహీనుఁడు సేయనేర్చునే?
పాలును నీరు వేరుపఱు - పంగ మరాళ మెఱుంగుఁగాక మా
ర్జాల మెఱుంగునే తదురు - చారురసజ్ఞతఁ బూన భాస్కరా.

51. తాలిమితోడఁ గూరిమిఁ గృ - తఘ్నునకెయ్యెడ నుత్తమోత్తముల్
మేలొనరించినన్ గుణము - మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్
బాలిడి పెంచిన న్విషము - పాయఁగ నేర్చునె దానికోఱలం
జాలఁగ నంతకంత కొక - చాయను హెచ్చునుగాక భాస్కరా.

52 చ. తెలియని కార్యమెల్లఁ గడ - తేర్చుట కొక్క వివేకిఁ జేకొనన్
వలయు నటైనఁ దిద్దుకొన - వచ్చుఁ బ్రయోజన మాంద్యమేమియుం
గలుగదు; ఫాలమందుఁ దిల - కం బిడునప్పుడు చేత నద్దముం
గలిగినఁ జక్కఁ జేసికొను - గాదె నరుం డది చూచి భాస్కరా.

53 ఉ. దక్షుఁడు లేని యింటికిఁ బ - దార్థము వేఱొకచోటనుండి పే
లక్షలు వచ్చుచుండినఁ బ - లాయనమై చనుఁ గల్లగాదు, ప్ర
త్యక్షము గాఁగులున్ వటర్థ - లన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయమైన గండి తెగి - నట్టి తటాకములోన భాస్కరా.

54. దానపరోపకారగుణ - ధన్యత చిత్తములోన నెప్పుడున్
లేని వివేకశూన్యునకు - లేములువచ్చినవేళ సంపదల్
పూనినవేళ, నొక్కసరి - పోలును, జీకున కర్థరాత్రియం
దైన నదేమి పట్టపగ - లైన నదేమియు లేమ భాస్కరా.

55 దానముసేయఁగోరిన వ - దాన్యున కీయఁగ శక్తి లేనిచో
నైనఁబరోపకారమున - కైయొక దిక్కునఁ దెచ్చియైన నీఁ
బూనును, మేఘుఁడంబుధికిఁ - బోయి జలంబులఁదెచ్చి యీయఁడే
వానసమస్త జీవులకు - వాంఛితమింపెసలార; భాస్కరా.

56. దానముచేయనేరని య - ధార్మికు సంపదయుండియుండియున్
దాన ఫలానునందఁగుట - తథ్యము; బూరుగుమ్రానుగాచినన్
దాని ఫలంబు లూరక వృ - థాపడిపోవవె సందిగాలిచేఁ
గాయలలోన నేమిటికిఁ - గాక యభోజ్యము లౌట భాస్కరా.

57 క. నడవక చిక్కి లేమియగు - నాఁడు నిజోదరపోషణార్థమై
యడిగి భుజించుటల్ నరుల - కారయవ్యంగ్యము కాదు పాండవుల్
గడుబలశాలు రేవురు న - ఖండవిభూతి దొలంగి భిక్షముల్
గుడువరె యేకచక్రపురిఁ - గుంతియుఁ దారొకచోట భాస్కరా.

58 చ. సుతునకు నేర్పఁజాలని మ - నుష్యుఁడెఱుంగక తప్పవాడినం
గడు గృహమందె వెలంగుదురు - కానియదల్పరు లజ్జ తెల్లఁ; ద
ప్పడుగుటె పెట్టుచున్నదము - నప్పుడు బాలుని ముద్దుసేయఁగాఁ
దాదగుదిరిశోకాని పడఁ - ద్రోయుదు రేకువరైన భాస్కరా.

59 ఉ. నేరిచి బుద్ధిమంతుఁడొక - నీతివివేకము దెల్పినం జెడం
గాలమునున్నవానికది - కైకొనఁగూడదు నిక్కమరా

చారుఁడు రావణాసురుఁడ - సహస్రము నొందఁడె చేటుకాలముం
జేరువయైననాఁడు నిర - సించి విభీషణు బుద్ధి భాస్కరా.

60 చ. నాగిలినవేళ నెంతటి ఘ - నుండును దన్నొకరొక్కరెన్నుతో
నగపతి పోదిసేయక త - నంతట బుట్టక రాఁడు నిక్కమే
జగమున నగ్నియైనఁ గడు - సన్నగిలంబడియున్న నింధనం
బెగయఁగఁ ద్రోచియూఁదక ను - తెట్టురవుల్కొననేర్చు భాస్కరా

61 ఉ. పండితులైనవారు దిగు - వందగనుండఁగ నల్పుఁడొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన బు - ధప్రకరంబుల కేమియొగ్గగున్?
గొండొక కోఁతి చెట్టుకొన - కొమ్మలనుండఁగఁ గ్రిందగండభే
రుండమదేభ సింహనికురుంబము లుండవె? చేరి భాస్కరా.

62. పట్టుగ నిక్కుచున్ మదము - బట్టిమహాత్ములఁ దూలనాడినం
బట్టినకార్యముల్ చెడును - బ్రాణముబోవు? నిరర్థదోషముల్
పుట్టు; మహోగ్రగాఢని కు - బుద్ధి నొసర్చిన యజ్ఞతంత్రముల్
ముట్టకపోంటు దక్షునికి - మోసమువచ్చెగదయ్య భాస్కరా.

63 ఉ. పరహితమైన కార్యమతి - భారముతోడిదియైనఁ బూను స
త్పురుషుఁడు లోకముల్ పొగడఁ - బూర్వమునందొక కాలవర్షముం
గురియఁగ గోపకోటి గని - గోర్కివ గోవర్ధనాద్రి
గిరినొక కేలనెత్తెనట - కృష్ణుఁడు ఛత్రముగాను భాస్కరా.

64 ఉ. పలుచని హీనమానవుఁడు - పాటిదలంపక నిష్ఠురోక్తులం
బలుకుచు నుండుఁగాని మతి - భావమునందొక [illegible]
ప్పలుకులఁ బల్కఁబోవఁడు, వి - జ్ఞతఁ బెట్టిన [illegible]
డోలుగుచు నుండుఁగాని [illegible] - డోలు [illegible] భాస్కరా

65 చ. పలుమఱుసజ్జనుండుప్రియ - భాషలుపల్కుఁగఠోరవాక్యముల్
పలుకఁడొకానొకప్పుడవి - పలికినఁ గీడునుగాదు నిక్కమే
చలువకువచ్చిమేఘుఁడొక - చాడ్పునదావకగండ్లరాల్చినన్
శిలలగునోటు వేగిరమె - శీతలనీరముగాక, భాస్కరా.

66. ఉ. పాపపుఁ ద్రోవవానికొక - పట్టున మేను వికాసమొందినన్
లోపలదుర్గుణంబె ప్రబ - లుంగద, సమ్మఁగఁగూడదాతనిన్
బాపటకాయకున్ మునుపు - పైపయిఁగల్గినఁ గల్గుఁగాక నే
గూర్పున దానిలోఁగలప - రుద్ధపుఁ జేఁదునశించు భాస్కరా.

67. పూనినభాగ్యరేఖ చెడి - పోయినపిమ్మట నెట్టిమానవుండై
నను వాని నెవ్వరు ప్రి - యంబునఁ బల్కరు పిల్వరెచ్చటన్
దానదియెట్లొకోయనినఁ - దథ్యము పుష్పము వాడి వాసనా
హీనత నొందియున్నయెడ - నెవ్వరుముట్టుదురయ్య భాస్కరా.

68. పూరితసద్గుణంబుగల - పుణ్యునకించుక రూపసంపదల్
దూరములైనవానియెడ - దొడ్డగఁజూతురు బుద్ధిమంతులె
ట్లారయ గొగ్గులైన మఱి - యందులమాధురిఁజూచికాదెఖ
ర్జూరఫలంబులం బ్రియము - జొప్పడలోకులు గొంట భాస్కరా.

69. ప్రల్లదనంబుచే నెఱుక - పాటొకయింతయులేక, మెచ్చటన్
బల్లిదుడైన సత్ప్రభు న - బద్ధములాడినఁ దప్పిపోదు త
ట్లల్లనహాస్తిలిం గుమతు - లై శిశుపాలుఁడు దంతవక్త్రుఁడున్
గల్లలుఁ గృష్ణునిం బలికి - కాదెహతంబగుటెల్ల భాస్కరా.

70. ప్రేమనుగూడియల్పునకు - పెద్దతనంబును, దొడ్డవానికిన్
దామతి కొంచెపుంబని స - దంబగుకింపక యూయతాళుగా

పాముకరంబుతోఁ దగు గుణ - ప్రాభవం గుణిచేతనపానమాగకా ముం
దోషముగవచ్చునెగిఁ మిగుల - దోచనిచేతలుగాక భాస్కరా.

71 ఉ. ఫలమతిసూక్ష్మమైనను నృ - పాలుడు మంచిగుణాఢ్యుడైనచో
నలఘువిశేషలాభమని కై - కొనునర్థులు రెట్లు చంద్రికా
విలసనమైనదాసనిత - వింపఁ జకోరములాసజేర వె
చలువగలట్టివాఁడగుట - జందురునెంతయుఁగోరి భాస్కరా!

72. ఉ. బంధురసద్గుణాఢ్యుఁ డొక - పట్టునలంపటనొందియైన దు
స్సంధిదలంప డన్యులకుఁ - జాలహితంబొనరింతుగాక శ్రీ
గంధపుచెక్క రాగిలుచుఁ - గాదె శరీరులకుత్సవార్థమై
గంధములొత్తి బుట్టఁదరు - గంబడియుండుటనెల్ల భాస్కరా!

73 ఉ. బలముతొలంగు కాలమునఁ - బ్రాభవసంపద లెంతధన్యుడున్
నిలుపుకొనంగనోపఁడది - నిశ్చయముర్జునుఁడీశ్వరాదులం
గెలిచినవాఁడు బోయలకు - గీడ్పడిచూచుచుఁ గృష్ణుభార్యలం
బలువుర నీయడె నిలువఁ - బట్ట సమర్థుడుగాక భాస్కరా.

74. బలయుతుఁడైనవేళ నిజ - బంధుఁడు తోడ్పడుఁగాని యాత్మడే
బలముతొలంగెనేని తన - పాలిటిశత్రువదెట్లు పూర్ణుఁడై
జ్వలనుఁడు కానఁగాల్చుతరి - సఖ్యముఁజూపును వాయుదేవుఁ డా
బలియుఁడు సూక్ష్మదీప మగు - పట్టున నార్పదె గాలి భాస్కరా!.

75 ఉ. బల్లిదుఁడైనసత్ప్రభువు - పాయకయుండినఁగాని రథ్యలోఁ
జిల్లరివారు పూర్చుగుణ - శీలనఁ దేశముగల్గ దెట్లు యాదసా
జల్లవి చుదురుండెడసి - కృష్ణుని ప్రాణుఁడు బోటియున్న రం
జిల్లునె వెన్నెలో నగము - చీకటులన్నియుఁ బాయు భాస్కరా.

76 చ. భుజబలశౌర్యవంతులగు - పుత్త్రులఁ గాంచిన వారి కెయ్యెడన్
నిజహృదయేప్సితార్థములు - నిక్కము చేకురుఁ గుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁ డర్జునుఁడు - వీరపరాక్రమ మొప్ప దేవతా
గజమును దెచ్చి తల్లివ్రత - కార్యము దీర్చఁడె తొల్లి భాస్కరా
77 ఉ. భూనుతులైన దేవతలు - పూర్వము కొందఱు వావివర్తనల్
మాని చరింపరో యనుచు - మానవు లట్లచరింపఁబోల దం
భోనిధులన్నియుం దనదు - పుక్కిటఁబట్టె నగస్త్యుఁ డంచునా
పూనిక కెవ్వఁడోపునది - పూర్వమహత్త్వము సుమ్ము భాస్కరా.
78. భూపతి కాత్మబుద్ధి మదిఁ - బుట్టనిచోటఁ బ్రధానులెంత ప్ర
జ్ఞాపరిపూర్ణులైనఁ గొన - సాగదు కార్యము కార్యదక్షులై
చూపిన ద్రోణభీష్మకృప - యోధు లనేకులుగూడి కౌరవ
క్ష్మాపతి కార్యమేమయినఁ - జాలిరెచేయఁగ వారు భాస్కరా.
79. భూరిబలాఢ్యుఁడైనఁ దల - పోయక విక్రమశక్తిచే నహం
కారమునొందుటల్ తగవు - గాదతఁ డొక్కెడ మానపోవుఁగా
వీరవరేణ్యుఁ డర్జునుఁడు - వింటికి నేనధికుండ నంచుఁ దా
నూరక వింటి నెక్కిడఁగ - నోపఁడు కృష్ణుఁడు లేమి భాస్కరా.
80. భ్రష్టుఁడు కర్మవంతులగు - బాంధవు లెందఱుగల్గినన్ నిజా
దృష్టము లేదు గావున ద - రిద్రతఁ బాపఁగ లేరు సత్కృపా
దృష్టిని నిల్పి లోకులకు - దుస్థరసంపదలిచ్చు లక్ష్మి యా
జ్యేష్ఠకు జేటికిన్ గలుగఁ - జేయదు తోడనె పుట్టి భాస్కరా.
81 చ. మదిఁదనసేనపడ్డ యెడ - మంచిగుణోన్నతుఁ డెట్టిహీనునిన్
వదలఁడు మేలుచేయునని - వశ్యము మున్నుగ నాదరించుఁగా

త్రిదశవిమానమధ్యమునఁ - దెచ్చెకృపామతి సారమేయమున్
మొదల నిడండె ధర్మజుఁడు - మూగినురావళిచూడభాస్కరా.

82 ఉ. మాటలకోర్వఁజాలఁడభి - మానసమగ్రుఁడుప్రాణహానియౌ
చోటులనైనఁ దానెదురు - చూచుచునుండుఁగొలంకులోపలన్
నీట మునింగి నప్పుడతి - నీచములాడిన రాజరాజుపో
రాటమొనర్చి నేలఁబడ - డాయెనె భీమునిచేత భాస్కరా.

83. మానవనాథుఁడాత్మరిపు - మర్మమెఱింగిన వాని నేలినం
గాని జయింపలేఁడరులఁ - గార్ముకదక్షుఁడు రామభద్రుఁడా
దానవనాయకుంగెలువఁ - దానెటుఁగోపుఁదదీయనాభికా
స్థానసుధన్విభీషణుఁడు - తార్కొని చెప్పకయున్న భాస్కరా.

84. మానవుఁడాత్మకిష్టమగు - మంచిప్రయోజన మాచరించుచోఁ
గానకయల్పుఁడొక్కఁడది - గాదని పల్కిన హానిపల్కకై
మానఁగఁజూడఁడాపని స - మంచితభోజన వేళనీఁగ కా
లూనిన వంటకంబు దిన - కుండఁగ నేర్పగునోటు భాస్కరా.

85. మానిని చెప్పనల్లరుక - మాలినవాఁడటు చేసినన్మహా
హానిఘటించునే ఘనుని - కైన ననంశయ మూర్పణఁగృపా
హీనతబల్కినన్దశర - థేశ్వరుఁడంగన మాటకై గుణాం
భోనిధిరాముఁబాసి చని - పోవఁడె శోకముతోడ భాస్కరా.

86 చ. మునుపొనరించుపాతక మ - మోఘముజీవులకెల్లఁబూనియా
వెనుకటిజన్మమందనుభ - వింపక తీఱదు రాఘవుండు వా
లినిబడనేసి తాఁగుడ - లీలయదూద్భవుఁడై కిరాతుచే
వినిశితబాణపాతమున - వీడ్కొనఁడే తనమేను భాస్కరా.

87\. రాకొమరుల్ రసజ్ఞుని ది - రంబుగ నున్ననుంచినట్లు భూ
లోకమునందు మూఢుఁడమ - లోపల నుంపరు నిక్కమేకదా?
చేకొనిముద్దుఁగాచదువు - చిల్కనుబెంతురు గాక పెంతురే
కాకము నెవ్వరైన శుభ - కారణ సత్మని సేవ్య భాస్కరా.

88\. లోకములోన దుర్జనుల - లోఁతు నెఱుంగక చేరరాదు సు
శ్లోకుఁడు చేరినంగవయఁ - జూతురు చేయుదు రెక్కసక్కెముల్
కోకిలఁగన్న చోటగుమి - గూడి యనవ్యపుఁగూఁతలార్చుచుం
గాకులు తన్నవేతఱిమి - కాయముతల్లడమంద భాస్కరా.

89\. లోనుదృఢంబుగాని పను - లోభిని నమ్మియసాధ్యకార్యముల్
కానక పూనునే వతఁడు - గ్రక్కునఁ గూలును నోటిపుట్టపై
మానపుడెక్కిపోవనొక - మాటుబుటుక్కున ముంపకుండునే
తానొక లోఁతునంగెడసి - దానిఁదరింపఁగ లేక భాస్కరా.

90\. వంచన యింతలేక యొటు - వంటి మహాత్ముల నాశ్రయించినం
గొంచెమెకాని మేలునమ - కూడదదృష్టము లేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మనని - శంబును వీఁపున మోచునట్టి రా
యంచకు దుంపతూండ్లు దిన - నాయెఁగదా ఫలమేమి భాస్కరా.

91\. వట్టుచుఁ దండ్రియత్యధమ - వర్తనుఁడైననుగాని వానికిం
బుట్టిన పుత్రకుండు తన - పుణ్యవశంబున దొడ్డధన్యుఁడౌ
నెట్టన మఱ్ఱివిత్తుమును - పెంతయుఁ గొంచెముదాఁ బుట్టు నా
చెట్టుమహోన్నతత్వమును - జెందదె శాఖలనిండి భాస్కరా.

92\. చ. వలనుగఁ గానలందుఁ బ్రతి - పక్షమునంబులి నాలుగైదు పి
ల్లలఁగను దూడనొక్కటి ని - లంగను ధేనువు రెంతమూఁడునేఁ

దులకట్టులైన బెబ్బులికి - టుంబము లల్పములాయె నాలమం
దలు గడువృద్ధిఁ జెందవె య - ధర్మపు ధర్మము దెల్పభాస్కరా.

93. వలవదు క్రూరసంగతి య - వశ్యమొకప్పుడు సేయఁబడ్డచోఁ
గొలఁదియె కాక యెక్కువలు - గూడవు తమ్ములపాకులోపలం
గలసిన సున్నమించుకయ - కాక మఱించుక యెక్కువైన చో
నలుగడఁ జుఱ్ఱుచుఱుమని - నాలుక పొక్కకయున్నె భాస్కరా.

94. ఉ. వానికివిద్యచేత సిరి - వచ్చెనటంచును విద్య నేరఁగాఁ
బూనినఁ బూనుఁగాక తన - పుణ్యము చాలక భాగ్యరేఖకుం
బూనఁగ నెవ్వఁడోపు సరి - బోచెవి పెంచునుగా కదృష్టతా
హీనుఁడు కర్ణభూషణము - లెట్లుగణింపఁగనోపు భాస్కరా.

95. సంతతపుణ్యశాలి నొక - జాడను సంపదవాసిపోయి తా
నంతటఁబోక నెట్టుకొని - యప్పటియట్ల నసించియుండు మా
సాంతమునందుఁ జందురుని - నన్ని కళల్ పెడఁ బాసి పోయినం
గాంతివహింపఁడోటు తిరు - గంబడి దేహమునిండభాస్కరా.

96. చ. సకలజనప్రియత్వము ని - జంబుగఁ గల్గిన పుణ్యశాలి కొ
క్కొకయెడ నాపదైన దశ - వుండదు వేగమె పాసిపోవుఁగా
యకలుషమూర్తియైనయమృ - తాంశుఁడు రాహువు క్రమ్మి మింగినం
టకటక మానియుండెఁడె దృ - ఢస్థితినెప్పటియట్ల భాస్కరా.

97. ఉ. సన్నుతకార్యదక్షుఁడొక - చాయ నిజప్రభయప్రకాశమై
యున్నపుడైన లోకులకు - నొండొక మేలొనరించు సత్త్వసం
పన్నుఁడు భీముఁడాద్విజుల - ప్రాణముకావఁడె యేకచక్రమం
దెన్నికగా బకాసురుని - నేపున రూపడఁగించి భాస్కరా.

98 చ. సరసగుణ ప్రపూర్ణునకు - సన్నపు దుర్గుణ మొక్కవేళయం
దొరసిన నిట్లు కీడగు - నోయని చెప్పిన మాట నేర్పుఁగా
బురదయొకింత మకంటితముఁ - బొందిన వేళల జిల్లవిత్తుపై
నొరపిన నిర్మలత్వమున - నుండవె నీరములెల్ల భాస్కరా.

99. సరస దయాగుణంబుగల - జాణము హింగణునొచ్చి దసుండియుం
దలచుగ వానికావపడి - దాయఁగవత్తురు లోకులెట్లనం
జెట్టుకరపంబుగానఁగను - జిప్పిలిపోయిన మీఁదఁబిప్పియై
ధరబడియున్నఁజేరవె ము - దంబునఁజీమలు పెక్కు భాస్కరా.

100 ఉ. సారవివేకవర్తనుల - సన్నుతికెక్కిన వారిలోపలం
జేరినయంత మూర్ఖులకుఁ జేపడదానద యొట్టు లన్నఁగా
సారములోన హంసముల - సంగతి నుండెడి కొంగపిట్ట కే
తీరునఁ గల్గనేర్చును ద - దీయగతుల్ దలపోయ భాస్కరా.

101 ఉ. స్థానము తప్పివచ్చునెడఁ - దానెటువంటి బలాఢ్యుఁడున్ నిజ
స్థానికుఁడైనయల్పుని క - తంబున నైనను మానపోవుఁగా
కానల లోపలన్ వడలి - గంధగజంబొక నాఁడు నీటిలోఁ
గానక జొచ్చినన్ మొసలి - కాటుకు లోఁబడదోటు భాస్కరా.

102 చ. సిరిగలవాని కెయ్యెడలఁ - జేసిన మేలది నిష్ఫలంబగున్
నెఱిగురిగాదు పేదలకు - నేర్పునఁ జేసిన సత్ఫలంబగుఁ
వఱపునవచ్చి మేఘుఁడొక - వర్షము వాడినచేల మీఁదటం
గురిసినఁగాక యంబుధులఁ - గుర్వఁగ నేమి ఫలంబు భాస్కరా.

103. సిరివలెనేని సింహగుహ - చెంతనసింహిబడిగాలు సింహముల్
కరుల వధింపఁగా నచటఁ - గల్గును దంతచయంబు ముత్యముల్
హరువుగ నక్కఁజొక్కఁకడ - నాశ్రయమందిన నేమిగల్గెడుం
గొరిసెలు పూడలోఁకలును - గొమ్ములు నెమ్ములుగాక భాస్కరా

104. స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కిన వానినొక్కము
ష్కరుడతి నీచవాక్యములఁ - గాదని పల్కిన నమ్మహాత్ముఁడుం
గొఱంతవహింపఁడయ్యెడ న - కుంఠిత పూర్ణసుధాపయోధిలో
నరుగుచుఁ గాకి రెట్టయిడి - నందున నేమికొఱంత భాస్కరా.

105. స్ఫురతరకీర్తి మంతులగుఁ - బుత్రులఁ గాంచినఁగాక యూధము
ష్కరులఁ గనంగఁ దేజములు - గల్గవుగా మణికీలితాంగుళీ
భరణములంగుళంబులకు - భస్థితిఁ బెట్టినఁగాక గాజుటుం
గరములు పెట్టినంతన వి - కాసము గల్గునటయ్య భాస్కరా.

106 ఉ. సేసగ వాంఛితాన్నము భు - జింపఁగ లభ్యముగాక లేనిచో
మేనులుడస్సియుండుట నిజ - మేకద దేహులకగ్ని హోత్రుఁడా
నే నిజభోజ్యముల్ గుడుచు - నేనియుఁ బుష్టివహించు లేనినాఁ
డూని విభూతిలోనడఁగి - యుండఁడె తేజముతప్పి భాస్కరా.

107. కాళినిజప్రబుద్ధి తిర - మైన విధంబునఁ బెట్టబుద్ధులా
వేళలకంతె కాని మతి - వెన్కకు నిల్వవు హేమకాంతియు
న్నాళులకుండుఁగాని యొక - నాఁడు పదంపడి సానఁబట్టినన్
దాళుకయుండునే యినుప - తాటకుఁ జాయలు పోక భాస్కరా.

108. హీనకులంబునందు జని - యించిన వారికి సద్గుణంబులె
న్నేనియుఁ గల్గియున్న నొక - నేరము చెందకపోదు పద్మముల్
భానుని గాంచియుంబురదఁ - బుట్టుటవల్ల సుధాకరోదయం
బైనసహ్యమొందవె ప్రి - యంబునఁ జూడఁగలేక భాస్కరా.

109. ఇంచుక సేవ్యుచాలకని - హీనతఁజెందిన నాకవిత్వమున్
మించువహించె నీకతన - మిక్కిలి యొప్పునఁ దోలుబొమ్మలన్
మంచి వివేకి వానికెర - మాటున నుండి ప్రశస్తరీతి నా
డించిన యాడవే జనుల - డెందము నింపవె ప్రీతి భాస్కరా.

భాస్కరశతకము.

అర్థములు.

1, అర్థము — మునిసన్నుత=మునులచే పొగడబడుచున్నట్టియు, భద్రమూర్తి=నాకుగురుస్వరూపుడవైనట్టియు, దూరాగమనప్రయాసమునకున్= దూరమునుండి వచ్చుటవలన గలిగిన శ్రమకు, తాదదారె=తమంతటతామె. శ్రీగలభాగ్యశాలిన్=సంపదగలయైశ్వర్యవంతుని, సమస్తవాహినుల్=నదులన్నియు, సాగరున్=సముద్రుని రత్ననిలయుండనికాదె=రత్నములకు స్థానభూతుడనియేకదా.

తా. నదులు పలుపాట్లుపడియైనను రత్నములకు నిధియనువట్టి యపేక్షతో సముద్రుని జేరుచున్నట్లు జనులు బహుకష్టముల సహించియైన దమంతటతామె శ్రీమ గనబఱచు భాగ్యవంతునింటికి వచ్చుచుందురు.

వ్యు. శ్రీ=ఆశ్రయింపబడినది, సాగరము=సగరపుత్రులచే త్రవ్వబడినది. వాహిని=ప్రవహించునది. నా. నా. శ్రీ=లక్ష్మి, సరస్వతి, కాంతి, కీర్తి.

రూ. తారు=(రూ) తాము తమదు.

2. అ. అంగనన్=ఆడుదానిని, తనయంకకున్=తనస్వాధీనమునకు, మహాబలాఢ్యున్, మహత్=గొప్పదియగు, బల=బలముతో, ఆఢ్యున్=కూడుకొనినవానిని, ఒడ్డి=కల్పించి, తలపెట్టున్=ఆలోచించును, తొల్లి=పూర్వమందు, రానిదుర్యుక్తులు=పిలుపడని చెడుయుక్తులను, పన్ని=కల్పించి, కరంబులు=హస్తములు.

తా. చిత్రాంగి బుద్ధిమంతుడగు సారంగధరునిపై లేనిపోని మాయలుపన్ని యాతని కాలుసేతుల నఱకించినట్లు స్త్రీలుతమకు లోబడనంత బలముగల వానినైన

ను బలుమాఱులు పన్ని చంపజూతురు గనుక వారిని నమ్మగూడదు.

వ్యు. చిత్రాంగి=చిత్రములైన అవయవములు గలది. భాస్కరుడు=ప్రకాశించువాడు. రూ. పదము. పాదము, పదమ్ము.

వ్యా. లింగబోధకములగు. డు. ము. వు. వర్ణకములు ఏకవచనమునందే వచ్చును. వీనిలో ము వర్ణమునకు మూ ముడిగాని పూర్ణబిందు పూర్వక బు వర్ణకముగాని వికల్పముగా వచ్చును. పదము, పదమ్ము, పదంబు. కరము. కరమ్ము. కరంబు. చేసెన్ చేయు ధాతువు, భూతార్థకము, ప్రథమపురుషము, ఏకవచనము.

3. అక్కరపాటు=అవసరము, వచ్చుసమయంబునన్=కలుగునప్పుడు, మక్కువన్=ప్రేమతో, ఉద్ధరించుటలు=పోషించుటలు, మైత్రికిన్=స్నేహమునకు, తక్కక=విడిచిపోక, వచ్చుచుండుట=ఏతెంచుట, నిదానము=ప్రత్యక్షము, కాదు + ఎ=కాదా అగునని భావము.

తా॥ అవసరము వచ్చినపుడు బంధువు లొకరికొకరు సాయపడుచుండుట మైత్రికి తగినదియేసుమీ? నీటిలో నొకప్పుడు పడవలమీద బండ్లును బండ్లమీద పడవలును వచ్చుచుండుట దీనికి దృష్టాంతముకదా.

వ్యు. మైత్రి=మిత్రునిధర్మము॥ నానా॥ మక్కువ=ప్రేమ| కోరిక, నిదానము=ఆదికారణము, యోచన, రోగనిర్ణయము, తలంపన్, తుమున్నర్థకము-ద్విత్వాంతము-ధాతువువద్దను ఇసహిత అవర్ణము చేర్చుట వలనతుమున్నర్థకము పుట్టును.

4. యాచకుల=బిచ్చగాండ్రయొక్క, ఆశలు=కోరికలు, లోభవర్తియై=పిసినితనమునకు నధీనుడై, గడపినన్=జరపినచో, ఈడు=(సంపదల) ఈయడు, లేగలన్=పసిదూడలను, కుడువగనీనిచోన్=కుడుచుకోనీయని పక్షమందు, కెంటి=తూలిపడి.

తా॥ మానవులు పేరాసతో మాడల కీయకుండ గానావులు పాలన్నియు దాచే పొందవలెనన్న దురభిప్రాయముతో నుండగా నావులట్టివారికి బాలీయ్యవు, అట్లేమానవుడు పేరాసగల వాడైతన్ను యాచించినవారియొక్క కోర్కెలదీర్పకుండ దగిలి జేసినచో ధర్మదేవతయాలోభికిగూడ నిచ్చుటమానివేయుచుండును.

సమా-అడిగిన యట్టి యాచకులు క. ధా. యాచకుల+ఆశలు, ష. త, లోభవర్తి, తృ. స. ధర్మ+దేవత, సంభావనాపూర్వ పద క. ధా.

ప్రి, ఆర, ని. అగ, వ్యా. అంతటను వ్యాపించునది.

నా. నా—పాలు 1 భాగము 2 వంతు 3 తీరము 4 అధీనము.

వ్యా—ఈనిచో, నూ-ఇచ్చినను సర్వంబునకీయగు

5. అతి=మిక్కిలి, గుణ=సద్గుణములచే, హీన=హీనుడైన, లోభికిన్=పిసినివానికి, పదార్థము=ద్రవ్యము, కల్మి=భాగ్యము, ఇంపుగాన్=చక్కగా, నతమని శాశ్వతమని, తనకట్టడన్=తనయేర్పాటున, మీఱక=అతిక్రమింపక, రొందున్=రొచ్చోటనైనను, కతుకగన్=నాలుకతోక తుకటకు.

తా॥ ఉక్కతనస్వభావమును విడువకనదులు నిండినప్రవాహములతో ప్రవహించుచున్నను నానదులయందు నీరు మిక్కిలి తక్కువగానున్నను వాలుకతో గతుకుచుండును గాని చక్కగ ద్రాగజాలదు, అట్లే లోభియైనవాడు తనకుసంపదలున్నను లేకపోయినను మితముగానె యనుభవించును గాని సంపదలున్నప్పుడైన బాగుగ ననుభవింపజాలడు.

వ్యు. దేహము=దహింప బడునది, నా.నా.గుణము=ఐశ్వర్యము, త్యాగము, తాడు, సంధి, ఇంద్రియము పదార్థము=శబ్దములయొక్క అభిధేయము, వస్తువు; పదార్థములు 7 విధములు, ద్రవ్యము, గుణము, కర్మము, సామాన్యము, విశేషము, సమవాయము, అభావము.

వ్యా॥ పదార్థము=విశేష్యము-అమహత్తు-కలుగు ధా, కృ, కలిమి.

6. అదన=సమయము, కూర్చి=ప్రియముగలుగజేసి, ఆదరము=ప్రేమ, విభుండు=ప్రభువు, గతికి=దాపునకుదెచ్చి, మొదటికి మోసము=అసలే చెడిపోవును, పశుబృందమున్=పశువులయొక్క సమూహమును.

తా॥ మానవుడు పశువులను ప్రేమతో బిలిచినచో పాలిచ్చును గాని యాపాడుగ గత్తితో గోసినచో పాలనుపొందలేడు మొదటికి చెడుగల్గును. అట్లేరాజుమంచిమాటలచే నడిగినచో బ్రజలు ద్రవ్యమునిచ్చుచుందురు కానిబలాత్కారము చేసితెండని నిర్బంధించిన నీయకుండగ వాని విడిచి పోవుదురు.

నా. కూర్చి=ద్వితీయావిభక్తి ప్రత్యయము. ప్రజ=సంతతి, విభుడు=బ్రహ్మ-శివుడు-సర్వవ్యాపకుడు. రూ. అదను-పాదను, ఎవ్వారికి-ఎవ్వరికి-ఏరికి, తలంచి-తలచి,

కూర్చి-కూరిచి. వ్యా. పాదుగుమూలము. మిశ్రము.

7. అనర్హునిన్=తగనిమనుష్యుని, చరించువంతలో=సంచరించునప్పుడు, ఎరియంగన్=పరితపించునట్లు, అవమానము=మర్యాదచేయక పోవడము, అనఘుఁడైనను=పాపరహితుఁడైనను, చేకుఱన్=వచ్చును, ఏయనువుననైనన్=యేయుపాయముచేతనైనను, అలయింపదె=బాధింపదా.

తా॥ ఇనుముతో గూడవసించుచుండుటచేత నగ్నిహోత్రునకుగూడ సమ్మెట పోటువలన బాధ కలుగుచున్నట్లు భూమియందు సౌఖ్యునితో గూడిన మంచివానికి సయితము అవమానము కీడు సంభవించుచుండును. ఏయుపాయముచేతనైనను దప్పదు.

వ్యు. ధరిత్రి=సర్వమును ధరించునది. అగ్ని=పైకిపోవునది. నా. నా. ఎరియు=కాలు, అనువు=అనుకూలము, అగ్ని=చిత్రమూలము రూ. ధరిత్రీ-దరిత్రి-ధరా. ప్రవి. అగ్ని (చెవి) అగ్గి. వ్యా॥ తాను-సర్వనామముల పునరుక్తిని వారించుటకై ఉపయోగించునది. దీనికిబహువచనము. తమ్ము. తమకు-తారు-తప్పవు-క్రియ. తప్పు-ధా-వ్యతి ప్ర॥బ॥

8. అలఘు=గొప్పవియగు, గుణ=గుణములచేత, ప్రసిద్ధుఁడు=ప్రఖ్యాతిచెందినవాఁడు, సుజనుండు=గొప్పవాఁడు, వలచి=కోరి, ఒకించుక=కొలది, ఒక్కకొఱిదెండు=ఒకచేరెఁడు, మహాఫలదుఁడు, మహత్=గొప్పదియగు, ఫలదుఁడు=ఫలమునిచ్చునట్టి కృష్ణుఁడు, భాగ్యములు=ఐశ్వర్యములు. ఈఁడె=ఈయఁడా.

తా॥ కుచేలుడు భక్తితో జేరెడటుకులు కొనిపోయి కృష్ణునికీయగా నతండతనికిమిగుల గొప్పయైశ్వర్యమునిచ్చెను అట్లే గుణవంతుడు తనకిష్టుడైయుండి తాన తనికిగొంచెమిచ్చినప్పటికి నతడు కొంచెమిచ్చిన వానికే యధికఫలము నిచ్చును.

వ్యు. కుచేలుఁడు=చినిగినవస్త్రములుగలవాఁడు కృష్ణుఁడు=కృష్ణ వర్ణముగలవాఁడు. నా. నా. భాగ్యము=అదృష్టము. సుకృతము. రూ. కొఱిదిలి-కొఱిదిరి, వి. భాగ్యము. దరిద్రము, కీడు, మేలు.

వ్యా. మహాఫలదుఁడు. కర్మధారయసమాసము. సంఖ్యాపూర్వముగాని-విశేషణవిశేష్యముల సమాసము. కర్మధారయనాబరగు. తెలిసి-తెలియు-ధా. క్త్వా. కళ. ధాతువునకు ఇకారము చేర్చుటవలన క్త్వార్థకము పుట్టును.

9. అవని విభుండు, అవని=భూమికి, విభుండు=భర్తయగురాజు, నేరుపరి

రై = తెలివిగలవాఁడై, చరించినన్ = ప్రవర్తించినయెడల, కొల్చువారలు = సేవించువారలు, అవగుణులు = దుర్బుద్ధిగలవారు, చేకురున్ = నెరవేరును, ప్రవిమలనీతిశాలి ప్రవిమల = మిక్కిలి నిర్మలమైయున్న, నీతి = రాజనీతిచే, శాలి = కూడుకొనినవాడు, మర్కటంబులే = కోతులే, తవిలి = ప్రయత్నము చేసి, జలధిన్ = సముద్రమును, సుర = దేవతలకు, అరులన్ = శత్రువులైన రాక్షసులను, తుంచి = చంపి, ఒనర్పరే = చేయలేదా

తా॥ రాజనీతియందు నేర్పుగల రాముడు సముద్రలంఘనము, రక్కసుల నురుమాడుట మొదలగు కార్యముల నీచములగు కోతులచేతనే చేయించుకొనినట్లు నేర్పరియగు రాజు అల్పులగు సేవకులచేతనే గొప్పకార్యములు జేయించుకొనగలడు

వ్యు. అవని = రాజులచేరక్షింపబడునది. రాముడు = యోగీశ్వరుల హృదయములో రమించువాడు, మర్కటము = ఇరుకొమ్మలలో వచ్చునది. నానా. మర్కటము = సాలెపురుగు. రూ. నేరుపరి — నేర్పరి.

వ్యా. విభుండు — ఇకారాంతవ్యతిరిక్తములగు మహద్వాచకములకు బిందుపూర్వక డువర్ణకము వచ్చును. సురారులు షష్ఠి. తత్పురుషము.

10. ఉదరము = పేరిమి, ఆత్మబలోన్నతిన్, ఆత్మ = తనయొక్క, బల = బలముయొక్క ఉన్నతిన్ = అధికముచేత, మూలము = కారణము, హిరణ్యపూర్వకశిపన్ = హిరణ్యశబ్దము పూర్వమందుంగల కశిపుశబ్దవాచ్యుడను, దనుజుండు = రాక్షసుడు, ఎగ్గు = కీడు, క్షయితంబును = నాశనమును,

తా॥ పూర్వము దురాత్ముడగు హిరణ్యకశిపుడు కోపముతో గుణనిధియగు ప్రహ్లాదునకు నపకారముచేసి మృతిపొందెను. అట్లే లోకమున మనుష్యుడు కొంచెమైన నేమిలేనట్టి బలహీనుడగు మంచివానిని బాధించినచో నప్పుకవచ్చును.

వ్యు. నరుడు — అగ్నియు తనవశము చేసుకొనువాడు. నానా. ఆత్మ. మనస్సు, బుద్ధి, జీవుడు. మూలము — మొల్లంగిచెట్టు, వేరు. రూ. మూలము — మూలకము, పేరిమి — ప్రేమ.

11. అరయుచున్ = విచారించగా, చరియించినన్ = సంచరించినను; వానిబాహుపన్ = అతనియొద్ద, శీకారము = [illegible]; వెలిగారము = వెలిగారమనుపేరయొక్కయు

ప్ర. పొత్తుగడగూడునె = అతుకునా.

తా॥ తులిమిబంగారమైనను పొత్తుకొనునపుడు వెలిగారముండనిచో పొత్తుకొనదు. అట్లే మనుజుడు తానెంతనేర్పరియైనను వానికగ్గలపు గౌరవము సమకూర్చునట్టి యుపకారి లేనిచో మేలు సంప్రాప్తముకాదు.

వ్యు॥ మనుష్యుడు = మనువువలన పుట్టినవాడు. నా. నా. పొత్తు—కలుక; పొందు, రూ. పొత్తు—అతుకు; బంగారము—బంగారు. వి. ఉపకారి—అపకారి. ప్రః మనుష్యుడు—మానిసి.

వ్యా. నేరుపరి, (దేశ్యము) లేదు—క్త్వ లేక మహత్క కృదంతము అవ్యయము కాను ధాతువు, వ్యతిరేకము—బావార్థకము, కూడి అనియుండును.

19. ఈక్షితిన్ = ఈభూమియందు అర్థకాంక్షన్ = ధనమందలియాశను పాయక = విడువక, ఎల్లలోకులు = సమస్తజనులు, సత్ప్రభుని = మంచిప్రభునియొక్క రాకలన్ = వచ్చుటలను, చంద్రికాపేక్షన్ = వెన్నెలయొక్క కోరికచేత; చెలంగి = సంతోషించి; చకోరపుంజములు = వెన్నెల పులుగులు, అపారమదంబునన్ = అంతులేని సంతోషమున, పూని = పొంది; ఎదురుచూడవె = వీక్షించవా.

తా॥ చకోరపక్షులు వెన్నెలలకాసించి మిగుల సంతసము చెందుచు చంద్రోదయముకొరకు నిరీక్షించుచుండును. అట్లే మానవులు ధనమును మదిలో కాంక్షించి తమ్ము పోషించెడి ప్రభువుయొక్క రాకనిమిత్తమెదురు చూచుచుందురు.

వ్యు. చంద్రుడు = సంతోషింపజేయువాడు; చంద్రిక = చంద్రునితో కూడినది నా. నా. క్షితి = ఉనికి, చిటికవేయునంతకాలము, నాశము, ప్రభువు = సమర్థుడు విష్ణువు.

రూ. చంద్రుడు—చందురుడు; పూని—పూనిచి; పూన్చి. వ్యా. పాయుధాతువు॥ పాయక; చకోరపుంజములు—షష్ఠీ. ఇంపు వర్ణకములకు కుప్పసదళములు పరములగునపుడు ద్రుతము పుంగాగమము రావచ్చును. అప్పుడు ద్రుతప్రకృతికములవలె స్వత్వము తక్క తక్కిన రూపములు వచ్చును. అనుమాత్రముచే రెండురూపములు చకోరపుంజములు—చకోరపుంజములు' పూనుధాతువు కృదంతము కాదు.

18. జగమందున్ = లోకమందు, [illegible]

నవాడై, కోల్పడున్=అంతయును పోగొట్టుకొనుచు, కాయలాకులన్=పండ్లు, పర్ణము
ములు, కాల్నడన్=కాలినడకతో, మున్ను=పూర్వము, వనికిన్=అరణ్యమునకు, చరిం
పడె=సంచరింపలేదా.

తా॥ దశరథమహారాజు కొడుకగు రాముడు కాలినడకతో నడవికేగి కాయల
ను నాకులను దినుచు దిరుగవలసివచ్చెను. కావున మనుజుడు తానెంతటివాఁడయినను
దైవానుగ్రహము లేనప్పుడు సమస్తమును బోగొట్టుకొని దేశములయందు సంచరించు
చుండును.

నా. నా. [illegible], రాముడు-పరశురాముడు, బలరాముడు.

రూ. జగము—జగత్తు, నడ—నడక, తాన్—తాను. మహాత్ముడు-కర్మధా
రయ సమాసము. కాయలాకులు—ద్వంద్వసమాసము, ఉభయపదముల అర్థము ప్ర
ధానముగా గలది ద్వంద్వసమాసము.

14. ఉరుకరుణాయుతుండు, ఉరు=గొప్పదియగు, కరుణాయుతుండు=దయ
తోఁ గూడినవాడు, సమయోచితము, సమయము=కాలమునకు, ఉచితము=తగినదానిని, ఉ
గ్రవాక్పరుషతన్, ఉగ్ర+భయంకరమైన, వాక్=వచనముల యొక్క, పరుషతన్=కాఠి
న్యమున, అంబుదము=మేఘము, అశేషజనంబులు, అశేష=సమస్తమయిన, జనంబు
లు=జనులు.

తా. మేఘము మొదట ఉఱిమి యాధ్వనిచేత లోకులకు భయము పుట్టించుచు న
న్నను తరువాత జనులందరు మిగుల నానందించునట్లు వర్షింపకమానదు అట్లే కరుణాలు
డు సమయమును బట్టి యొకకఠిన వాక్యము బలికినను తరువాత దప్పక ఫలము
కలిగించును.

వ్యు. అంబుదము=నీటినిచ్చునది. పౌరుషము=పురుషునిపని. నా. నా. వర్షము-
సంవత్సరము, జంబూద్వీపము, భారతాది వర్షములు. భారతము-జంబుకము. ఇలావృ
తము. మొదలయినవి. వ్యా. అంబుదము-ద్వితీయాతత్పురుషము. కరుణాయుతుండు-
తృతీయాతత్పురుషము.

15. ఉరుగుణవంతుడు=గొప్పగుణములు గలవాడు, ఒడ్లు=ఇతరులు, ఒండు=ఒక
కపకారమున్=అపకారమును, తనకున్=బుద్ధితోడను, చేసినన్=ప్రారంభించినను, తా

లిమిన్=ఓర్పుతో.

తా॥ చెఱకు మానవులు తన్ను గర్వముచేగొని మర్దించుచున్నను వారి కపకారము చేయక తనయందున్న వెన్నను పోవుచేసి తన్ను మర్దించు వారలకు నిచ్చుచున్నది అట్లే మంచిగుణములు కలవాడు తనకితరులు హానిచేయుచున్నను దానువారికి మేలే చేయునుగాని యపాయము చేయఁడు.

నా నా. పగలు=శత్రువులు. రూ. ఒజులు—ఒజ్జ. వ్యా. సుగుణావంతుఁడు=బహువ్రీహిసమాసము. అన్యపదార్థము ప్రధానముగాగలది బహువ్రీహిసమాసము. ఏలుగడు ఏలుట ధా॥ క్రియ, వ్య. ప్ర. ఏ. కర్తృపదము, సుగుణయుతుఁడు,

16. ఉన్నత=గొప్పదియగు; బలు=బలముతో; కాలివేన్=చూచినవాడను; అంచున్=అని ఒల్లక్=ఇష్టపడని; అన్యమున్; అన్య=ఇతరునియొక్క పతివ్రతాంగనా=పతివ్రతాస్త్రీయొక్క; సురతమున్=సంభోగమును; భూతికిన్=ఐశ్వర్యములకు; కడసుమ్ము=చివరసుమీ; కూలన్=తెగిపడగా; దశకంఠుడు=రావణాసురుడు; ఆసపడి=కోరి; భృత్యులన్=సేవకులను; తుంగిపోవడె=చచ్చిపోలేదా,

తా॥ రావణుడు కావరముచే గ్రిందుమీదుచూడక సీతను కామించి హితులతోను, సేవకులతోను రణరంగమున జచ్చెను కావున మానవుడు నేనుబలశాలినని గర్వించి తన్ను వలవని కాంతపొందగోరినచో దనయైశ్వర్యము ప్రాణములు పోవును,

వ్య. పతివ్రతా=పతియందు నియమముగలది; దశకంఠుడు=పదికంఠములు గలవాడు; భూతి=విశేషముకలుగునది. నా నా. భూతి=భస్మ; ఏనుగు శృంగారము రూ. శిరస్సు—శిరము. వ్యా. సాంతకములకు పాలంతశబ్దములకును పాలు వైకల్పికముగా లోపించి రెండురూపము లేర్పడును. శిరస్సు—శిరము; దశకంఠుడు. బహువ్రీహిసమాసము. నీతి. తనమదముచేత పతివ్రతను అభిలషింపగూడదు.

17. పాటు=ప్రయాసము, పడకుండినన్=పడకపోయినను, ఏపారగన్=అతిశయించునట్లు, ప్రయాసమున్=కష్టమును, ఒందిన=పొందినట్లు, దేవదానవుల్=దేవతలు రాక్షసులు, శౌరికిన్=కృష్ణునికి, శృంగారపుబ్రోవు=అందముల, కుప్పయగు కౌస్తుభరత్నము=కౌస్తుభమణి

తా॥ రాత్రిందివములు కష్టములొందెను సురాసురులందఱు వారికిగాకను

ద్రిములో నుద్భవించిన లక్ష్మియును కౌస్తుభమాణిక్యమును, శ్రీహరిపడకుండ తప్పివచ్చిన విష్ణువునకు సంప్రాప్తమైనవి. అట్లేగొప్పయదృష్టము కలవానికి ప్రయాస మక్కఱలేకయే ఫలము గలుగుచుండును.

వ్యు. దేవతలు - క్రీడించువారు, దానవులు - దనువనెడి స్త్రీవలన పుట్టినవారు, శౌరి - శూరవంశమునందు పుట్టినవాఁడు, లక్ష్మి - సర్వమును చూచునది, నానా. ఫలము - జాజికాయ, ప్రత్తికాయ, నాగటికఱ్ఱ. వ్యా. దేవదానవుల్ - ద్వంద్వసమాసము.

18. ఊరక=ఏమియుఁ దెలియక, ఒదిగి=వంగి, దురాత్మకుండు=దుర్జనుడు. ఓర్వలేక=సహింపలేక, నూరుటంకములు=నూరేసిటంకములు (టంకమనగా పదియారడబ్బులయెత్తు బంగారునాణెము) చేసెడివి=వెలగలవి, చినిఁగిపో=అచీరలు చినిగి పోవునట్లు.

తా॥ బట్టలు నూరుటంకములు వెలచేయుచున్నవైనను పెట్టెలో నొదిగియున్నప్పటికిని దనకేమియు ఫలము లేకపోయినను జిమ్మటపురుగా వస్త్రములు ముక్కలుగా గొరుకుచుండును. అట్లే తనజోలికి రాకుండ మంచివాఁడొకమూలనుండినను దనకుఫలము లేకపోయినను నిష్కారణముగ దుర్జనుండా మంచివానికి నపకారము చేయుచుండును.

వ్యు. విద్య=తెలిసికోఁదగినది. ప్ర. విద్య. + వి. విద్దె. వ్యా. సజ్జనుఁడు కర్మధారయసమాసము. సాంస్కృతపదముల సమాసము. సాంస్కృతికము. మిశ్రము, అచ్ఛికము. అని సమాసములు మూఁడువిధములు.

19. ఎట్టుగన్=ఏప్రకారమైనను, ప్రాప్తము=పొందదగిన భాగ్యము, పట్టుపడంగనేరవు=సంభవింపవు, నిబద్ధి=నిజము, సురావలిన్; సుర=దేవతలయొక్క, ఆవలిన్=సమూహమును, గట్టు=మందరపర్వతమును, పెకల్చి=పీకి, పాల్కడలిన్=పాలసముద్రమును మధించిరి [illegible]చిరి. వెట్టియొకాక=కూలిలేక చేయుపనేగాని, యేమనుభవించిరి=ఏమియనుభవించిరి.

తా॥ రాక్షసులు దేవతలతో సఖ్యముచేసి మందరపర్వతమును త్రవ్వితెచ్చి కవ్వముగాఁజేసి పాలసముద్రమును కష్టపడి తరిచినను, వారికి సుంతేనియు నమృతము

తక్కినదికాదు కావున లోకములో మానవుడెంత కష్టపడినను దానననుభవింప దగిన యదృష్టము లేక పోయినప్పుడు తానుబడ్డ కష్టమునకు ఫలముచెందలేడు.

వ్యు. అమృతము = దీనిచేత చావరు. నానా: సుర = గాలి, మద్యము, త్రాగు గిన్నె. రూ. ఎట్లు—ఎట్టు. ఆవళి—ఆళి వ్యా. సురావళి షష్ఠీతత్పురుషము. సాంస్కృతికము. నీతి. ఎంతకష్టపడినను ప్రాప్తములేనిది యేమియును సంభవించదు.

20. ఎడపక = విడలిపెట్టక, దుర్జనుండు = దుర్మార్గుడు, ఒనరించును గాని = చేయును గాని, ఒకయించుకయైనను = కొంచెమైనను చీడపుర్వు = చీడపురుగు, పుడిసెండు = కొంచెము; ఇచ్చి = యిచ్చి; పుష్పఫలభూరుహము, పుష్ప = పువ్వులతోను; ఫల॥ పండ్లతోను కూడుకొనిన భూరుహము = చెట్టును.

తా॥ చీడపురుగు బాగుగ వృద్ధిపొందుచున్న పండ్లచెట్లనుయొక్క లుగ గొరికి తినుచుండును గాని చేరెడునీరుపోసి యొకచెట్టునైనను పెంచలేదు. అట్లు దుర్జనుడు పరులకెంతయు కీడుచేయగలడు గాని యొకనికైనను మేలుచేయలేడు.

వ్యు, భూరుహము = భూమియందు మొలచినది. నానా. ఇలము = కురుజేలు, ఎఱ్ఱతామర, రూ. భూరుహము—భూవిరుహము. వ్యా. తినున్—క్రియ తినుధాతు సకర్మకము—తద్ధర్మము ప్రథమపురుష ఏకవచనము. పుష్పఫలభూరుహము మధ్యమలోపిపద సమాసము. నడిమిపదములోపించునది మధ్యమపదలోపి సమాసము.

21. ఎడ్డె = మూర్ఖుడైన; దొడ్డగొప్పవాడైనట్టి, గుణాఢ్యునందున్ = గుణములతో కూడుకొనినవానియందు; కలతోరపువర్తనలెల్లన్ = కలిగియున్న మంచినడతలన్నిటిని, ప్రజ్ఞన్ = తెలివిచేత, రుచిపాకము = రుచులయొక్క తారతమ్యము; తెడ్డు = గొయ్యగరిటె, కలయన్ = అంతటను, త్రిమ్మరుచుండినన్ = తిరుగుచున్నను.

తా॥ బాగుగపండినట్టి కూరలయొక్క చవిని నాలుక తెలుసుకొనును గాని యెల్లప్పుడు కూరలో దిరుగుచున్నను తెడ్డు రుచిని తెలుసుకొనలేదు. అట్లే గుణాఢ్యునందుగల మంచివర్తనలు వివేకి తెలుసుకొనును గాని గుణాఢ్యుతో నెంతకాలము సహవాసము చేసినను మూర్ఖుడు తెలుసుకోలేడు.

నానా. దినము = పగలు, పాకము = పంట, పరిపాకము, కార్యపాకములు మొదలు, ద్రాక్షపాకము, కదలీపాకము, నారికేళపాకము. రూ, నాలుక-నాలిక. వ్యా.

గుణాఢ్యుఁడు - తృతీయాతత్పురుషము.

22. అదృష్ట. తామహిమ=భాగ్యము యొక్క పెంపు, ఎంచుక=కొంచెము, పాటిలన్=కలుగునో, ఇంపుసొంపు=చక్కదనము యొక్క యతిశయము, ఒప్పని పిమ్మటన్=విడిచిపోయినతర్వాత, మాయుఁగా=మాసిపోవునుగదా, అతి...శముల్; అతి=మిక్కిలి; నిర్మలిన=స్వచ్ఛమైన, అగ్ని=అగ్నిహోత్రుని యొక్క; గుఱు=గొప్పదియగు, ప్రకాశముల్=కాంతులు.

తా॥ బాగుగ అగ్ని యొక్క ప్రకాశము గలిగినప్పుడు ప్రకాశించెను నాయగ్ని కాంతి నశించినతోడనే మిక్కిలి చల్లనిదగుచున్నది. అట్లే యదృష్టమున్నంతకాలము మానవుడు ప్రకాశించును గాని యది లేనప్పుడు మిగుల మాఱురూపము పొందును.

నా. వా. మహిమ=ఐశ్వర్యము; సొంపు=సంతోషము, ప్రసన్నత=సుఖము

రూ॥ మహిమ—మహిమము, పాటిలు—పాటిల్లు. వ్యా. ఇమనిచ్ ప్రత్యయాంతశబ్దములకు ముపర్ణకము వైకల్పికముగావచ్చును. మహిమ—మహిమము. పాటిల్లు కొన్నితత్సమక్రియల యంతమందు ద్విరుక్త లకారముండును.

23. ఏగతిన్=ఏరీతిచేత, పాటుపడ్డన్=కష్టపడుచున్నను. భువిన్=భూమియందు, అల్పునకున్=నీచునకు, సమగ్రతాభోగము=నిండయిన సౌఖ్యము, భూరి...సము, భూరిసత్వ=గొప్ప బలము యొక్క, సంయోగ=కూడికగల; మదేభ=మదపుటేనుగు యొక్క, కుంభయుగళ=కుంభద్వయమునందు, ఉత్ + స్థితమాంసము=పుట్టినట్టి మాంసము, చేకుఱుగాని=లభించును గాని; లభించుట=సంప్రాప్తమగును.

తా॥ మదపుటేనుగు కుంభస్థలములయందున్న మాంసమున పేక్షించినచో సింహమునకు లభించును గాని యెంతప్రయాసపడినను నక్కపోతునకు లభింపదు. అట్లే నిండయినసౌఖ్యము భాగ్యవంతునకు లభించును గాని యెంతకష్టపడినను నీచునికి లభింప నేరదు.

వ్యు. ఇభము=మదమును పొందునది. నా. వా. భోగము=పాముపడగ, పాము యొక్క శరీరము. పాలనము. భోగములు యెనిమిది. గృహ-భోజన శయ్య వస్త్ర-అభరణ-స్త్రీ పుష్ప-గంధ-తాంబూలములు. మదము=ఏనుగు క్రొవ్వు, గర్వము, సంతోషము- మదములు యెనిమిది. అన్న-అర్థ-స్త్రీ-విద్యా-కుల-రూప ఉద్యోగ యౌవనములు

వ్యా. పాటుపడ్డన్- ద్రుతాంతము, మాంసము, కర్మణిపదము.

24. అనర్హుడు=చెడ్డమనుష్యుడు, ఏగున్=పోవును, అర్హుడు=మంచివాడు ఒల్లడు=ఇష్టపడడు, అశుద్ధస్థితిన్, అశుద్ధ=పరిశుభ్రము కాని, గుణ=వస్తువులయందు స్థితిన్=ఉండుటచేత, పూయమున్=చీమును, కూడినపుంటపైన్=కూడికొనినకురుపు మీద, నూడిద=కానుకగ, నిల్వనేర్చునే=నిలువకలదా.

తా॥ ఈగ మంచివాసనగల కస్తురియొద్దకుబోక చెడువాసనగల చీముతో నిండియున్న కురుపుమీదనే వ్రాలుటకిష్టపడునట్లు అయోగ్యుడు మంచివానికడకు బోవొల్లక యయోగ్యునొద్దకే పోవుటకు నిష్టపడుచుండును.

వ్యు. రూ. కస్తూరి-కస్తురి- వ్యా. ఎటన్-దుస్రి. అవ్యయము. ఉండున్. క్రియ ఉండుధాతువు.తి. ప్ర. ఏ. ఒల్లడు దీనికి వ్యతిరేకమందేకాని భావమందు ప్రయోగము లేదు. వ్యతిరేక-వ్ర. ఏ.

25. ఏల=ఏమిలాభము భాగ్యము=అదృష్టము అనేకమార్గములన్=అనేకపద్ధతులచేత, సన్నుతికిన్=ప్రఖ్యాతికి, అది+ఎట్లు+ఒకో+అనన్=అదిఏలాగనగా, తిరంబునన్=స్థిరముగా, వ్రాలి=క్రిందపడి, ప్రసవంబులు=పువ్వులు.

తా॥ రాళ్లు విద్యలనభ్యసింపకపోయినను వానిఅదృష్టవశమున దేవతారూపమునొంది యందమైనమస్కారములకు పాత్రములగుచున్నవి. కావున మానవులు భాగ్యముండినయెడ ననేకమార్గములచే నుతింపబడుదురుగాని కేవలముచదువుకొనుటవలన గాదు

వ్యు. మార్గము=అడుగులచేత తుడువబడినది. నానా. మార్గము=మృగశీర్షానక్షత్రము- మార్గశిరమాసము- వ్యా- వ్రాలి-నమస్కరించి. క్త్వార్థకములు- అవ్యయములు- కళలు-ధాతువు తుదను ఇకారముచేర్చుటవలన క్త్వార్థకము పుట్టును.

26. నిశ్చల=చలింపని, బల=బలముచే, ఉన్నతుడు=అధికుడయినవాడు కార్యమైనన్=పనియైనను, ఒనర్చున్=చేయుకొనుచు, ధేనుకోటులన్=ఆవులగుంపులను తత్ప్రబలసేనన్, తత్=ఆకురురాజులయొక్క, ప్రబల=బలముతోకూడిన, సేనన్=సైన్యమును, అనేకశిలీముఖంబులన్=అనేకబాణములచేత, మొక్కపడంగజేసి=ఓడించి, ఒక్కకిరీటి=ఒక్కఅర్జునుడు.

తా॥ కౌరవవీరులు పెక్కుమంది యేకీభవించి విరటుని గోగణములను దోలుకొనిపోవుచుండగా నర్జునుడొక్కడేపోయి వారినోడించి గోవులనన్నిటిని మరలించికొ

నివచ్చైన అట్లె స్వార్థము, ముసిండి = విషముష్టిచెట్టు, పండగనేమి = పండినను నేమి

వ్యు. బలము. స్వ = శ్రాంతిపడిన జనులకు.

తా. బలము గల్గి ముసిండిచెట్టు ఎంతకాలమునకైనను జేరువిడువకుండునట్లుగా చెట్టు పండి

వ్యా. చేసి క్త్వా॥ ఇంతిచేడ్వాని నాశ్రయించి యున్న యూవవుల కేమియు బ్రయో

గము. చేయు+ఇట్టి యైశ్వర్యవంతుడు తనవలన నుండి ఫలమపేక్షించి యున్న జనుల

జేసిరి. చేసెను. మయమున వానియైశ్వర్యమున్నను నశించినను సమానమే.

27. కట్టడ = మర్యాదువనము. రూ. ముసింది—ముసిడి. వ్యా. శామితవస్తువు

మున్, దౌర్మద = మర్మదమువలన. ఇడము - క్రియ, వ్యా. ప్రే. ఏ. కర్తృపదము, ముసింది

దిన, ఎడబాసి = మూరమై, చిరకట్టుటు = జివన్ = తాకియున్నప్పటికి, కాకదిగబడవు =

తా॥ రావణుడు మదోన్మత్తుడై యిచ్చెను. శాపభీతుడై = మునిశాపముచేత ధ

యన్నయని యోచింపక వానివిడిచి రామునిశరణుపొందెగదైన్ = ఒప్పుచున్నమే దమీాద,

కావున జెడుకార్యములాచరించెనేని తనసోదరుడైనను దంత = పంటియొక్క, హాలిక

వా నా పట్టము = నూలు, చెట్టుమీాదపట్టు. (హా) పట్నము, పట్టము, పత్తనము,

వ్యా. పోశీ క్త్వార్థకము. కళ పాయు - ధా పాయు + ఇ = పోసి.

28. కట్టడ = విధినియమము, నిజకర్మము = తనయొక్క పురాకృతము, ఏగ

తిన్ = ఏప్రకారము పెట్టునో = చేయునో, తలక్రిందుగన్ = శిరస్సుక్రిందుగాను, వ్రేలు

దు = వ్రేలుచుండును, అంచున్ = అనిచెప్పి, కట్టిరి = బంధించినారు.

తా॥ గబ్బిలములు పరులెవ్వరు తమ్ము దలక్రిందుగా వ్రేలుడని నిర్బంధింపక

పోయినను తమపురాకృత కర్మముచేతనే యట్లు వ్రేలాడుచున్నవి. కావున విధివిహిత

మగుకార్యము తన్నెట్లు నడుపునని చెప్పనో అట్లునడువక తీరదు.

రూ. కర్మము. కర్త. వ్యా. పెట్టును + ఓ. ఓకారము పదార్థము.

29. శుభంబు = మంగళము, ఒసులు = ఇతరులు, మర్త్యునకు = మనుష్యునకు, భా

గ్యము = సంపద, కల్లగాదు = అబద్ధముగాదు, దశరథేశవశిష్టులు = దశరథమహారాజున్ను

వశిష్టఋషియు, పాయక = భంగముగాక.

తా॥ రామచంద్రునికి బట్టాభిషేకము చేయుటకు వశిష్టుడు దశరథునకు నెంత

ప్రయత్నము చేసినను చెడిపోయెనుగాని నెరవేరలేదు. కాన మనుజునకు దైవనిర్ణీతమగు

ర్బుద్ధిగలవాఁడు వంశమునందు నొక్కఁడే జనించునేని ధనమెల్లఁ గతించును.

నా. నా. కులము = ఇల్లు - శరీరము (సూ. అ. శే. శ.) కులము - కులాయ ముఁ=గూఁడు. వ్యా. కలిగినన్ క్రియ కలుగు ధాతువు, శాంతము - కర్తృధాతువు.

౩౫. క్రూరపవనభ్యాలా; క్రూర=కఠినమగు; మనభ్యాలా=మనస్సుకలిగినట్టి పతులన్=ప్రభువులను, కొల్వ=సేవింపఁ; గుణంబె=స్వభావము; పట్టి=అతఁడు పతి పాటిలున్=సంభవించునా. మాధుర్యజలం=తియ్యని నీటిచేత; ఉదారలై=గొప్పవి యగు; గౌతమీముఖ=గోదావరి మొదలగు మహానదులు=గొప్పనదులు, అంబుధిన్= సముద్రమును కప్పి=విడిచి; క్షారమును=ఉప్పును.

తా॥ తియ్యని జలంబులతో నిండియున్న గోదావరి మొదలగు మహానదులు సముద్రమును గూడినప్పటికిని సముద్రము తనయొక్క గుణమైన యుప్పదనమును మానకుండునట్లే క్రూరబుద్ధిగల ప్రభువును గొల్చిన మంచివారు తమ మంచితన ములవదలి యాప్రభువుల గుణముల బొంది చెడుతనముగలవారగుదురు.

వ్యా. పతి=రక్షించువాఁడు; గౌతమీ=గౌతముని కుమారిత. నా. నా. పతి=భర్త, మాధురీ=కల్లు, జలము - తియ్యదనము. ముఖము - ఆననము; వ్యా. మహానదులు - కర్మధారయము. చెందక్రియ - చెందు ధా. వ్యా. ప్ర. బ.

౩౬. గిట్టుటకున్=చచ్చుటకు, ఎడన్=ఎక్కడ, లిఖించినన్=బ్రహ్మవ్రాసి నయెడ; ఒండుచోన్=యింకొకచోట; జానువులపుర్కలన్; జానువులు=మోకాళ్లు; పుర్కలన్=చిప్పలను; తాఁకిచి=తగిలించి; కాల్గట్టిన=నిర్ణయించిన, శూద్రకున్=శూద్రకుఁడను రాజును; భ్రాంతులన్=మాయలచేత; కల్పయమ=తలంచుము; తద్విధి=అదైవము; కొంపక=తీసికొనిపోవుచు; తీసుగదయ్యా=తీసుగదా.

తా॥ శూద్రకుని కాశీపురమున చావవలసియుండుటకొని మోకాలిచిప్పల మూడ దీపి యుచ్చుటకు నవసింపరాదందగా దైవమే యట్లు తానీచక్కఁగ తాకొని పోయి యొకనుజ్జిచెట్టుకొద్ద తొలగినను, దీనివల్లను కానవెండవని బ్రహ్మలిఖిం చినయుచ్చటకే దప్పకగాని మత్తియు చోట కానదు.

నా. కాశీ—గాశి, కొశి - కాలము (కాల) లిఖించిన ప్రాప్తియుండిన; తాకిచి - తాకిచ్చు (కాల) కాల్గట్టినది, క్ర. ప్ర. ప్రాప్తము - సాధకము.

37. ఘనబలసత్త్వము; ఘన=గొప్పతియగు; బలసత్త్వము=బలము; అచ్చుపడన్=ఏర్పడునట్లు; తనది=తనసంబంధమైన; లావుగాగను=యెక్కువగా; వసియించివన్=ఉన్నప్పుడు; సత్వము=బలము; కనుములు=సందులు; పెట్ట=పడినట్టనడిన్=చెరువుగట్టు నడుము; గండి=బలము; తెగంబడక=తెగక.

తా॥ చెరువులో నీరధికముగా నున్నప్పుడు చెర్వుగట్టునకు సత్తువలేనిచో నడుము గండిపడిపోవును. అట్లే తనకధికమగు బలము కలిగినప్పుడు తనకు నితరులవల్లన వాయము కలుగకపోయినను తనబలమె తన్ను బాధచేయును.

వా. నా. కనుమ (దేశ్యము) కొండతోవ; (రూ) నీరు=నీరము; చెరువు=చెర్వు.

38. ఘనుడు=గొప్పవాడు; నిజ...ము; నిజ=తనయొక్క; కార్య=పనియొక్క; సముద్ధరణార్థమై=నిర్వహించుటకొఱకై; మహిన్=భూమియందు, పనివడి=ప్రయత్నము చేసి; అనఘతిన్=దోషరహితమైన స్వభావముచేత; ఆవసుదేవుడు ఆఆనకదుందుభి, మీదబెత్తుగా=శిరోభూషణముగా, గాలిగాని=గాడిదయొక్క, కడ కాళ్లకున్=పాదములకు, నాడు=ద్వాపరయుగమున.

తా॥ కృష్ణుడవతరించిన పిమ్మట నతని గంసునివలన దప్పించుటకై వ్రేపల్లెకుగొనిపోవ నెంచి ద్వారపాలురకు తెలియకుండ బోవుచు తనకార్యము విఘ్నము కాకుండుటకయి గాడిదకాళ్లకు నమస్కరించెను. అట్లే లోకములో మానవుడు తనకార్యము నెరవేర్చుకొనుటకు నొక నీచుని బ్రార్థించినను నందువలన లోపము రాదు.

నీతి—యెవరైనను వారిపనిని సఫలముచేసుకొను కొరకు నీచులనైనను ఆశ్రయింపవచ్చును. వ్యు. మహి=పూజింపబడునది. కృష్ణు=అన్నిటిని చేయువాడు.

39. ఒకవేళన్=ఒక సమయమందు, కీడ్పడినన్=కష్టముపొందినను, వాపగాన్=పోగొట్టుటకు, కనుగొనన్=మాటకును, ప్రభువు=యోగ్యుడగు రాజు, నరాధములు=నీచమనుష్యులు, ఒపరు=చాలరు, పెల్లునన్=వేగముగా, తనుపన్=నిండించుటకు తుషారముల్=మంచుతుంపరలు, శతశతంబులు=నూరునూర్లు.

తా॥ పెద్దదొక చెరువు పట్టిపోయినప్పుడు దానిని త్వరలోనే నీటిచే నిండించుటకు మేఘుడు సమర్థుడుకాని మంచుబిందువులెన్నియైన జాలవు. అట్లే గొప్పవానికి విధివశమున బీదతనము సంభవించినచో దానిని దొలగించుటకు నొకమహాప్రభువు సమర్థు

డుకాని నీచమానవు లెందఱయినను సరిపోరు.

వ్యు. మేఘుడు=తఱుపువాడు, తుషారము=తాపమును పొందువానిని సంతోషింపచేయునది. నా. పరిభువు=సమర్థుడు. వ్యా. శతశతంబు రెండవశతశబ్దమున కామ్రేడితమని పేరు.

40. యోగీంద్ర=మునీశ్వరులచేత, నుత=స్తోత్రముచేయబడిన, అంఘ్రిపద్మ=పద్మములవంటిపాదములుకల, చంద్ర=చంద్రునియొక్క, కళా=రేఖ, అవతంసు=శిరోభూషణముగాగల ఈశ్వరునియొక్క, కృప=దయ, సాంద్రవిభూతిన్=గొప్పసంపదను, పాసి=వదిలిపెట్టి, మతిహీనతన్=బుద్ధితక్కువను, ఒందుట=పొందుట, నాడు=కృతయుగమున, కొల్వడే=సేవించలేదా.

తా॥ హరిశ్చంద్రుడు చక్రవర్తియైనను దైవకృప లేకపోవుటచే జాతిహీనుడగు వీరబాహుని సేవించెను. కావున నీశ్వరదయలేనప్పుడు తానెంతగొప్ప వాడైనను సంపదలబాసి యొక నీచుని గొల్చియుండుట నిశ్చయము. అట్లు సేవించుట యొక బుద్ధిలోపము గాదు

వ్యు. కళ=లెక్కపెట్టబడునది, విభూతి=విశేషముగా కలుగునది. వ్యా. అంఘ్రిపద్మము=ఉపమానము. ఉత్తరమందుగలది ఉపమానోత్తరకర్మధారయము.

41. చక్కన్=బాగుగా, విధివశంబునన్=దైవవశంబుచేత, చిక్కి=చిక్కుకొని, గానిమహాబలాఢ్యుడున్=వలనుపడని గొప్పబలవంతుడైనను, అవస్థలన్=కష్టములను, పొరలున్=పొందుచుండును, సత్త్వ=బలముయొక్క, సంపదలన్=సమృద్ధులచేత, మీఱిన=అతిశయించిన, మావటీడు=ఏనుగుపై నెక్కువాడు, అదల్చి=కేకలుపెట్టి, కొట్టి రుదియించినన్=కుంగినట్లుచేసినను, ఓర్చి=సహించి.

తా॥ మిగులబలముగల మదపుటేనుగు మావటీడు తనపైనెక్కినను సంకుశముతో బొడిచినను కేకవేసినను గ్రుంగదీసినను వానివన్నింటికి సహించుచున్నది. అట్లేయెంత బలముకలవాడయినను దైవవశమున నల్పునికి జిక్కి చెడువశలం బొందుచుండును.

వ్యు. గజము=మదించునది, గంధము - పరిమళము. ఎక్కి, అదల్చి, కొట్టి. యీమూడున్ను క్త్వార్థకములు. అవ్యయములు, కళలు, యివి భూతకాలమును దెల్పునవి. అల్పునిచేతన్—ఔపవిభక్తము, దీని ప్రథమావిభక్తి అల్పునిచేయి. తృతీ

యాసప్తములకు అత్వము ఆదేశమగును.

42. చదువు=విద్య, రసజ్ఞత=రసమునుగుర్తెరుగుట, ఇంచుక=కొంచెము, నిరర్థకంబు=ప్రయోజనములేనిది, గుణసంయుతులు=సద్గుణములతో కూడినవారు, మెచ్చరు=కొనియాడరు, పచనుగన్=పక్వముగా, ఇంపాదవెడు రుచిని కలిగించెడు, పుట్టగనేర్చునటయ్య=కలుగునటయ్య.

తా॥ కూరనెంతబాగుగ పాకము చేసినప్పటికి నందులో నుప్పుకలియకపోయిన రుచికలుగదు. ఎవ్వరుబాగున్నదని యనరు. అట్లె మనుష్యుడెంత చదువుకొనినప్పటికి ని రసగ్రాహకత్వము లేనిచో వానిచదువెల్ల నిష్ప్రయోజనము. మఱియు గుణవంతు లెవ్వరును మెచ్చుకొనరు.

నానా. రసము=నీరు, గుణము. విషము. వీర్యము, రూ. ఎవ్వరు, ఎవరు. ఎవ్వారు, ఏరు. వ్యా. నిరర్థకము. నిర్ అను ఉపసర్గన ఞ్ అర్థమును తెలుపును. గుణసంయుతులు. తృతీయాతత్పురుషము, సాంస్కృతికము. మంచికూర—కర్మధారయము ఆచ్ఛికము.

43. చాలన్=మిక్కిలి, పవిత్రవంశమునన్=పరిశుద్ధమైన కులమందు, సంజనితుండు పుట్టినవాడు, దుశ్శీలుండైనన్=దుష్టస్వభావము కలవాడైనను, తత్=ఆ, కుల=వంశమునందలి విశేషముచేతన్=అతిశయముచేత తాలిమిన్=శాంతముతో, ఉద్ధరింతురు=రక్షింతురు, సుధానిధిన్=పాలసముద్రమందు, ఆహాలహల=విషమునెడు అనలంబు=అగ్నిహోత్రమును, గళమందు=కంఠమందు, పూని=ప్రయత్నించి.

తా॥ ఈశ్వరుడు హాలాహలాగ్ని మిగుల భయంకరమైనదైనను పాలసముద్రమున బుట్టినదనెడు హేతువుచేతదానిని తన గళమందు నిలిపినాడు అట్లె ఎట్టివంటి దుశ్శీలుడైనను మంచికులమున బుట్టినచో నాకులమందలి గౌరవముచే వానిని దప్పక యెవ్వరైన బుద్ధిమంతులు గారవించి పోషింతురు.

వృ. వంశము=అడుగబడునది. హాలాహలము=కడుపులో యొక పరిమాయము చీల్చునట్లును యింకొక పరియాయము లేనట్లునుండునది. సుధ=సుఖముగా పానము చేయునది. నానా. వంశము—ఎదురు (వి) దుశ్శీలుడు-సుశీలుడు, పుణ్యము-పాపము

44. చేరి=సమీపమునకువచ్చి, బలాఢ్యుండు=మిక్కిలిబలముకలవాడు ఎట్టి

ధన్యుఁడునన్=ఏలాటిసంపన్నుఁడును, పారము=తుదను, ముట్టలేఁడు=పొందఁడు; ఒక సె పంబునన్=ఒకదోషముచేత, పోరక=యుద్ధముచేయక, భాగముపెట్టుము=విభాగించి ఇమ్ము; అన్నకంసారిని=అనినకృష్ణుని; కాదుచేసి=తిరస్కరించి, చెడఁడాయెనె= చెడిపోలేదా.

తా॥ శ్రీకృష్ణుఁడు దుర్యోధనుని యొద్దకుఁబోయి పాండవులకు భూమిని పంచి యిమ్మని బోధించిచెప్పఁగా నతని దిరస్కరించి యాతనిమాటలవినక దుర్యోధనుఁడు చెడిపోయెను. అట్లే బలవంతుఁడు తనయొద్దకువచ్చి చెప్పినకార్యము చేయకుండినచో నెంతటివాఁడును తనకార్యము నెఱవేర్చుకొనలేఁడు మఱియును ద్వరలోనే నశించును.

వ్యు. పాండు=తెల్లనిది. పుత్రుడు=పుం అనుపేరుగల నరకమునుండి రక్షించువాఁడు. వ్యా. కంసారి షష్ఠీతత్పురుషము. విశేష్యము. చెడున్. క్రియ. చెడుధాతువు తె॥ ప్ర-ఏ. ధన్యుఁడు కర్త నెపము-(దేశ్యము)

45. చేసిన దుష్టచేష్టక్=చేసిన పాపపుపనిని, నేర్పునన్=తెలివిచేత, కప్పిపుచ్చి=దాచిపెట్టి, మూసినయంతటన్=దాచినను, బయలుముట్టక, వెలుపలికిరాక, పూసినబంగరున్=పూఁతవేసినబంగారమును, చెదరిపోవఁ=విడిపోవుటకు, కడంగినన్= ప్రారంభించఁగా, ఎఱుంగన్= తెలుసుకొనునట్లు కానబడదా=కనుపించదా.

తా॥ రాగిపై పూసిన బంగారుపూఁత చెదరిపోయినతోడనే లోపలనున్న రాగి యందఱికి గనపడుచున్నట్లు దుష్టుఁడొనర్చిన పాపపుపని నేర్పుచేత దాచిపెట్టినప్పటికి బయలుపడక మానదు.

నానా. బంగరు=సువర్ణము, శ్రేష్ఠము, రాగి=తఱుఁగు లోహమయినయెడ పాత్రము దేశ్యమయినయెడ . తమిదపైరుకు అర్థము. సంస్కృతమయినయెడ అనురాగము గలది యెఱుపుగలది- రూ. బంగరు, బంగారు, బంగారము.

46. అగలి=వెంబడించి; మదంబుచేత=గర్వముచేత; ఎదిరిన్=శత్రువును; పెద్దవానితో=గొప్పవానితో; పగగొని=విరోధము పూని; పొరుటేల్లన్=పోట్లాడు టంతయు: అతిపామరుఁడై=మిగుల మూఢుఁడై; నెగడి=బలవంతుఁడై; ధాత్రిలోపలన్=భూమిలోపల తగరు=పొట్టేలు; తెగి=సాహసించి; దోకొని=యెదుర్కొని.

తా॥ పొట్టేలు సాహసించి యొకకొండ నెదుర్కొని తాకినచో దనతల పగు

లుటతప్ప నేమియు లాభముండదు. అట్లే బలహీనుడు కావరముచే దనబలమును శత్రు బలమును బాగుగయోచింపకుండ మహాబలునితో బోట్లాడినచో దాను చెడిపోవుట తప్పదేమియు ఫలముండదు.

వ్యు. పామరుడు=తెలివిలేనివాడు, ధాత్రి=ధరించునది: నా. నా. సెగడి—జలములోనుండు ఒకజంతువు. ధాత్రి—పెంపుడుతల్లి, ఉసిరికచెట్టు. రూ. నిక్కు-నిక్కువము; ధాత్రి—ధరిత్రి.

47. దుష్టగుణున్=చెడ్డగుణముకలవానిని, తత్వము=స్వభావము, ఎఱుంగక=సరిగాఱుగక, తడవగరాదు=వాని తెరువుకు పోగూడదు, వల్వదు=చేయవద్దు. గ్రక్కునన్=వేగముగా; కోపచిత్తుడై=కోపమనస్కుడై; కడున్=మిక్కిలి; ఔగన్=చంపుటకు; నరుగన్=బాగుగా; తైలము=నూనె; పడునెడన్=పడినసమయమున; ఎగసి=ఎగిరి.

తా॥ బాగుగాగాగిన తైలము తనపైని నీటిచుక్కపడినచో మీదికెగసి భగ్గునమండును అట్లే దుష్టుడు తనకు హితము చెప్పువారలపై కోపమూని మండిపడును గనుక వానిజోలికి బోగూడదు.

రూ. వల్వదు...వలదు...వద్దు. వ్యా. భగ్గునన్—అనుకరణశబ్దము.

48. కీర్తి=యశస్సును, కోరున్=కోరునట్టి; అఘనగుణశాలి=అగొప్పగుణములతోకూడినవాడు; ఎదన్=మనస్సునందు; తలపోయడు=చింతింపడు; లోకహితకార్యము; లోక=జనులకు; హిత=ఇష్టమయిన; కార్యము=పనిని; భారమైనన్=గొప్పదియైనను; పూనున్=చేయప్రయత్నించును; సహస్రముఖంబులన్=వేయిముఖములచేత; గ్రోలి=భక్షించి; అనిశమున్=ఎల్లప్పుడు, మోవడె=మోయుటలేదా.

తా॥ శేషుడు వాయుభక్షకుడై; లోకోపకారము నిమిత్తము, మిక్కిలి బరువగు భూమండలము నెల్లప్పుడు మోయుచున్నాడు అట్లే లోకములో యశమును కోరువాడు తనకు ఫలము లేకపోయినను లోకహితమగు కార్యము ఎంతకష్టమయినదైనను నిర్వహించుచుండును. గాని తనలాభము నిమిత్తము చూడడు.

వ్యు. శేషుడు=హరియితనిమీద శయనించును. నా. శేషుడు - బలరాముడు ముఖము - ప్రారంభము, వ్యా. శేషుడు - కర్త - ధాత్రి - కర్మ, మోవడె - క్రి

యు; ఎహాసత్రిము, ఆహాహాస్తు; అకారాన్తము. సంఖ్యేయార్థకము.

49. అదృష్టరేఖ=భాగ్యరేఖ; విశదంబుగన్=స్వచ్ఛముగా జనునకున్=మనుష్యునకు; ఏయ్యెడన్=ఎప్పుడైనను; పరులసంపదవల్ల=ఇతరులభాగ్యమువలన; ఫలంబు=ప్రయోజనము; కనుగవన్=రెండుకన్నులయందు; లెస్సగా=బాగుగా; వెన్నెలలు=చంద్రికలు; కాయగన్=కాయుచుండగా; ఒకరూపు=ఒకస్వరూపము.

తా॥ వెన్నెల లంతట వ్యాపించియున్నప్పటికి నందులో నుండెడు స్వరూపములు చూపుబాగుగా నున్నవారికి గనబడును గాని గ్రుడ్డివానికి గనబడదు. అట్లే పరుల సంపదలెంతట ప్రకాశమానమై యున్నను వానివలన ఫలం బదృష్టము కలవారే కాని యదృష్టము లేనివారికి గలుగదు.

వి. పగడు=శత్రువు; (?) వెన్నెలలు—చోక్ష్ణ. వ్యా. కనుపడున్—క్రియ కనుపడు ధా - అకర్మకము - తృ. ప్ర. ఏ. తనకున్ - షష్ఠీవిభక్తి - సర్వనామము - ప్రథమా ఏకవచనము తాను.

50. తాలిమితోడన్=శాంతముతో, తగవు=న్యాయము, తప్పక=విడిచిపెట్టక, ఒప్పుతప్పులన్=మంచిచెడ్డలను, అటన్=ఆపనిని, ఉపాయవిహీనుడు=ఆలోచనలేనివాడు, నేర్చునె=సమర్థుడగునా, ఏర్పరుపంగన్=విడదీయుటకు, మరాళము=హంస, మార్జాలము=పిల్లి, తదుచితచారుసజ్జతన్, తత్=ఆహంసయొక్క, ఉరు=గొప్పదియైన; చారు=సుందరమైన, రసజ్ఞతన్=సారస్యమును, పూనక=పూనుటకు; ఎఱుంగునె=తెలుసుకొనునా.

తా॥ పాలను నీటిని విడదీయుటకు హంసయంత సమర్థముగును గాని పిల్లి సమర్థమైనదిగాదు. అట్లే దోషాదోషములను నేర్పరుచుటకు నేర్పుగలవాడు శక్తుడుగాని నేర్పులేనివాడు శక్తి కలవాడు కాడు.

వ్యు. మార్జాలము-ఎలుకనుపట్టి యింటిని శుభ్రపరచునది. రూ. మార్జాలము. మార్జారము. వ్యా. ఉపాయహీనుడు-మార్జాలము-యీ రెండు కర్తలు.

51. కూరిమిన్=ప్రేమచేత; ఉత్తమోత్తముల్=మిక్కిలి మంచివారు; కృతఘ్నునకున్=చేసిన ఉపకారమును మరచినవానికి; మిక్కిలి=అధికముగా, కీడు=అపాయము; పాలిడి=పాలుపోసి; పెంచినన్=పోషించినపుడల, చాలగన్=మిక్కిలి; ఒకచా

యన్=ఒక కాంతిని, హెచ్చునుగాక=వృద్ధిని పొందును గాని; పాయగ నేర్చునే=విడిచిపెట్టునా.

తా॥ పాముపిల్లకు బాలుపోసి పెంచినను దానికోరలయందు విషము క్రమక్రమముగా నధికమగుచుండును గాని తఱిగిపోదు. అట్లే మంచివారు చేసిన మేలు చెడువానికి మేలు చేసినట్లయిన నందువలన గలుగు ఫలము మిగుల విపరీతముగా నుండును.

వ్యు. కృతఘ్నుఁడు=చేసిన మేలు మరచువాఁడు; విషము=దేహమునకు వ్యాపించునది. నా. విషము వసనాభి; ఉదకము. వ్యా. కృతఘ్నుఁడు-ద్వితీయా తత్పురుషము. పాలిడి (పాలు + ఇడి) ఉకారమునకు సంధి నిత్యము.

52 తెలియని=తెలియనట్టి; ఎల్లన్=సమస్తమును; కడ తేర్చుటకు=నెఱవేర్చుటకు; ఒక్క వివేకిన్=ఒక తెలివిగలవానిని, చేకొనవలయున్=దగ్గరకు చేర్చవలయును. దిద్దుకొనవచ్చున్=తనపనిని చక్కఁగ చేసికొనవచ్చును. ప్రయోజనమాంద్యము=పనికి ఆలస్యము; ఫాలమందు=ముఖమందు; తిలకంబు=బొట్టును; అద్దమున్=దర్పణమును; చక్కన్=చక్కఁగా.

తా॥ మానవుఁడు నుదుటియందు బొట్టుంచుకొనునప్పుడు చేతిలో నద్దమున్నచో దానిని జూచుకొని యాబొట్టును బాగుగా దిద్దుకొనును. అట్లే తనకు దెలియని కార్యమును తుదముట్టించుటకొక నేర్పరిని జేరదీసికొనినచో వానినిబట్టి కార్యమాంద్యము లేకుండ నా పనిని నిర్వహించుకొనును.

నా. ఫాలము-వాకటికట్టు; తిలకము-తిలకవృక్షము; తిలమను పేరుగల ఏనుగు-

వ్యా. చేతన్=ఔపవిభక్తికాంతము- ప్రయోజనమాంద్యము- షష్ఠీ- త. సమాసము; అమహద్వాచకము; ప్రథమావిభక్తి.

53 దక్షుఁడు=సమర్థుఁడు; లేనియింటికి=లేనిమందిరమునకు; పదార్థము=ధనము; వేలక్షలు=వేయిలక్షలు, పలాయనమై=పరుగెత్తినదై, చనున్=పోవును, కల్లగాదు=అబద్ధము కాదు, ప్రత్యక్షమె=దృష్టాంతమె, వాగులన్=చిన్న సెలయేటులను, అక్షయమైన=పెద్దదియైన, తటాకములోనన్=చెరువులో, నీరు=జలము, నిల్చునే=ఉండునా.

తా॥ పెద్దసందుపడిన చెఱువులోనికి నెన్ని నదీప్రవాహములు వచ్చినను నీరుకొం

చెమైనను నిలువదు అట్లు సంసారభారము వహించెడు నధిపతి లేని యింటికి మరియు నెచోటనుండి యెంతద్రవ్యము వచ్చుచుండినను నప్పుడె చెల్లిపోవునుగాని యొక్కకాసయినను నిలువదు.

వ్యు. అక్షయము-నశించినది. తటాకము-వంకరగాగట్టును పొందియుండునది. నానా- దక్షుడు ఒక పేరుగలవాడు. వ్యా- నిలుచును -క్రియ-నిలుచుధాతువు- అకర్మకము. ౨ ప్ర ఏ. పేయుకర్త అక్షయమునన్—తత్పురుషము. విశేషణము.

54. దాన=ధర్మముచేయుట, పర=ఇతరులకు: ఉపకార=ఉపకారముచేయుటయనెడు; గుణ=సద్గుణములచేతనైన, ధన్యత=ధన్యత్వమును, చిత్తములోనన్=మనస్సునందు, వివేకశూన్యులకు=తెలివితేటలేనివానికి, లేములు=దరిద్రములు, పూనినవేళన్=క్రమ్మినప్పటికిని, ఒక్కపరిపోలును=ఒక్కవిధముగానే యుండును కీడు వడుక=గుడ్డివానికి, పట్టపగలయినన్=మధ్యాహ్నమయినను.

తా॥ గుడ్డివానికి, నడిరేయియయినను బట్టపవలైనను భేదముండనేరదు. అట్లే దానాదిగుణములు మనస్సులో లేని తెలివితక్కువవానికి బీదతనము వచ్చినను సంపదలు వచ్చినను నొక్కవిధముగానే యుండును.

నా. దానము-ముడము, గుణ-నిపాతము. రూ. పగలు పవలు. రాత్రి-రాత్రి వ్యా. లేము-క్రియ-కలుగు ధా-వ్యా-ప్ర- ఏ. అర్ధరాత్రి, పట్టపగలు, కర్మధారయసమాసములు మొదటిది సాంస్కృతికము, రెండవది ఆచ్ఛికము.

55 దానము=ధర్మమును, చేయన్=చేయుటకు, కోరిన=అపేక్షించిన, వదాన్యవరున్=దాతకు, ఈయగన్=ఇచ్చుటకు, శక్తి=సామర్థ్యము, పర=ఇతరులకు, ఉపకారమునకై=మేలుచేయుటకొరకై, ఈన్=ఇచ్చుటకు, అంబుధికిన్=సముద్రమునకు, వావస=వర్షమును, కాంక్షితము=కోరిక, ఇంపెసలారన్=సఫలమగునట్లుగా ఈయడె=ఇవ్వడా.

తా॥ మేఘుడు తనయొద్ద నుదకము లేనప్పుడు సముద్రునియొద్దకుబోయి యప్పుదెచ్చి యెల్లజీవులు నానందమునొందునట్లు వర్షించుచున్నాడు. అట్లే దానముచేయనిచ్చగలిగిన దాతయును దనయొద్ద ధనము లేనప్పుడు మరియొకచోట ఋణముగొనివచ్చియయిన నిచ్చుచుండును.

వ్యు. వదాన్యుడు-బాగుగా మాటలాడువాడు. నా. బా. జలము-కరివేయు- వ్యా-ప్రామను- క్రియ ప్రానుధా. త. ప్రి- ఏ- వదాన్యుడు- కర్త- సమస్తజీవులు- కర్మధారయసమాసము- విశేష్యము.

56. చేయనేరని=చేయలేని, అధార్మికుసంపద=మొండివాని భాగ్యము, తానె=తనకు తానె, పలాయనంబగుట=పరుగెత్తిపోవుట, బూరుగుమాను=బూరుగుచెట్టు అభోజ్యములు=భక్షింపతగనివి; కాటన్=కాబట్టె; కానలలోనక=అరణ్యములలో ఏమిటికిగాక=యెందుకున్నా ఉపయోగింపక, పడిపోవలె=పడిపోవుట లేదా.

తా॥ బూరుగుచెట్టు ఫలించినప్పటికిని దాని ఫలములు ఎవ్వరికి దినుటకుపయోగింపక యుండి గాలిచే దూలగొట్టబడి యడవులలో వ్యర్థముగా పడిపోవుచున్నవి. అట్లె ధర్మబుద్ధిలేనివానికి సంపదలున్నప్పటికి నవి యాన్నట్టులేయుండి యొకులకెవ్వరి కుపయోగింపక పలాయనమగుచుండును

వ్యు- కావనము=జలముప్రాణముకలది. వా. కాన (తద్భవమయినయెడల అడవి) దేశ్యమయిన కనుక అను నర్థముచెప్పను. రూ. మాను, మ్రాను. కానలు - కాననములు. వ్యా. పడిపోవవు - పదు - భా - వ్య. ప్ర. బ. ఫలంబులు - కర్తృపదము.

57. నమువక=సంసారముజరుగక చిక్కి=కృశించి, లేమి=దరిద్రము, అగునాడు=సంప్రాప్తమైనరోజున, నిజ=తనయొక్క, ఉదర=పొట్టను, పోషణార్థమై=పోషించుకొనుటకై, అరయన్=విచారించగా, వ్యంగ్యముకాదు=నింద్యముకాదు, బలశాలురు=బలముతో కూడినవారును, ఏవురున్=అయిదుగురును అయిన, అఖండవిభూతిన్, అఖండ=సంపూర్ణమయిన, విభూతిన్=భాగ్యమును, తొలగించి=వదలిపెట్టి భిక్షముల్=మధూకరాన్నములు, కుడువరే=తినలేదా.

తా॥ బలవంతులగు పాండవులయిదుగురు సంపూర్ణములగు సంపదల విడచిపెట్టి తల్లితో గూడ నేకచక్రపురంబున భిక్షమెత్తుకొనుచు జీవించిరి, కావున లోకములో మానవుడు లేమితనమనుభవించు నప్పుడు తనపొట్టనింపుకొనుటకు బయల యాచించుకొనిన నది నింద్యమగు పని కాదు.

నా. వ్యంగ్యము - అర్థాంతము రూ. కుంతి - గొంతి, ప్రి వి. భిక్షము - బిచ్చము. వ్యా. యు, ను. ఈరెండు సముచ్చయములు, ఏకచక్రపురికిన్ —సప్తమీ వి

భక్తి. రూపకసమాసము.

58. నుడువులన్=మాటలయందు, నేర్పు=తెలివి, కృపతోన్=దయతో; తజ్ఞులెల్లన్=విద్వాంసులందరు, చెలంగుదురుగాని=సంతోషించెదరుగాని, అదల్పరు=కోపపడరు; పెట్టుచున్=వేయుచు, తొడంగుదురు=ప్రారంభింతురు.

తా॥ ఎట్టి మానవుడైనను బాలుడు తప్పటడుగులు పెట్టి నడచునప్పుడు వానిని ప్రేమింతురు కాని క్రిందికి బడద్రోయరు అట్లై పండితులు మాటలయందు నేర్పుచాలనివారైనను తప్పుపలికిన నదివిని సంతసింతురుకాని కోపముతో గసరరు.

వ్యా. కృపతోన్ + చెలంగుదురు=కృపతో జెలంగుదురు. ద్రుతప్రకృతికముల మీది, క. చ. ట. ప. లకు గ్రమముగా గ, జ, డ, వ, బ, లు నిత్యముగావలెను. చెలంగుదురు - క్రియ - చెలంగు ధాతువు. త. ప్ర. బహువచనము, అకర్మకము, తజ్ఞులు - కర్త.

59. నేరిచి=తెలిసికొని, అతి=మిక్కిలి, నీతి=న్యాయముయొక్క; వివేకముల్=తెలివిని; చెడన్=నశించుటకు; కైకొనన్=గ్రహించుటకు, తక్కమె=నిజమె; దురాచారుడు=దుర్మార్గమయిన ఆచారముగల రావణాసురుడు, చేటుకాలము=నశించుకాలము, నిరసించి=తిరస్కరించి; అసహ్యముల్=సహింపశక్యముగాని కష్టమును.

తా॥ దురాత్ముడగు రావణుడు తనకు చేటుకాలము సమీపించుటచేత దమ్ముడగు విభీషణుడు చెప్పిననీతి దిరస్కరించెను, అట్లై లోకములో మానవుడు తనకు చేటుకాలము సమీపించునప్పుడు బుద్ధిమంతుడుచెప్పిన హితవచనముల విననిష్టపడడు

వ్యా. రావణుడు=రావముచేయువాడు, కైలాసపర్వతమును ఎత్తినపుడు యితనీపేరును సంపాదించుకొనెను, విభీషణుడు=భయము కలుగజేయువాడు. నానా బుద్ధి—ఇది అంతఃకరణవృత్తులు నాలుగింటిలో నొకటి. మనో, బుద్ధి, చిత్త, అహంకారములు. ఈనాలుగు అంతఃకరణవృత్తులు, ఇది పండ - మేధ - చార్వి - గృహీతి-శ్రాతి - చత్వారి - అనునానావిధములుకలది. బుద్ధిగుణములు యెనిమిది శుశ్రూష - శ్రవణము - గ్రహణము - ధారణము - ఊహము - అపోహము - అర్థవిజ్ఞానము- తత్వజ్ఞానము

60. నొలిగినవేళన్=దరిద్రముతో నలిగియున్నప్పుడు, తన్నున్=తనను, అగపడి=కనుపించి, ప్రోదిసేయక=రక్షింపకుండగ; బల్మికిరాడు=బలమునుపొందడు, ఏ

జగమునన్=ఏలోకమందైనను, సన్నగిలంబడియున్న=సన్నపడిపోయినప్పుడు, ఇంద నంబున్=కట్టెను; ఎగఁజిగన్ ద్రోచి=ఎగద్రోసి; రవుల్కొనసేయ్యన్=మండుటకు ప్రారంభించును.

తా॥ అగ్నిహోత్రుడంత తేజశ్శాలియైనను దానుగ్రశించియున్నప్పుడు ప్రాయి లోనికట్టెలు బాగుగానెగద్రోసియుపాయముతో నూదినగాని తిరిగి రవుల్కొని మండదు. అట్లెయొక ఘనునకు బీదతనము సంభవించినప్పుడు మఱియొకఘనునకు బీదతనము సంభవించినప్పుడు మఱియొకడు వానిని ప్రేమతో జేరదీసి పోషించినగాని తిరిగి బల మును బొందలేడు.

యా, నొలిగిన - నలిగిన, వ్యా. ఊదక - క్వా. క్త్వా- అ. భావార్థకము ఊది. అసమాపకము.

61. పండితులు=విద్వాంసులు, దిగువన్=క్రింద, అల్పుడు=నీచుడు ఉద్దండ తన్=దుష్టత్వముచే, బుధప్రకరంబులకున్=పండితసమూహమునకు, ఎగ్గు=కీడు, గండ...నికురుంబములు, గండభేరుండ=గండభేరుండమనెడి పక్షులయొక్కయు, మదే బ=ఏనుగులయొక్కయు, సింహ=సింహములయొక్కయు, నికురుంబములు=సమూ హములు, చేరి=కూడి.

తా॥ చెట్టుక్రింద గండభేరుండము మొదలగు మృగములుండఁగ నాచెట్టుకడకొమ్మలయందు నొకకోతి యున్నప్పటికి నా మృగములకేమియు లోపములేదు. అట్లె పండితులు క్రిందనుండు సమయమున నీచుడొకడు పీటమీదకూర్చున్నప్పటికి నంత మాత్రమున నాపండితులకేమియు గొఱంతలేదు.

వ్యు. పండితులు=జ్ఞానముకలవారు. సింహము=హింసచేయునది. నా. పీఠము మఠాధికారిస్థానము. బుధులు=దేవతలు; కొమ్మ=స్త్రీ, సింహము=ఒకరాశి. వ్యా. పీఠము+ఎక్కినన్, అచేతనవాచకము కర్మ అయినప్పుడు కర్మ వైకల్పికముగా ప్రథమయగును. పీఠమెక్కినన్, పీఠమునెక్కినన్.

62. మదముబట్టి=గర్వముచేత, పట్టుగన్=పట్టుదలగా, నిక్కుచున్=నిగుడుచు, తూలనాడినన్=నొవ్వబలికినచో, చెడును=నశించును, నిరర్థదోషముల్=నిమిత్తములేని పాపములు, పుట్టున్=సంభవించును, మహేశున్=ఈశ్వరుని, కాద

ని = ధిక్కరించి, కుబుద్ధిన్ = కుత్సితబుద్ధిచేత, ముట్టక = నెఱవేరక, మోసము = చేటు,

తా॥ శివునియందలి కోపముచే నతని బిలువకుండ దక్షప్రజాపతి యజ్ఞమాచరించెను గాని యది నెఱవేరలేదు. సరియేకదా యతని ప్రాణములుకూడబోయెను. కావున దుష్టుడు మదముచే గ్రిందుమీదుగానక నిక్కుచు మహాత్ములధిక్కరించి తానొక కార్యము చేయబూనినచో నాకార్యము చెడును. జీవములు పోవును. గొప్పదోషములు గూడ సంప్రాప్తమగును.

నా వా. దోసము-చేయి, దక్షుడు- సమర్థుడు. వ్యా. మహాత్ములన్- ద్వితీయా విభక్తి- వి- శే. వ్యా. బహువ్రీహి. మహేశున్- ద్వి- కర్మధా- విశేష్యము. ముట్టక- ముట్టు- ధా. వ్య- క్త్వార్థకము. భావము ముట్టి.

63. పరహితము = పరులకు మేలుచేసెడివి; లోకముల్ = జగమందలి జనులు, పొగడఁగ = నుతించునట్లుగా; పూర్వమునందుఁ = తొల్లింటికాలమున; గొబ్బునన్ = వేగముగా; కదిసి = దగ్గరగాబోయి; గోజనరక్షణార్థమై = గోవులను గోపాలకులను రక్షించు నిమిత్తము ఒకకేలన్ = ఒకచేతితో; ఎత్తెనట = పైకి బట్టుకొనెనట,

తా॥ దేవేంద్రుడు కృష్ణునిపై కోపముచేత నతని నతని గోవులను గోపాలురను బాధించుటకయి జాలవాన గురియించుచుండగా దానొకకొండను గొడుగుగాబట్టుకొనినట్లు మహాత్ములెంతకష్టమగుకార్యమైనను పరహితముకొరకు జనులు నుతించునట్లు చేయుచుందురు.

వ్యు. కృష్ణుడు = శత్రువులను సంహరించువాడు; ఛత్రము = నీడనిచ్చునది.

నా వా. గో = కిరణము, వ్యా- పూను క్రియ పూను-ధాతువు ప్రే- పూనుచు-తుమున్నర్థకావ్యయము. జాయి- కొన్ని యకారాంత శబ్దములకైన టుకారమునకు లు కారము వచ్చును.

64 పలుచని నీచమానవుడు = మిగుల జాలుకనిమనుష్యుడు; పాటి = న్యాయము; తలంపక = విచారింపక, నిష్ఠుర + ఉక్తులన్ = కఠినవాక్యములను మతిభాసురుడు = బుద్ధిచే ప్రకాశించువాడు; అయిన గుణప్రపూర్ణుడు = అయినట్టి గుణములచే నిండిన మనుష్యుడు; అప్పలుకులను = అటువంటి మాటలను; నిబద్ధిగ = నిజముగ పలుకబోడు = సంభాషింపకోల్లడు; వెలికుఁడ = వెలిగానున్నకుండ; నిండుఘటం

బు = నీటిచే నిండుగ నింపబడినకుండ, తొలంకునా = తొణకునా.

తా॥ వెల్తియగుకుండ తొణకులాడునట్లు నీచమానవుఁడెల్లప్పుడు వదరుచుండును నిండినకుండ దొలకాడని విధముగా సుగుణములుగల మనుష్యుడు అధికశ్రీసంగములకు జొక్కయుండును

వ్యా. ఉత్తులు = బలుకులుకనవి; ఉత్తి=దీనిచేత నెరుగబడును. నానా. మతి- ఇచ్ఛ; తలపు ఘటము; ఏనుగు కుంభస్థలము- ఏనుగు సమూహము; శిఖరము, పాదును ద్యు- (రూ) వెలితి- వెల్తి- వ్యా. నిష్ఠురోక్తులు- కర్మధారయసమాసము. ఉప్పలుకు లు- శ-ష-స హ-ర- వర్ణకములు పరంబులగు నప్పుడుదక్క- అ- ఈ-ఏ- లు తాము హ్రస్వముంబొంది మీదివర్ణమునకు ద్విత్వమును వికల్పంబుగా బుట్టించును. అప్పలుకు లు - అపలుకులు.

65. సజ్జనుండు = మంచివాడు; పలుమఱు = తరుచుగ, ప్రియభాషలే=మంచి మాటలే; కఠోరవాక్యముల్ = పరుషవచనములు; పలుకడు=మాటలాడడు, కీడునకా డు=చెరుపునకాదు; నిక్కమౌ=నిశ్చయము, చలువకు = చల్లనము కలిగించుటకు; గాల్చినన్ = వడగాచినను; శీతలనీరము గాక=చల్లనైననీరుకాకుండ; శిలలగునోటు=రా ళ్ళవలె గట్టిగానుండునా.

తా॥ మేఘుడెల్లప్పుడు చల్లనినీటిబిందువులనే వర్షించుచుండును. ఒకప్పుడువడ గండ్లను రాల్చుచున్నను నవియు రాళ్ళవలెనుండక చల్లనినీరుగానే మారును. అట్లే సజ్జనుడెప్పుడు మంచిమాటలనే పలుకును. ఒకప్పుడు కఠోరవచనములు పలికిన నవి యుపాయము కలిగింపక మంచిమాటలుగానే మారుచుండును.

వ్యా. నీరము = చల్లదనముపొందునది. నానా- కఠోరము- సంపూర్ణము శిల- రెల రోలు శీతలము- పత్వరతభాజువిశేషము; చందనము. రూ పలుమరు- పలుమారు; శిల- శిల; వ్యా. ఓటు=పర్యాయార్థకము.

66. పొంకపు దోర్వశానికిన్ = దుష్టమార్గముగలవానికి; ఒకపట్టునన్ = ఒకసమ యమందు; మేలు = మేలును; వికారము = వికారమును; ఒందినన్ = పొందినప్పటికి, ప్రబలంగ వా = వృద్ధిపొందునుగదా. పొగటికాయకున్ = పొగటికాయకు (వృశ్చికధూమ చెట్టు కాయకు) మనువు = ముట్టునెప్పుడు, కలభిద్ధపుబేదు = ఆ వృష్టివిశిష్టమైన వేడుకు

ణము, నశించుచుఁ = పోవును.

తా॥ పాపటకాయకు మీఁదిభాగము నున్నగా నుండినను లోపలనున్న చేదుగుణము పోదు అట్లే దుర్మార్గున కందమైన శరీరము గల్గినను మనస్సులోనున్న దుర్గుణములుపోవు కావున వాని నమ్మఁగూడదు

వ్యా. పాపపుఁ × తోఁత, విరుద్ధపుఁ × చేదు; సమాసమునందు ఉకారాంతములగు స్త్రీ సమశబ్దములకు పువర్ణకమునకు ఆదేశముగావచ్చు; పుంపు; వర్ణములకును పరుషసరళములు పరమగునపుడు ద్రుతము అంతాగమముగావచ్చును. పాపపుందోఁత; విరుద్ధపుఁజేదు, దుర్గుణంబు × ఏ- ఏకారము. అవధారణార్థకము.

67. పూనిన భాగ్యరేఖ = మునుపుతన్ను బొందిన యదృష్టరేఖ, చెడిపోయినపిమ్మటన్ = చెడిపోయినతర్వాత, ఎచ్చటన్ = ఏస్థలమందైనను, ప్రియంబునన్ = ప్రేమచేత, పల్కరు = మాటలాడరు, పిల్వరు = రమ్మనరు, తథ్యము = నిజము, వాడి = ఎండిపోయి, వాసనాహీనతన్ = మంచివాసన లేకపోవుటను, ఒంది = పొంది, ముట్టదురయ్య = తాకరురా.

తా॥ పుష్పము వాడి సువాసనలవిడిచియున్న కాలమున నెవ్వరు స్వీకరింపరు. అట్లే భాగ్యరేఖచెడియున్న మానవు డెంతటివాడయినను రమ్మని పిల్వరు. మఱియు ప్రియముతో మాట్లాడరు.

వ్యు. పుష్పము = వికసించునది. భాగ్యము = సేవింపతగినది. వ్యా. వాడి, వాడుధాతువు, క్త్వా. అ. కళ, ఎవ్వరు సర్వనామము.

68. పూరితసద్గుణంబులు = నిండియున్న మంచిగుణములు, కలప్రాణ్యునకైన = కలిగినట్టి పుణ్యాత్మునకు, ఇంచుక = కొంచెము, రూపసంపదల్ = సౌందర్యము యొక్క సమృద్ధులు, దొడ్డగాన్ = గొప్పగా, లోకులు = జనులు, గొగ్గులైనన్ = ముడతలు పడియున్నప్పటికిని, ప్రియముచొప్పడన్ = వానియందు ప్రేమకలుగునట్లుగా, కొంట = కొనుచుండుట, అందున్న = ఆఫలమునందున్న, మాధురిన్ = తియ్యదనమును.

తా॥ ఖర్జూరఫలము లెండినవైనను వానియందుగల తియ్యదనము జూచి జనులందఱు ప్రేమతో గొనుచుందురు. అట్లే సద్గుణములుగల వానికి సంపద లేకపోయినను బుద్ధిమంతులు వానిని గొప్పవానిగా జూచి గౌరవింతురు.

నా. నా. రూపము. శుక్లపీతాది వర్ణములు, నాటకము, స్వభావము, రూ. మాధురి—మాధుర్యము—మధురత్వము. కొంట—కొనుట వ్యా. కొంట. క్రియావాచక విశేష్యము.

౬౯. పిల్లదనంబుచేన్ = ఎదురుబోతుతనముచే, ఎఱుకపాటు = జ్ఞానము, ఇంచుక లేక = కొంచెమైనను లేక, ఎచ్చటన్ = ఏస్థలమునందైనను, బల్లిదుడు = బలవంతుడు, త్రుంగిపోదురు = నశింతురు, పాతంబగు చెల్లన్ = చంపబడుటెంతయు యోచింప, అల్లసభాస్థలిన్ = ధర్మరాజు రాజసూయయాగమునందలి సభలో, కల్లలుపల్కరాదె = అబద్ధములాడుట లేకదా. అనగా నిందించుటవలన లేకదా.

తా॥ ధర్మరాజు చేయు రాజసూయయాగమున గూడిన సభలో గ్రిందుమీఁదులఁ జూడక శిశుపాలదంతవక్త్రులు కృష్ణుని నిందించి యతనిచేత మృతినొందిరి. అట్లె మానవుకు జ్ఞానము లేకుండ బలవంతుడగు ప్రభువును నిందించినచో దప్పక మృతినొందును.

రూ. పిల్లదనము - పిల్లందనము, వ్యా పిల్లన్ + తనము = పిల్లందనము, ఈయాగమును తనవర్ణకము పరమయినప్పుడు సంహితము అకారాంత విశేషములకు వచ్చును. పిల్లదనము, పిల్లందనము, పిల్లద్దనము.

౭౦. ప్రేమనుగూర్చి = తమవారలయందుండు ప్రేమను పురస్కరించుకొని అల్పునకున్ = నీచునకు; పెద్దతనంబును = గొప్పయుద్యోగమును, దొడ్డవానికిన్ = గొప్పవానికి; తుచ్ఛత్వంబని = నీచత్వమని, ఎదన్ = మనస్సునందు, పరికింపక = యోజింపక తోచిన చేతలు గాక ఆలోచనలేని కార్యములు గాని వామకరంబుతోడన్ = ఎడమచేతితో కుడుపన్ = తినుటయు; అపానమార్గమున్ = గుదస్థానమును; తోమగన్ = శుభ్రము చేయుటయు; వచ్చునే = కూడునా,

తా॥ లోకములో మానవునికి నెడమచేతితో దినుటయు కుడిచేతితో గుదశౌచము చేసికొనుటయు నెంతయు దగదు. అట్లె ప్రభువులకు నీచునికి గొప్పయధికారమిచ్చుటయు గొప్పవానికి నీచపుపని చెప్పుటయు గూడదు.

నా. నా. వామ = సుందరమైనది. (రూ) తుచ్ఛత్వంబని—తుచ్ఛత్వమని, ఈ యకారాదులు ద్వ్యంతాదు. వి. ప్ర. చేత (సం) చేష్ట వ్యా. కూర్చి - ద్వితీయావిభక్తి

పరిత్యయము కళ-

71. ఫలము = రాజువలనఁ గలిగెడు లాభము; అతిసూక్ష్మమైనన్ = మిక్కిలి కొంచెమయినను; నృపాలుఁడు = రాజు; గుణాఢ్యుఁడు = గుణములతోఁ గూడినవాఁడు; ఎలమిన్ = సంతోషముతో; వివేకులు = జ్ఞానముకలవారు అపేక్ష యొనర్తురు = కోరుచుందురు; చంద్రికా = వెన్నెలయొక్క; ఫలసమైనన్ = పరిపాకము కాఁగా (రాఁగా) చకోరములు = వెన్నెలపులుఁగులు; చలువగలట్టివాఁడు = చల్లనివాఁడు; చందురున్ = చంద్రుని; కోరి = అపేక్షించి, అనుభవింపన్ = భక్షించుటకు చేరవే = సమీపమునకు వెళ్లవా.

తా॥ చకోరపక్షులు చంద్రునివలన దమకు గాంతి ప్రాప్తముకాని విశేషఫలము లేకపోయినను చల్లనివాఁడను కారణమున నాతని రాక గోరుకొనుచుందురు. అట్లె రాజు మంచివాఁడయినచో నతనివలన గలిగిన ఫలము మిగుల నల్పమైనను సంతసముతో నాతనినే యపేక్షించుచుందురు.

వ్యు. నృపాలుఁడు = మనుష్యులను పాలించువాఁడు; చంద్రికా = చంద్రునితోఁ గూడినది; శా. వా. చంద్రికా = కుసుమపువ్వు.

రూ. చకోరము — చకోరకము; చందురుఁడు, చంద్రముఁడు.

రూ. అ. బె. శ. చంద్రుఁడు — చంద్రము = కర్పూరము; నీళ్లు; బంగారు.

,, — చంద్రభాగ = ఒకయేఱు

,, — చంద్రబీజము = సొంది

,, — చంద్రకి = నెమలి

72. బంధుర = దట్టమయిన; సత్ = ఆరోగ్యములయిన; గుణ = గుణములచేత ఆఢ్యుఁడు = ఒప్పినవాఁడు; ఒకపట్టునన్ = ఒకసమయమందు; లంపటన్ = ఆయాసమును; ఒందియైనను = పొందినప్పటికిని; అన్యులకున్ = ఇతరులకు; చాలన్ = అధికముగా; ఒనరించున్ = చేయును గాని; దుశ్చింతన్ = ప్రతికూలమయినదానిని. తలంపఁడు = యోచింపఁడు; శ్రీగంధపుచెక్క = మంచిగంధపుచెక్క; రాగిలుచున్ = ప్రకాశించుచు; గంధములు = పరిమళములు; తఱుఁగంబడి = తగ్గిపోయి యుండుట; ఉత్సాహార్థము = ... నిమిత్తము; ఐకాదె = అయిపోదుగదా.

తా॥ మంచిగంధపుచెక్క మనోహరముగాఁ దనయందుఁ గలుగునట్లుగా దరిగిపోవు

ము జనులకు వేడుక కలిగించునట్లు మంచిగుణములు గలవాడు కానిత్క్యాన కష్టము చెందుచున్నను బహుల కపకారము చేయదలంపక మేలే చేయుచుండును.

టీ. వా. బంధురము - కిరీటము; సంధి=శత్రువులతో కలయుట; ఇది కోశప్రధాన హేతుకము; దండప్రధాన హేతుకము; భూమిప్రధాన హేతుకము అని మూడువిధములు; రూ. బంధురము - బంధూరము; రాగిలు - రాగిల్లు. వ్యా. అన్యుడు . సర్వనామము.

73. తొలంగుకాలమునన్=విడిపోవు సమయమున; ప్రాభవ=ప్రభుత్వమందలి సంపదలు=ఐశ్వర్యములు; నిలుపుకొనంగన్=ఉంచుకొనుటకు, ఓపడు=సమర్థుడుకాడు; ఈశ్వరాదులన్=ఈశ్వరుడు మొదలగువారలను; బోయలకున్=కిరాతులకు; కీడ్పడి=స్వాధీనమగుటు; పలువురన్=అనేకమందిని; నిలువబట్టన్=ఉంచుటకు; సమర్థుడు=బలముకలవాడు.

తా॥ శివుడు మొదలగువారిని జయించిన యర్జునుడు కృష్ణనిర్యాణమయిన తరువాత నాతని భార్యలను బోయలనుండి తప్పింపశక్తి లేక వారల కిచ్చివేసెను. కావున దైవబలము లేనప్పుడెంతటి ధన్యుడును తన ప్రభుత్వసంపదల నిలుపుకొన జాలడు.

టీ. వా. ఈశ్వరుడు - రాజు; అర్జునుడు - కృతవీర్యుని కొడుకు; తల్లికొక్క కొడుకు. రూ. అ. బె. శ. అర్జునుడు=అర్జునము - కసవు, బంగారము, మద్దిచెట్టు. వ్యా. ఈయదు. క్రియ. సకర్మ. వ్య. ప్ర. ఏ. అర్జునుడు. కర్త.

74. బలయుతుడు=బలవంతుడు; నిబంధుడు=తనచుట్టము; తోడ్పడుగాని=సహాయపడుగాని; తొలంగెనని=తాను విడిచిపెట్టియున్నట్టయిన; తనపాలిటిశత్రువు=తనకు శత్రువగును; జ్వలనుడు=అగ్నిహోత్రుడు; కానన్=అడవిని; వాయుదేవుడు=గాలి; సఖ్యము=స్నేహము; అబలుడు=అ అగ్నిహోత్రుడు; అగుపట్టునన్=అయినట్టి; సమయమునందు; ఆర్పెడి=నశింపజేయగా,

తా॥ అగ్నిహోత్రుడు మించు బలముగలవాడయి యడవిని గాల్చునట్టిసమయమున వాయువు సఖ్యముజూపుచు నతనికి తోడుపడునట్లు లోకమున మానవుడు బలవంతుడై యున్నప్పుడు తోడుపడుచుండును. కాని యగ్ని చిన్నదీపమైనసమయమునందు నావాయువే శత్రువై యార్పుచున్నట్లు మానవునికి బలము లేనప్పుడు పూర్వము

సఖ్యముచూపినవాఁడె శత్రువగుఁ జంపు ప్రభూ.

నా నా. బంధుమున్=జ్ఞాతి; మిత్రుఁడు; వ్యా. బంధువు- శత్రువు- శత్రుఁడు, ఈ కారాన్త మహచ్ఛబ్దంబుల కేకవచనమున: డు- వు- లకో నేద్వియ్యేవను రాషమ్మ్యుగాన రెండు రూపములు.

75. రచ్చలోనగ=సభలో; బల్లిదుఁడైన=బలవంతుఁడైన; పాయక=వదలిపెట్టక చిల్లరివారు=సామాన్యమనుష్యులు, తేజము=కాంతి; కల్గదు=సంభవింపదు; ఎడనీ=లేకుండగా; సన్నపుచుక్కలు=చిన్నచిన్నచుక్కలు, కోటి=కోట్లకొలది, జగముచీకటిలన్నియున్=లోకమునందలి అంధకారములన్నియు, పాయగా=పోవునట్లుగ, రంజిల్లునె=ప్రకాశించునా.

తా॥ చంద్రుఁడున్నచో మంచి వెన్నెలలు కలుగును గాని నక్షత్రములెన్నియున్నను జగమునందలి చీకట్లునశించునట్లు వెన్నెలప్రకాశింపదు. అట్లే సభలో మంచిరాజుండిన కాంతిగల్గును గాని చిల్లరివారెందరున్నప్పటికిని లాభములేదు.

రూ. నూరుగురు - నార్గురు. వ్యా. పాయక - పాయుధాతువు. వ్య. క్త్వా; కళ; పాయన్; పాయు; ధా. శత్రర్థకము. తన్నమక్రియలయందుం తమందు ద్విరుక్తలకారమునకు రంజిల్లు - రాజిల్లు మొదలయినవి.

76. భుజబలశౌర్యవంతులకు; భుజబల=భుజబలము, శౌర్యవంతులకు=పరాక్రమముకలవారైన, ప్రభుల్=ప్రభువులకు, కాంచినవారికిన్=కనినవారికి, నిజ=తన యొక్క. హృదయ=మనస్సుచేత, ఈప్సిత=కోరబడిన, అర్థములు=కార్యములు, చేకూరున్=చేకూరును, విజయు=జయముచేతను, బల=బలముచేతను, అభ్యుదు=పూనుకొనిన అర్జునుఁడు, వీర=శౌర్యవంతులయొక్క, పరాక్రమము=ప్రతాపము, దేవతాగజమును=ఐరావతమును, తొల్లి=ద్వాపరయుగమున తీవచ్చెడి=సభలకు చేరఁజేఁడా

తా॥ కుంతీదేవికి మిగుల బలవంతుఁడగు పుత్రుఁడర్జునుఁడుండుటచేతనే సురగజమును గొనివచ్చి యామెవ్రతము నెరవేర్చినాఁడు కావున లోకములో బలపరాక్రమములుగల పుత్రులను బడసినవారి కెట్టిదుర్ఘటములకు కార్యములైన నెరవేరును.

రూ. కుంతి- గొంతి; తీర్చుక్రియ తీర్పుధాతువు- వ్యా. ప్ర. ఏ. ఒ. క. అర్థ. మరు. ప్రతికార్యము కర్మ. ఎట్టిదన్ - అవ్యయము.

77. భూనుతులయిన=లోకమందలి జనులచే స్తోత్రము చేయబడినట్టి, వావివర్తనల్=వరుసలను, మర్యాదలను, మాని=వదలిపెట్టి, చరింపరే=సంచరింపలేదా; చరింపన్=సంచరించుటకు, పోలదు=సరిపడదు, అంభోనిధులన్నియున్=సముద్రములన్నింటిని, తనదుపుక్కిటన్=తననోటియందు; అపూనికతన్=అప్రయత్నమునను: ఓపున్-సమర్థుడు, పూర్వమహత్వము సుమ్ము=పూర్వులయొక్క గొప్పతనము సుమా.

తా॥ పూర్వము దేవతలుకొందరు తప్పుమార్గముల బ్రవర్తించిరని మానవులట్లు చేయకూడదు. ఏలచేయగూడదనినచో అగస్త్యుడు సముద్రముల బుడిసిటబట్టినట్లుగ మానవులెవ్వరైన బట్టగలరా. వారికిశక్తి మిగుల గొప్పదికనుక వారితో మనము సాటియని చెప్పుకోరాదు.

నీతి: దేవతైనను చేసిన మంచిని గ్రహించవలసినది, దుర్మార్గమును గ్రహింపరాదు

78. భూపతికిన్=రాజునకు, ఆత్మబుద్ధి=స్వకీయమైనబుద్ధి, మదిన్=మనస్సునందు; ప్రధానులు=మంత్రులు, ఎంతప్రజ్ఞావరిపూర్ణులు=ఎట్టువంటి బుద్ధితో నిండినవారయినను, కార్యము=పని; కొనసాగదు=నెఱవేరదు; కార్యదక్షులయి కార్యములు నెరవేర్పుటయందు నేర్పరులయి; ఓపిన=చాలియున్న; అనేకులు=పెక్కుమంద్రు; కౌరవపతి కార్యము=దుర్యోధనుని కార్యమును. చాలిరె=సరిపోయినారా.

తా॥ కొంచెమైనను కార్యాలోచనలేని దుర్యోధనుని కార్యమును కార్యదక్షులైన భీష్మాదులు నెరవేర్పలేకపోయిరి. కనుక రాజునకు స్వకీయమైన యాలోచనలేనప్పుడు మంత్రులెంతగొప్పవారైనను కార్యము నెరవేర్పలేరు.

వ్యు. యోధుఁడు=యుద్ధము చేయువాడు. నా.నా. ప్రధాని=ముఖ్యుడు, వ్యా. అనేకులు. వాను సర్వనామములు.

79. తలపోయక=ఆలోచింపక, భూరిబలాఢ్యుడు=గొప్పబలశాలి, విక్రమశక్తిచేన్=పరాక్రమాతిశయముచే; అహంకారము=నేనే సర్వమును చేయుచున్నానను గర్వమును, ఒందుటల్=పొందుటలు, ఒక్కెడన్=ఒకస్థలమందు, వీరవరేణ్యుడు=వీరులలో గొప్పవాడగు, వింటికిన్=ధనస్సునకు; అధికుండన్=గొప్పవాడను; లేమిన్=లేకపోయినవేళ, ఊరకే=మిన్నక, ఎక్కడగన్=ఎక్కుపెట్టుటకైనను, ఓపడు=శక్తుడుకాడు.

తా॥ అర్జునుడు ముల్లోకములలోను దానికి గొప్పవిలుకాడని గర్వపడుచు కృష్ణనిర్యాణానంతరమున కృష్ణుని భార్యలను రక్షించుటనిమిత్తము తనవింటినైన నెక్కు పెట్టలేకపోయెను. అట్లే మానవుడు తానెంత బలవంతుడైనను నేనే గొప్పబలవంతుడనని గర్వింపకూడదు. అట్టి బలవంతునకుగూడ ఒక్కొకసమయమున మోసపోవు చుండును.

వ్యా- అర్జునుడు - తెల్లనివాడు, వ్యా॥ వింటన్ = ఔపవిభక్తికాంతము, ద్వితీయావిభక్తి- ప్రథమా- విల్లు, లేమి - కలుగుధాతువు, కృదంతము - ఊరక-గ్రామ్యము

80. బ్రష్టునకున్ = చెడిపోయినవానికి, అర్థవంతులగు = ధనవంతులయిన; బాంధవులు = బంధువులు, నిజ = తనకు; అదృష్టము = భాగ్యము, దరిద్రతన్ = దారిద్ర్యమును, వాపగలేరు = పోగొట్టజాలరు, సత్కృపా = మంచిదయతో గూడిన, దృష్టివి = చూపును, అతిస్థిరసంపదలు = మిక్కిలి శాశ్వతమైన భాగ్యములు, పుట్టి = జన్మమెత్తి; ఆజేష్టకు = ఆ పెద్దమ్మకు; కలుగజేయదు = భాగ్యమునివ్వదు

తా॥ లక్ష్మీదేవి దయామయములగు తనచూపులు లోకులపైనిల్పి యాధిక్యైశ్వర్యములనిచ్చుచు దనతోబుట్టినదైన జేష్ఠైశ్వర్యముల నీయలేకున్నది. అట్లే బ్రష్టునకు ధనవంతులగు బంధువులెందరున్నను వారియొక్క పేదరికము మాన్పలేరు.

వ్యా- చేయుదు - క్రియ- చేయుధాతువు- ప్ర- ఏకవచనము.

81. మంచిగుణోన్నతుడు = సుగుణములచే వృద్ధిబొందినవాడు, మదిన్ = మనస్సునందు, అనపేక్షయొడన్ = కోరిన సమయమునందు; ఎట్టిహీనునిన్ = ఎటువంటి నీచునినైనను, అవశ్యము = తప్పకుండ, మున్ముందుగన్ = ముందుముందుగా, ఆదరించుగా = ప్రేమించువాడుగదా, కృపామతిన్ = దయాస్వభావముచేత, పారిజాతముగా = కుక్కను, సురావళి = దేవతాసమూహము, మూగి = ముట్టుకొని, త్రిదశవిమానమధ్యమునన్ = దేవతలవిమానమునందు, మొదలన్ = ముందుగా.

తా॥ ధర్మరాజు తన్ను వెంబడిగనుండియు వెంబడించివచ్చుచున్న కుక్కను దేవతలాశ్చర్యము చెందునట్లు దేవవిమానముమీద గూర్చుండబెట్టెను. అట్లే సుగుణవంతుడు తన్నాశ్రయించిన వాడెంత హీనుడైనను వానిని విడలక మరిమరి సమయము వచ్చినప్పుడు ముందుగా నాదరించుచుండును.

వు. త్రిదశులు = ముప్పది యేండ్లకు లోబడిన వయస్సుకలవారు. సారమేయము, సరమా - అనగా ఆకుకుక్క, దానికిపుట్టినది సారమేయము - సురలు - వ. శాసించువారు. నా. నా. త్రిదశ = మూడుదశలు, ఆవళి = పంక్తి - రూ. అ. జె. శ్రీ అవళి - అళీ = తుమ్మెద, వ్యా - ధర్మజుడు - సారమేయమున్, ఇడగె - ఈమూడు నరుసగా, కర్త, కర్మ, క్రియలు,

82. అభిమానధనుక్రికుఁ = అభిమానముచేనిండినవాడు; ప్రాణహాని = ప్రాణములకపాయము, ఓర్వజాలక = సహింపలేక; రాజరాజు = రాజులకురాజయిన దుర్యోధనుడు, కొలఁకులోపలన్ = సరస్సులో; అతినీచము లాడినన్ = ధర్మరాజు తుచ్ఛవచనములు పలుకగా; పోరాటము = యుద్ధము, ఒనర్చి = చేసి; పడడాయెనె = తొలఁగిపడలేదా.

తా॥ పాండవ యుద్ధాంతమున దుర్యోధనుడు శత్రువులకోడి యొక కొలంకులో జలస్తంభనచే దాగియుండి ధర్మరాజాదుల నీచవచనముల కోర్వలేక యుద్ధము చేసి భీముని చేజచ్చె. అట్లె అభిమానవంతుడు తన ప్రాణములకైన తెగుచును పరులు పల్కు కాఱుమాటల సహింపలేడు. వు. భీముడు = భయంకరుడు. నా. నా. రాజరాజు — కుబేరుడు, రూ. కొలంకు - కొలకు వ్యా. నీటన్ జౌపవిభక్తికాంతము. రాజరాజు కర్త; పడడాయెనె - క్రియ.

83. మానవనాథుఁడు = ప్రభువు; ఆత్మరిపుమర్మమున్; ఆత్మ = తనయొక్క; రిపు = శత్రువుయొక్క; మర్మమున్ = రహస్యమును; ఏలినన్ గాని = తనయొద్దకు తీసుకొన్న గాని; అనులన్ = శత్రువులను; కార్ముకదక్షుఁడు = ధనుర్విద్యయందు సమర్థుడైన; ఆదానవనాయకున్ = ఆరాక్షసాధిపతియగు రావణాసురుని; తదీయ = ఆరావణాసురుని సంబంధమైన; నాభికా = బొడ్డుయొక్క; స్థాన = ప్రదేశమందైన, సుధన్ = అమృతమును; తార్కొని = సమీపించి; ఎట్లుల = ఏప్రకారము; ఒప్పున్ = సమర్థుడగును.

తా॥ రావణునిబొడ్డునందు నమృతకలశమున్నదని విభీషణుడు రామునితో చెప్పకపోయినచో అతడెంతటి విలుకాడయినను రావణుని జంపలేకపోయి యుండును. కావున రాజునకు శత్రువుల మర్మముల నెఱింగిన మానవుడు లేనిచో నాతడు తన పగవారిని జంపలేడు.

వ్యు. కామ్యత్రము = కోర్కెయందు పుట్టినది- రిపుఁడు = అపకర్తని బలుకువాఁడు అరి = యుద్ధమునకు రమ్మని పిల్చువాఁడు- నా. అరి - చక్రము వ్యా. అసాలన్ - సుభన్ ద్వితీయావిభక్తులు.

84. ఆత్మకున్ = మనస్సునకు. ఇష్టము = ప్రియము, ఆచరింపఁబోకన్ = చే యఁబోనట్టి సమయమందు; అప్పుడు = నీమనసు; కానిన్ = ఆకార్యభేదము తెలిసి లోక కాదని = చేయవలదని; పల్కినన్ = చెప్పినచో; మానకన్ = విడిచిపెట్టుటకు; చూడదు = ఆలోచింపదు; సమంచిత భోజన కాంక్షన్ = మంచి భోజనము నందు; ఈఁగ కాలూనినవంటకంబు = ఈఁగ కాలుమోపి ఆక్రమించుకొనిన వంటకమును సేర్పుకొనునా = భాస్కరా. అనగా వంటకము తినబడునని యర్థము,

తా|| నాలుకపై ఘుమఘుమించినట్టి కాలమున నీఁగవచ్చి కాలుమోపి ఆక్రమించి నంత మాత్రమున నూరకుండక యావంటకమును భుజించును అట్లు మానవుఁడు కొన్ని మంచి కార్యము చేయుచున్నప్పుడు నీమనసులోకి వచ్చి వద్దన్నను చెప్పినను వినక తా తలచిన కార్యమును చేయును.

రూ. అ. పే 8. పద్మజాజనపుఁడు - జనము - మనుష్యులు, వంటకము వంట కము - పదియందుండు గ్యాలనుఁడు. వ్యా, ఆనట - వ్యతిరేక ద్వా|| గా| తిః; ఓటు! ప్ర శ్నార్థకము.

85 ఎఱుకమాలినవాఁడు = జ్ఞానము లేనివాఁడు; మానిని = భార్య; ఎట్లు = ఏ. కారము వీఁడు మని యైనన్ = ఎంతగొప్పవానికైనను; ఉర్విపైన్ = భూమిమీఁద; మహాహాని = గొప్ప కష్టము; ఘటించున్ = సంభవించును.కృపా: హీనతన్ = దయ లేకపోవుటచేత, దశరథ క్ష్మావరుడు = దశరథమహారాజు, అంగనిమాటకై = తనభార్యయగు కైకేయిమాటకొరకు గుణాంభోనిధిని; గుణ = సద్గుణములకు, అంభోనిధిన్ = సముద్రుఁడయిన; పాసి = వదలి పెట్టి; శోకముతోడ = దుఃఖముతో, చనిపోవఁడె = చచ్చిపోలేదా.

తా|| దశరథుఁడు తనభార్యయగు కైకచెప్పిన మాటలను జక్కఁగ బరిశీలింపక యామె యిష్టప్రకారము సుగుణవంతుఁడగు రాము నడవికి నంపి తద్వియోగముచే ప్రాణములు విడిచినట్లు తెలివిమాలినవాఁడు తనభార్య చెప్పినట్లు ప్రవర్తించినచో వాఁ డెంత గొప్పవాఁడైనను గొప్పయాపదల పాలయి నశించును.

రూ॥ ఘటించు - ఘటియించు, సంశయము - సంసయము; వ్యా. ౨. చతుర్థీ విభక్తి ప్రత్యయముకకై.

86. మునుపు = పూర్వజన్మమందు; ఒనరించుపాతకము = చేసినపాపము; అమోఘము = వృథాపోదు; జీవులకున్ ఎల్లన్ = ఎల్లప్రాణులకును; పూని = ప్రయత్నించి, అనుభవింపక = తానుచేసిన పాపఫలమునుబొందక, తీఱదు = వదలుపడదు, పడనేసి = చంపి మునుపటన్ = తొలి, లీలన్ = విలాసముగా; యదుమాన్యుడు + ఐ = యదువంశమునబుట్టినవాడై యు; కిరాతుచేన్ = ఎఱుకవానిచేతను; వినిశితబాణపాతమునన్ = వాడియగు బాణముయొక్క దెబ్బచే; తన మేను = తనశరీరము, విడిచెన్ + అడే = విడిచిపెట్టలేదా.

శ్రీరాముడు వాలిని జంపుటవలన గలిగిన పాపఫలమును కృష్ణావతారమున నెఱుకచే దెబ్బతిని తనశరీరమును విడిచిపెట్టి యనుభవించెను. కావున నెటువంటి మహానుభావుడైనను బూర్వజన్మమున జేసిన పాపము తరువాతి జన్మమున తప్పక యనుభవింపకతీరదు.

వ్యు- రాఘవుడు = రఘువంశమందు పుట్టినవాడు. వ్యా. కొనడి. ప॥ కొను. ధా॰ రాఘవుడు కర్త. నా నా. రాఘవుడు = రఘుకులమున పుట్టిన ప్రతివానిని రాఘవుడని చెప్పనగు.

87. శుభకారుఁడు = శుభము కలిగించుటకు ముఖ్యమైనవాఁడా, సన్మునిసేవ్యా = మునులచే సేవింపఁబడినవాఁడా, రాకొమరుల్ = రాజకుమారులు, మన్ననన్ = గౌరవముతో, తిరంబుగన్ = నిలుకడగా, రసజ్ఞుని = రసికుడైనవానిని, మూర్ఖుని = మూర్ఖుని, ఉంపరు = ఉంచనీయరు, చేకొని = చేతబట్టుకొని, ముద్దుగన = ముచ్చటగా, కాకము = కాకిని, పెంతురా = పోషింతురా.

తా॥ లోకములో మానవులు ముద్దులుగులుకునట్లు పద్యములు చదువుచిలుకను పెంతురు కాని కాకిని పెంపరు. అట్లే రాజులు రసజ్ఞుని జేరదీసి పోషింతురు మూర్ఖుని పోషింపరు.

రూ. చిలుక - చిల్క - రూ॥ అ. గ. శ. కొమారుడు. కొమర. స్త్రీ. ఏ. ప్ర. కొమరుడు. ప్ర- కుమారుడు. వ్యా. రసజ్ఞుడు. ద్వితీయాతత్పురుషము.

88. లోకములోన్ = జగత్తునందు, దుర్జనులలోతున్ = దుర్మార్గులయొక్క వ

నస్సునను, ఎఱుంగక = తెలిసికొనక, సుశ్లోకుడు = సత్పురుషుడు, చేరరాదు = వారిని సమీపించగూడదు, కవయన్ = ముట్టుటకు. ఎక్కసక్కెముల్ = ఎగతాళిమాటలను, కోకిలన్ = కోయిలను, కన్నచోటన్ = చూచినప్రదేశమందు, గుమిగూడి = గుంపుగూడి; కాయము = కోయిలయొక్క శరీరము, తల్లడమందగ = వణకునట్లు, తఱిమి = వెంబడించి, తన్నవె = తన్నవా.

తా॥ లోకమునందు మంచివాడు దుర్జనుల యభిప్రాయము తెలిసికొనకుండ వారిని చేరగూడదు. అట్లు చేరినచో గాకులు కోకిలను జూచినప్పుడు ముట్టను మూగి కోతపుట్టించెడి కూతకూయునట్లు దుర్జనులు మంచివానిని జుట్టుముట్టి యెగతాళి చేయుదురు.

వ్యు. కోకిల = తనపలుకు వినెడివారి మనస్సు గ్రహించునది. కాకము = కా కా. అని కూయునది. వ్యా- చేయుదురు; తన్నవె; ఇవి క్రియలు; దుర్జనులు కాకులు. ఇవి వచనగా కర్తృపదములు

89. లోన = మనస్సు; దృఢంబుగాని = గట్టిదికాని; పెనులోభిని = పెద్దలోభగుణముకలవానిని; అసాధ్యకార్యముల్ = నెరవేర్పలేని పనులను, కానక = తెలిసికొనక; పూనునేని — ప్రయత్నము చేయునెడ; గ్రక్కునన్ = వేగముగా; కూలును = నశించును. ఓటిపుట్టపైన్ = పగిలిన పడవమీద, ఒకలోతునన్ = ఒకలోతైన జాలులో, కెడసి = పడిపోయి; తరింపగలేక = దాటలేక; ఒకమాటు = ఒకపర్యాయము, పుటుక్కునన్ = పుటుక్కుమని, మునుపకుండునె = మునుచకయుండునా.

తా॥ శిథిలమగు పడవమీద మానవుడెక్కి మిగులలోతుగల యొకజలప్రవాహమును దాటుటకు బ్రయత్నించెనేని ఆపడవయందొరగి తప్పకవానిని ముంచివేయును. అట్లే మనుష్యుడు దృఢమగు చిత్తములేని లోభినినమ్ముకొని యొకగొప్పకార్యమునకు బూనినచో వాడు వానిమూలమున దప్పక నశించును.

వ్యా- పుటుక్కున- ఇది అనుకరణశబ్దము.

90 వంచన = శక్తిలోపము, ఇంతలేక = కొంచెమైననులేక, ఎటువంటి మహాత్ములన్ = ఏలాటిగొప్పవారిని, ఆశ్రయించినన్ = సేవించినప్పటికి, మేలు = సుఖము సమకూడదు = రాదు; సంచితబుద్ధిన్ = సంపాదింపబడిన బుద్ధిచేత; బ్రహ్మన్ = బ్రహ్మదే

పుని, ఆనిశంబును=ఎల్లప్పుడు, నీపునన్=నీప్రుచేత, మేయుచున్నట్టి రాయంచకున్= మేయుచున్నట్టి రాజహంసకు; దుంపతూండ్లు=తామరకాడలు; ఫలము=బ్రహ్మనుమోసినఫలము.

తా॥ లోకములను నిర్మించెడు బ్రహ్మను దనవీపుచేత నెల్లప్పుడు మోయుచున్న రాజహంస తక్కినవానివలె దామరతూండ్లె భోజనమే చేయుచున్నది. కావున నదృష్టహీనుఁడెంతగొప్పవారి నాశ్రయించినను సాధారణఫలమేగాని విశేషఫలములభింపదు.

ప్ర- వి- బ్రహ్మ - బమ్మ, వి. ప్ర- రాయంచ - రాజహంస, వ్యా- దుంపతూండ్లు - షష్ఠీ ॥స॥ అచ్చికము-

91. పట్టుచున్=కృశించుచు, అత్యధమవర్తనుడు=మిక్కిలి నీచవర్తనములవాఁడు, తనపుణ్యవశంబునన్=తనయొక్క పూర్వపుణ్యమువలన; దొడ్డధన్యుడు=గొప్పకృతార్థుడు; మఱ్ఱివిత్తు=వటబీజము, మునుపు=మొదట; శాఖలన్=కొమ్మలచేత; మహోన్నతత్వమును=మిక్కిలి పొడవును, చెందదె=పొందదా; అనగా బొందుచున్నదని యర్థము.

తా॥ మఱ్ఱివిత్తు చిన్నదైనను దానియందుబుట్టిన చెట్టుమిక్కిలి గొప్పదియయి యుండును. అట్లె లోకమున దండ్రిమిక్కిలి హీనుడైనను వానికిగల్గు కుమారుడు తన పుణ్యముచేత దొడ్డవాడగును.

వా- శాఖ - తెగ వ్యా. చెందవె- క్రియ- చెట్టు- కర్త.

92. వలనుగన్=ఉపాయముగా, కానలందుగ=అడవులయందు; ప్రతివర్షమునన్=ప్రతిసంవత్సరమునందు, పులి=పెద్దపులి; కనున్=ఈనును; ఇలన్=భూమియందు, ధేనువు=ఆవు; అటులయినన్=ఆలోకనుచున్నను, తెల్పన్=తెల్పుటకు, కుటుంబములు=వంశములు, అల్పములు=స్వల్పములు, అగున్=అయినవి, ఆలమందలు=ఆవులయొక్క గుంపులు, కడున్=మిక్కిలి, వృద్ధిన్=అభివృద్ధిని, చెందవె=పొందలేదా.

తా॥ అధర్మబుద్ధితో వర్తించు పులికి సేటేట నాలుగైదు పిల్లలు పుట్టుచున్నను దానివంశము వృద్ధికిరాకున్నయది, ధర్మబుద్ధితో బ్రవర్తించు గోవులకు నొక్కొక్కదూడ పుట్టుచున్నను వానిసంతతిమిగుల వృద్ధిచెందుచున్నది. అట్లె యధర్మబుద్ధిగలవాని వంశము నశించును గాని ధర్మబుద్ధిగలవాని వంశము వృద్ధిచెందగలదు.

వ్యు. కాననము - ఉదకమే ప్రాణము గాఁగలది: వ్యా. ధేనువు . మహతీ వాచకములకు, డు- వు. లలో నేదియుం రాదు గాని ఉకారాంత శబ్దములకు వు- వర్ణకము మాత్రము వచ్చును. ప్రతి. దీనిని సంస్కృతములో వ్యాఖ్యానించుదురు.

93. పాపసంగతి=దుర్మార్గులతో సహవాసము. అవశ్యము=ముఖ్యముగా, వలవదు=పనికిరాదు; కొలఁదియుఁగాక=కొంచెమెకాని, దొడ్డకలు=అధికప్రసంగము లు, కూడవు=పనికిరావు, తమ్ములపాకు లోపలన్=తమలపాకులలో, కలసినసున్నము పూసినసున్నము, ఇంచుకయుఁగాక=కొంచెమేగాని, మట్టించుక=ఇంకాకొంచెము; ఎక్కుడయినచోన్=మిక్కుటమయినయెడల; నలుగడన్=నాలుగుమూలల పొక్కక యున్నె=పొక్కులెత్తకయుండునా.

తా|| దుర్జన సహవాసము తప్పక విడిచిపెట్టవలయును. ఒకవేళ చేయవలసి వచ్చినచో దమలపాకులకు దగుమాత్రము సున్నము రాచికొనినచో యుక్తమైనట్లు దుర్జన సహవాసము కొంచెముగా చేయుటయే యుక్తము. అమితసహవాస మధికముగా జేసినచో దమలపాకులకధికముగా సున్నము రాచుటవలన నాలుక నలుగడల బొక్కలెక్కినట్లు పెక్కులపాయములు సంప్రాప్తమగును.

వి-. సంగతి - సాంగత్యము, తమ్ములపాకు- తమలపాకు, నాలుక- నాలిక, వ్యా. చుఱ్ఱు చుఱ్ఱు మనునది- అనుకరణశబ్దము; పొక్కక- అ- వ్య- క్త్వా- కాక- భావార్థకము- పొక్కు-.

94. వానికిన్=ఆమనుష్యునకు, విద్యచేతన్=చదువుచేత, సిరి=లక్ష్మి, అటంచున్=అని, విద్య=చదువును, నేరకాన్=నేర్చుటకు; పూనినన్=ప్రయత్నము చేసినయెడ; తనపుణ్యము=తనసుకృతము; చాలక=సరిపోనియెడల: భాగ్యరేఖకున్=అదృష్టరేఖకు; పూనఁగన్=ప్రయత్నించుటకు; ఓపున్=సమర్థుడగును, సరిపో=సరిపోదు గాని అదృష్టహీనుడు=భాగ్యములేనివాడు చెవి=చెవికమ్మలు; పెంచఁగాక=వర్థింపగలడు కాని; కర్ణభూషణముల్=కర్ణకుండలములను; గడింపఁగన్=సంపాదించుటకు; ఎట్లోపున్=ఎట్లు సమర్థుడగును.

తా|| అదృష్టము లేని మానవుడు చెవికమ్మను పెంచి నిండింపగలడు కాని కర్ణకుండలములను సంపాదింపలేడు అట్లే చదువుకొనుటచే నొకరికి సంపద లభ్యింపవని తా

ను బ్రియమొప్పించి విద్యాభ్యాసము చేసి విద్యను గణింపగలుగునుగాని పూర్వపుణ్యము లేకుండ భాగ్యమును సంపాదింపలేడు.

నీతి — ప్రాప్తము లేనిది యేదియు సమకూరదు.

వ్యు- విద్ - తెలిసికొనునది. ప్ర. వి. విద్య - విద్దె.

వ్యా. ఓర్చున్ - క్రియ. వాడు - సర్వనామము మహద్వాచకము. ఏకవచనము.

95. సంతత=ఎల్లప్పుడు; పుణ్య=సుకృతముచే; తాలిన్=ఒప్పుచున్నవానిని; ఒకజాడను=ఒకమార్గమున; సంపద=భాగ్యము; పోక=తొలగక; పెట్టికొని=త్రోసుకొని; వసియించియుండును=నివాసముచేసియుండును; అన్నికళలున్నియు; పడబాసి పోయినన్=విడిచిపెట్టినప్పటికి; తిరుగంబడి=తిరిగి; దేహము=శరీరము; నిండక=పూర్తియగునటుల, వహింపడో యటు=పొందడా అనగా బొందునని యర్థము.

తా॥ అమవసనాడు చంద్రుని కళలన్నియు విడిచిపోయినను తాను బలిదినము దేవతలకు దనకళలర్పించుట వలన గలిగిన పుణ్యముంబట్టి తిరిగి తన బింబమునిండ గళల దాల్చుచున్నట్లు ఎల్లప్పుడు పుణ్యములొనర్చువానినొక విధమున సంపద విడిచిపోయినను అతడొనరించు పుణ్యముచే దిరిగి యీసంపదల బొందగలడు

వ్యా. చంద్రుడు - కర్తృపదము. ఓటు; నోటు; ప్రశ్నార్థకములు - మాసాంతము - ఇష్టిత.

96. సకల=సమస్తమయిన; జన=జనులయొక్క; ప్రియత్వము=ప్రేమ సంపాదించుకొనియుండుట. నిజంబుగన్=నిశ్చయముగా; కల్గిన=ఉన్నట్టి ఒక్కొకయెడన్=ఒకానొకసమయమందు; ఆపద=కష్టము. తడవు=చాలాకాలము; వేగమే=త్వరగానే పానిపోవుగా=వదలివెళ్లునుగదా; అకలుష=నిర్మలమయిన; మూర్తియైన=ఆకారము కలవాడైన; అమృతాంశుడు=చల్లనికిరణములుగల చంద్రుడు; మ్రింగినన్=మ్రింగివేయగా; టకటక=తొందరను; మాని=వదలిపెట్టి; దృఢస్థితిన్=దృఢమయిననికితో ఎప్పటియట్ల=పూర్వమువలెనే.

తా॥ నిష్కళంకుడైన చంద్రుడు తాను రాహువుచే మ్రింగబడి కాంతిలేనివాడైనను తిరిగి కొద్దికాలములోనే తన యెప్పటికాంతిని బొందుచున్నాడు. అట్లే సర్వజనులకు బ్రియుడైయుండిన పుణ్యాత్మునకొకప్పుడు కష్టములు వచ్చియుండుటచే

సుఖహీనుఁడైనను వాఁడుత్తరక్షణమునందే వాఁడాయాపదను విడిచి యెప్పటియట్ల సుఖమును బొందును.

వ్యు. అమృతాంశుఁడు=చల్లని కిరణములు గలవాఁడు, రాహువు—సూర్యచంద్రులను మ్రింగి విడుచువాఁడు. రూ. రావు—రాహువు, తన్ను - తనను, వ్యా. పాపి పాయుధా. క్త్వా॥ క॥ ఉండఁడె - క్రియ అమృతాంశుఁడు - కర్త.

97. సన్నుతకార్యదక్షుఁడు; సన్నుత=కొనియాడఁబడుచున్న, కార్య=పనియందు; దక్షుఁడు=సమర్థుఁడైన మానవుఁడు, ఒకచోటను=ఒకపట్టున, నిజప్రభ=తన కాంతి అప్రకాశము-ఐ=స్పష్టముకానిదియై, లోకులకున్=జనులను, ఒండొకమేలు=యొకయుపకారము, ఒనరింపన్ చేయుచుండును; సత్వసంపన్నుఁడు=బలముతోఁ గూడియున్న, భీముఁడు=కుంతికుమారుఁడైన భీముఁడు, ఏకచక్రిమందు=ఏకచక్రమనెడు నగ్రహారమునందు, ఎన్నికగాన్=ప్రసిద్ధిగా; బకాసురుని=బకుఁడనెడు రాక్షసుని; పేర్పునన్=పరాక్రమముచే; అడగించి=రూపనాశనము చేసి; అగ్రజన్మప్రాణములు=బ్రాహ్మణుల ప్రాణములను, కావఁడె=రక్షింపలేదా.

తా॥ పూర్వము భీముఁడు దానేకచక్రమునందు బ్రాహ్మణవేషము వేసికొని బిచ్చమెత్తుచున్నప్పటికి నాయూరివారికందఱికి శత్రువగు బకాసురుని జంపి బ్రాహ్మణుల ప్రాణముల రక్షించినాఁడు. అట్లే లోకమున గార్యదక్షుఁడగు మానవుఁడొకవ్వేళ తాను ప్రకాశుఁడైయున్నను లోకుల కుపకారమునే చేయుచుండును.

వ్యు. ద్విజాలు=రెండుపర్యాయములు పుట్టినవారు. నానా. ద్విజదంత ముగుడ్డు.

98. సరస=సుందరమయిన, గుణ=గుణములతో; ప్రపూర్ణునకున్=నిండినవానికి, సన్నపుదుర్గుణము=చిన్నచెడ్డగుణము, ఒరసినన్=సంభవించినయెడ, ఇట్ల=ఈప్రకారము; మాననేర్చునె గదా=వదలిపెట్టుమగదా; బురద=అడుసు; ఒకించుకంత=కొంచెము; తమున్=తేమను; పొందినచోటన్=కలసిన సమయమున; జిల్లవిత్తు=ఇండుపుగాయ గంధము, ఒరసినన్=తాకినచో; నిర్మలత్వమునన్=శుభ్రత్వముచే, ఉండదె=తేరిస్వచ్ఛముగా నుండదా.

తా॥ నీరములొకప్పుడు బురదగలవైనను ఇండుపుగాయగంధమందులో గలిసిన

సాకల్యతత్త్వమును జూచి నిర్మలములగును. అట్లే మంచిగుణములు గలవానికొక దుర్గుణమున్నచో నది తగదని యెవ్వరయిన జెప్పినచో దానిని విడిచివర్తించును.

వ్యా. ఉండవె - ఉండుధాతువు, వ్య. ప్ర. బ. నీరములు కర్తసన్నపుదుర్గుణముకర్మధారయసమాసము.

99. సరసదయాగుణంబు, సరస=రసయుక్తమయిన దయాగుణంబు=కరుణయనెడుగుణము, గలదాని=కలిగినచేర్పరి. మహిన్=భూమియందు; కడున్,=మిక్కిలి, నొచ్చియుండియున్=నలిగియున్నప్పటికిని; దళముగన్=విస్తారముగా, లోకులు=జనులు; ఆసపడి=ఆశించుకొని, డాయన్, కదా, వత్తురు=దగ్గఱకువచ్చుచుందురు. చెఱకురసంబు=చెఱకుగడ్డయొక్క రసము, పిప్పిలిపోయినన్=కారిపోగా, మీదట=అటుతరువాత, పిప్పి ఐ=రసములేనిదై, ధరన్=భూమిమీద, పడియున్నన్=పడినప్పటికిని; ముదంబునన్=సంతోషముతో; చేరవె=చేరుచుండదా.

తా॥ చెఱకుగడయొక్క రసమంతయును గానుగవలన దీయబడిన పిమ్మట నాపిప్పియొద్దచీమలు సంతసముతో జేరుచున్నవి, అట్లే దాత ధనహీనుడైయున్నప్పటికిని లోకులు వానియొద్దకే పోవుచుందురు.

వ్యా. చేరదె - క్రియ - చేరుధా - చీమలు. కర్త ధరన్ - మహాతీవాచకము. సప్తమీవిభక్తి.

100 సార=బలమయిన; వివేక=జ్ఞానముకల; వర్తనలన్=ప్రవర్తనలచేత, సన్నుతికి=ప్రసిద్ధికి; ఎక్కినవారితోపలన్=ఎక్కినజనులలోపల; చేరినయంతన్=కూడినమాత్రముననె; మూఢులకు=బుద్ధిహీనులకు; నడత=వారియొక్క నడత; చేపడదు=అలవాటుపడదు; కాసారములోనన్=చెరువులో; హంసములసంగతిన్=హంసలసాంగత్యముతో; తలపోయన్=విచారించగా; వీతియనన్=ఏప్రకారముగా; తదీయగతుల్; తదీయ=ఆహంససంబంధమయిన; గతుల్=గమనములు; కల్గనేర్చున్=సంభవించును.

తా॥ తామర కొలకులలో హంసములతో గలసి యెల్లప్పుడు తిరుగుచున్నను నాయంచల గమనము కొంగకబ్బుట గలగనేరదు, అట్లే లోకములో మంచివర్తనలచే వాసికెక్కిన మానవులతో నెంతకాలము కలిసియున్నను వారియొక్క మంచిప్రవర్త

న మహాఫలములకు గలుగనేరదు.

వ్యా- హంస - విహరించునది. రూ. సత్, సదసి; సదతి; రూ. అ. బె. క, కాసారము - సారము=బలము, హంసము - హంసకము=అంచె; ప్రతి. హంస - అంచ, వ్యా. తలపోయక - అ. ద్రు. తము,

101. స్థానముఁ = తననివాసమును; తప్పి = వదలిపెట్టి; వచ్చినెడఁ = వచ్చినసమయమందు; ఎటువంటిబలాఢ్యుఁడున్ = ఏలాటిబలముతో కూడినవాఁడును; నిజ = తనయొక్క; స్థానికుఁడు = స్థలమందున్నవాఁడు; ఐన = అయినట్టి, అల్పశరీరునకున్ = తక్కువవానివల్లనైనను; మోసపోవుఁగా = తిరస్కరింపబడును గదా; కానలలోపలన్ = అరణ్యములమధ్య; గంధగజంబు = మదపుటేనుఁగు; నీటిలో = ఉదకములో; కావక = చూడక; చొచ్చినన్ = ప్రవేశింపఁగా; మొసలికాటుకన్ = మొసలిదెబ్బకు లోఁబడదోటు = లొంగిపోయినదికాదా.

తా॥ గజేంద్రుఁడు బలశాలియైనను తనవనమును విడిచివచ్చి నీటిలోఁ బ్రవేశించినంత మాత్రమున క్షుద్రజంతువగు మొసలికి లోఁబడినది. అట్లే లోకమందు మనుజులు తామెంతబలవంతులైనను తమస్థానములను విడిచివచ్చినప్పుడు స్వస్థలమందున్న యల్పుల వలననే వంచింపబడుచుందురు.

నా. గంధము - వాసన; మొసలి - మొసలు ధా॥ క్త్వా॥ అ॥ క॥ మొసలి దీనిని సంస్కృతములో మకరమని చెప్పుదురు.

102. సిరి = సంపద, కలవానికిన్ = కలిగినవానికి; మేలు = ఉపకారము, చేసినన్ = చేసినచో; నిష్ఫలంబగున్ = వ్యర్థమగును. నెఱి = పూర్తియైన; గుఱియాదు = లక్ష్యమందదగు, పేదలకున్ = బీదవారికి; నేర్పునన్ = ఉపాయముచే; సత్ఫలము = మంచిఫలము; మేఘుఁడు = మబ్బు; వఱపునన్ = వానలేనికాలమున; వాడినచేలమీఁదటన్ = ఎండిపోవుచున్న సస్యములపై; కురిసినఁగాక = వర్షించిననేకాని; అంబుధులన్ = సముద్రములయందు; కుర్వఁగన్ = వర్షింపఁగా; ఏమిఫలంబు = ఏమిలాభముకలదు;

తా॥ మేఘుఁడు వానలు లేక ఎండిపోవుచున్న సస్యములపై వర్షించినచో జనులవలన జాగత్తయశఃఫలంబును బొందుఁగాని సముద్రములలో నెంతవర్షించినను లాభము పొందలేదు అట్లే ధనవంతునకు పేదవానికి మేలుచేసినను ఫలము చెందుచుండునుగా

ని సంపదగలవానికి మేలుచేయుటచేన నేమియును లాభము పొందఁడు.

వా. వా. నిలుచు(డి) బంధము, ఆహారము, న్యాయము; వ్యా. ఓ. సంభావ్యార్థక విశేషణము, యీపద్యములో కలదు అనునది క్రియాపదము తెప్పకొవలెను. (ఏమి ప్రయోజనము కలదు)

103. సిరి=భాగ్యము, వత్సేసి=కావలసినయెడల, సింహగుహాచెంతన్, సింహ=సింహముయొక్క, గుహాచెంతన్=గుహాసమీపమున, వసించినన్=నివసించిన యెడల, కాలున్=కాలును, కరులన్=ఏనుగులను, వధింపగాన్=చంపగా, అచటన్=ఏనుగులు చంపినప్రదేశమందు, దంతచయంబు=ఏనుగుల దంతములసమూహము ముత్యముల్=ఏనుగు తలయందలి ముక్తాఫలంబులు. కల్గున్=సంభవించును, బాగుగన్=బాగుగా; నక్కబొక్కకడన్=నక్కయున్నట్టి బొక్కసమీపమున, ఆశ్రయమందినన్=ఆశ్రయించినయెడల, గొరిసెలు=గిట్టలును, ఎముకలు=వానియెముకలు, కాక=తప్ప, ఏమిగల్గెడున్=ఏమిలభించెడిని.

తా॥ ఐశ్వర్యము గోరువట్టివారు ఏనుగుల సంహరింపుటవలన రాలిపడియున్న దంతములు, ముత్యములుఁగలిగిన సింహముయొక్క గుహచెంతను కోవలయునుగాని దొమ్ములు మొదలగు నీచవస్తువులతో నిండియున్న నక్కబొక్కదగ్గఱ నాశ్రయించిన నేమిలాభము.

వా. వా. దంతము - కొండనడుము; పాదతిల్లు, రూ. ఎమ్ము-ఎముక; వ్యా. గుహాచెంతన్, అక్రమసమాసము; నక్క, సంస్కృతములో దీనికి జంబుకమందురు కొమ్ము దీనికి సంక్రమించదన్నందురు.

104. స్థిరతర=మిక్కిలి దృఢమయిన; ధర్మవర్తనన్=ధర్మప్రవర్తనచేత; ప్రసిద్ధికెక్కినవానిన్=ప్రసిద్ధి పొందినవానిని; ఒక్కముష్కరుడు=ఒకకటికుడు; అతి నీచవాక్యములన్=మిక్కిలి తక్కువమాటలను; కాదని=తిరస్కరించి; పల్కినన్=మాట్లాడినప్పటికి; అమ్మహాత్ముడు=ఆగొప్పవాడు అయ్యెడన్=ఆసమయమున, కోపగించ వహింపడు=కోపమును పొందడు; కాకి=కాకము; అక్షుణ్ణత=తక్కువకానట్టియు పూర్ణ=సంపూర్ణమయిన; సుధాపయోనిధిలోన్=పాలసముద్రమందు; రెట్ట=కాకిమల విసర్జనము; ఇడినందునన్=వేసినమాత్రమున, ఏమికొఱంత=ఏమి తక్కువదనము కేమియగును

తా॥ శాకిరనమీనములుండిపోవుచు నిండయిన యమృతసముద్రములో రెట్టువైచినం తమవలన నాసముద్రమునకు లోపము లేదు. అట్లే భాగ్యవంతునకు తనచే వానికొక్కిన మానవుని సోకు బెంగోష్ఠము తిరస్కరించి తొలిగినను దానివలన సుంతైనను లోపము కలుగదు.

వ్యా. అమృతోత్కటము; శ, ష, స, హ, ర, వర్ణములు పరంబులగునప్పుడు తప్ప అ. ఈ. ఏ లు హ్రస్వములను పొంది మీఁదివర్ణములకు ద్విత్వమును వికల్పముగా పుట్టించును. అమృతోత్కటము - అమ్మృతోత్కటము.

105. స్ఫురతర కీర్తిమంతులు=మిక్కిలి ప్రకాశించు కీర్తిగలవారు, అగుపుత్రులన్=అయినట్టి కుమారులను, కాంచిన గాక=కాంచినచో లాభముగాని, మూఢమన్మక లన్=జ్ఞానహీనులయిన మూర్ఖులను, కనక్ కన్=కన్నట్టయిన, తేజములు=ప్రతిష్టలు; మణి=రత్నములచే కీలిత, స్థగితమైన; అంగుళాభరణములు=ఉంగరములు; అంగుళంబులన్=వ్రేళ్ళయందు; శుభస్థితిన్=శుభకరముగా; పెట్టినగాక=ధరించిన నే కాని; పెట్టినంతనన్=ధరించుటవలన; వికాసము=కాంతి.

తా॥ చేతి వ్రేళ్ళయందు మణులచే గూర్పబడిన యుంగరములు ధరించినచో చేతికి గాంతి కలుగునుగాని గాజుటుంగరములు పెట్టినవికాసము కలుగదు. అట్లే కీర్తిమంతులగు పుత్రులనుగన్నచో ప్రతిష్ఠవచ్చునుగాని వట్టిమూర్ఖులనుగన్నచో నేమిలాభము

వ్యా. స్ఫురతరకీర్తి మంతులు బహువ్రీహి గాజు + ఉంగరములు=గాజుటుంగరములు. కర్మధారయ సమాసము లేని చోటను టుగాగమము వచ్చును.

106. సేవగ=మిక్కిలి; వాంఛిక=కోరబడిన భుజింపగలప్పటికిన్=భోజనము చేయు సమయమందునతప్ప, తినిచో=వాంఛితాన్నము తినుసమయమందు, దేహులకున్=శరీరధారులకు; దేహులు=శరీరములు, దప్తి=దృఢింపి, అగ్నిహోత్రిదావలన్ అగ్నిహోమనము; నిజభోజ్యముల్=తానుభుజింపతగిన వస్తువులను, విడుచునని యుండిన=త్రినవయెడల; తుష్టిన్=బలమును, వహింపున్=పొందును, తేజముల్=కాంతిని, తినిని=అనుకొని, విభూతిలోన్=బూడిదలో; అడగి=దాగి.

తా॥ మిగుల దేహధారులయినప్పటికి నగ్నిహోత్రుడు తనయిష్టపదార్థములుతిన్నప్పుడు తృప్తివహించి కాంతిగలవాడగును గాని అవితేనిచో బూడిదలో నడగియుండును. అట్లుగనుక మానవుడు తనకిష్టమయిన పదార్థములు తిన్నచో శరీరకాంతి గలిగి యుండును

గాని యట్టిభోజనము లేనిచో మిగుల కృశించుచుండును. తిండిలేనప్పుడు అగ్నిదేవుడే కాంతిదప్పుచున్నప్పుడు మనుష్యుల మాట జెప్పనేల? అనికిమతిన్యాయమునకు విషయమగుచున్నవి, కనుక నర్థాపత్తి.

అగ్నియనగా పైకిలేచునది అనియర్థము.

వ్యా. ఉండదే - క్రియ-ఉండుధా. వ్య. ప్రి. ఏ. కర్త. అగ్నిహోత్రుడు.

107. కాళిక్=ఆశక్తితో; నిజప్రబుద్ధి=తనకు స్వయముగా పుట్టినపెద్దబుద్ధి; తిరము=దృఢము; పెట్టుబుద్ధులు=ఒకరు చెప్పినబుద్ధులు, ఆవేళకున్=ఆసమయమునకు, వెన్కకున్=తరువాతి సమయమును, నిల్వవు=నిల్చియుండవు, హేమకాంతి=బంగారువన్నె; ఎన్నాళులకున్=ఎన్నిదినములకైనను; పదంపడి=మిక్కిలి, ఇనుపతాటకున్=ఇనుపరేకునకు, చాయలు=కాంతులు, పోక=మాయక తాకుక యుండునె=నిలిచియుండునా.

తా॥ స్వతస్సిద్ధముగా బుట్టిన బుద్ధి హేమకాంతివలెను స్థిరముగా నుండునుగాని పరులుచెప్పుటవలన గలిగిన బుద్ధి సానబట్టిన యినుపరేకు తళుకులవలె నాదినము మాత్రమే యుండినశించును,

నా. కాళి (కె) అనంచకు - పరిహాసము. ప్రి. చాయ. వ్యా. పదపడి - పదుమొదలయిన - శబ్దములు పరమైనపుడు ము వర్ణమునకు లోపముగాని పూర్ణబిందువుగాని వికల్పముగావచ్చును. పోక - పోవు ధా, అవ్య - కవ క్త్వా - భా పోయి అనియుండును.

108. హీనకులంబునందు=తక్కువజాతియందు, జనించిన వారికిన్=పుట్టినమనుష్యులకు; సద్గుణంబులు=మంచిగుణములు; ఒకనేరము=ఒకతప్పు; చెందకపోదు=. ఉండకపోదు, పద్మముల్=కమలములు; భూనుతిన్=భూజనపొగడ్తను; కాంచియున్=పొందియు; బురదన్=అడుసునందు; సుధాకర=చంద్రునియొక్క; ప్రియంబునన్=అపేక్షతో; ఒందవె=పొందుబలేదా

తా॥ పద్మములు లోకమున మిగుల ప్రసిద్ధికెక్కినప్పటికిని బురదయందుబుట్టుటవలన గలిగిన దోషముచేతనే చంద్రోదయ సమయమంద యిష్టముతో జూచుచుండుమగాని ప్రియముతో జూడదు; అట్లే నీచకులమందుపుట్టిన మానవుడెన్ని సద్గుణ

ణులు కలవాడైనను ఒక నీచగుణమును గూడ దప్పక కలిగియుండును.

నీతి. తక్కువకులమందు పుట్టినవానికి దుర్గుణముండితీరును.

వ్యు- పద్మము=దీనియందు లక్ష్మి నివసించును. నా. నా. కులము- సమూహము పద్మము=పద్మమను పేరుగలది; కుబేరుని నవనిధులలో నొకటి.

109. ఇంచుక=కొంచెము; విహీనతన్=హీనత్వమును; చెందిన నాకవిత్వ ముఖ్=పొందిన నాకవిత్వము, నీకతనన్ (నీకు అంకితము చేయడమును) కారణముచేత; మిక్కిలి=ఎక్కువగా; మించు వహించెన్=ప్రకాశించెను; తోలుబొమ్మలన్=రంగు వేసిన తోలుబొమ్మలను; వాని తెరమాటునన్=వాటిని తెరచాటున; ప్రశస్తరీతిన్= మంచిపద్ధతిగా; ఆడించినన్=ఆడించినయెడల, ఆడవెడ్డు ఉండుటలేదా; జనుల డెందము=మనుష్యులయొక్క మనస్సును; ప్రీతిన్=సంతోషముతో.

తా॥ నేర్పరియగు మానవుడు తెరచాటుననుండి నేర్పలరునట్లుగా; దోలుబొమ్మలనాడించుచుండినవి యాడుచు జనులకు మిక్కిలానందమును గలిగించుచున్నది. అట్లె ఓసూర్యుడా నాపద్యముల చివరను జేర్పబడిన నీపేరువలన నాకవిత్వము రసవంతము కానిదైనను మానవులయొక్క డెందమున కానందము గూర్పకపోదు.

నీతి. కవిత్వము యెంతరసహీనమైనదయినను భగవంతుని విషయము గాను న్న రసవంతమైనదగును.

భాస్కరశతక టిప్పణము.

సంపూర్ణము.

భాస్కరశతకమున కొన్ని పద్యములయందున్న పదముల సంఖ్యాసూచకములను తెల్పుపట్టిక.

పద్యములలోని శబ్దములు.		ముఖ్యముగా ఆయాపద్యములయందు బాలురు చూతురుగాక
		(3) సంఖ్యకలవి.
పాకములు,	మూడువిధములు	నారికేళము, కదళీ, ద్రాక్ష.
అవస్థలు.	,, ,,	జాగ్రతావస్థ, స్వప్న, సుషుప్త్యవస్థలు.
కాలము.	,, ,,	భూత భవిష్య ద్వర్తమానములు.
ఏనుగుజాతి	,, ,,	భద్రము; మందము; మృగము.
		(4) సంఖ్యకలవి.
బుద్ధి.	నాలుగువిధములు.	మనస్సు; బుద్ధి, చిత్తము; అహంకారము.
		(5) సంఖ్యగలవి.
పాండవులు.	అయిదుగురు.	ధర్మరాజు. భీముడు; అర్జునుడు, నకులుడు, సహదేవుడు.
యజ్ఞము.	,, ,,	దేవయజ్ఞము; పితృయజ్ఞము; భూత; బ్రహ్మ, మనుష్య యజ్ఞములు.
వాయువు:	,, ,,	ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము.
వర్ణము.	,, ,,	తెలుపు; నలుపు; పసుపు, ఎరుపు, ఆకుపచ్చ.
అగ్ని.	,, ,,	గార్హపత్యాగ్ని, దక్షిణాగ్ని; ఆహవనీయాగ్ని; ధార్యాగ్ని; పాకాగ్నులు.
		(7) సంఖ్యకలవి.
సముద్రములు.	ఏడువిధములు.	లవణ సముద్రము; చెఱకు సముద్రము, కల్లు సముద్రము, నేతిసముద్రము, పాలసముద్రము పెరుగు, మంచినీరుసముద్రము.
మేఘము.	,, ,,	సంవర్తము; ఆవర్తము, పుష్కలావర్తము; ద్రోణము; కాళమేఘము, నీలమేఘము.
ఋషులు.	,, ,,	అత్రి; కశ్యపుడు; భరద్వాజ; విశ్వామిత్ర, గౌతమ, జమదగ్ని, వసిష్టఋషులు.

భాస్కరశతకము.

పురాణాంశములు

2 పూర్వము రాజరాజనరేంద్రుఁడను నొకరాజు గలఁడు. అతనికి రత్నాంగియను భార్యయును సారంగధరుడను కుమారుడును గలరు. ఆరాజు తన కుమారుడు యుక్తవయస్కుఁడగుట చూచి పెండ్లి చేయ నెంచి రాకన్నియల చిత్రపటముల దెప్పించెను. వానిలో మిగుల నందముగఁ జిత్రాంగియను కన్యక చిత్తరువునుజూచి మోహించి యామెను తానె పరిణయము చేసికొనెను. కాని చిత్రాంగి సారంగధరు నుండి తన మనస్సును త్రిప్పుకొనలేక యాతనిగలియ జూచుచుండ నొకనాఁడు రాజులేని సమయమున సారంగధరుడు తన పినతల్లి మేడపై వ్రాలిన దన పావురమును దెచ్చుకొనుటకై యామె మేడకు బోవగని చిత్రాంగి సంతసించి డాయబోయి యాతని చేయిపట్టుకొని తన యభీష్టము నెరవేర్పుమనెను. యాతడందుల కిష్టపడక తన బసకుపోయెను తనకోర్కె విఫలమగుటచే నెంతయు వంతజెంది చిత్రాంగి సారంగధరునిపైని లేనినేరములను గల్పించి రాజుతో జెప్పి యాతని కాలుసేతుల నఱకించెను.

3. కుచేలుడను నొకముని బలరామకృష్ణులతో గలిసి కాశీపురమున సాందీపునియొద్దనధ్యయనముచేసినవాఁడు. ఇతని కిరువదియే

దుగురు కుమారులుగలరు. ఇతడు మిగుల బీదతనముచే బాధపడుచు ధనాశచే దనకు జిన్ననాటి స్నేహితుండయిన కృష్ణునియొద్దకు బోయి యతండు గొనిపోయిన యటుకులనీయగా నతండతని యభిప్రాయము ను గనిపెట్టి యాయటుకుల బుచ్చుకొని వాని కధికైశ్వర్యముల నిచ్చెను.

10. హిరణ్యకశిపుడు కశ్యపునివలన నదితియందు జనించిన వాడు. ఇతడు విష్ణువుతో బరమశత్రుత్వమును వహించినవాడు వీనికి ప్రహ్లాదుడను కుమారుడు గలడు. అతడు సదాహరిని భజించుచుండు వాడు తన శత్రువగు హరిని సేవించుచుండుటచే కుమారుని మిగుల నిరోధించి హరిని స్మరించుట విడువవలయునని బోధించెను. గాని యాతడట్లు చేయనందున కుమారుని జంపింప ననేకములగు నుపాయ ములు పన్నెను. గాని ఫలించినవికావు. అంతనొకనాడు తానె స్వ యముగ కుమారుని జంప నుంకించియుండగా హరి నరశింహాకృతిదా ల్చి వానిని సంహరించెను.

13. దశరధుని కుమారుడగు శ్రీరామమూర్తి తండ్రియొ క్క ఆజ్ఞచేత పట్టణమును వదలినవాడై నారబట్టలు కట్టుకొని అరణ్య మునకు వెళ్లి కాయలాకులు తినుచు పదునాలుగు సంవత్సరము లరణ్య వాసము చేసెను.

17. దేవతలును రక్కసులును సముద్రమును భాండవము గా ను వాసుకియను సర్పరాజును రజ్జువుగను మందరపర్వతమును కవ్వ ముగను జేసి యమృతమునిమిత్తము మధించుచుండిరి. అంత నమృత ము జనింపక ముందుమిగుల శ్రేష్ఠములగు వస్తువులందు బుట్టినవి.

వానిలో లక్ష్మీదేవిని కౌస్తుభమాణిక్యమును విష్ణువు పరిగ్రహించెను.

26. పాండవు లజ్ఞాతవాసవత్సరము వెళ్లించుటకయి నొరు తెరుగకుండగ మారు వేషంబులతో విరటుని సేవించుచుండిరి. అంతదుర్యోధనుడు పాండవులు విరటునొద్ద నున్నట్లు తెలిసికొని తాను విరటుని గోవుల నపహరించి పాండవులను బయట బెట్టి పూర్వము చేసికొన్న ప్రతిజ్ఞ ప్రకారము తిరిగి యడవి కంపవలెనని నిశ్చయించి ప్రబల సైన్యములతో బోయి విరటునిగోగణములు దనపురికి మరలించెను. అప్పుడర్జునుడు గడువుదినములు ముగియుటను గనిపెట్టి యొక్కడేపోయి కౌరవవీరుల జయించి గోగణములను దోలుకొని పోయి విరటున కొప్పగించెను.

27. శ్రీరాముడు రావణుని జంపబోయి సేతువుం గట్టుచుండ విభీషణు డన్నయగు రావణునియొద్దకుబోయి సీతను రామున కర్పింపుమని హితముగా బోధించి వానిచేనవమానపడి రాముని నాశ్రయించి రావణానంతరము లంకకు పట్టాభిషిక్తుడాయెను.

33. పరీక్షిత్తు అభిమన్యున కుత్తరయందు బుట్టినవాడు. ఇతడు ధర్మరాజాదుల తరువాత కురుదేశముల పాలించెను. ఒకనాడితడడవికి వేటకుబోయి తిరిగివచ్చుచు మార్గమధ్యమున దపము జేయునొక మునిమెడలో నాసమీపమున చచ్చిపడియున్న పామును బడవైచెను పిమ్మట గొంతవడి కామునియొక్క కుమారుడువచ్చి యది కనిపెట్టి యాత్మంటరిపనిచేసినవాడు పాముచేత నవశ్యము చచ్చుగాకయని శపించెను. అందులకు బరీక్షిత్తు భయపడి సముద్రములో నొకమేడకట్టించుకొని జాగ్రత్తతో నుసలుచుండెను. వానియొకదినము

నొక బ్రాహ్మణు డిచ్చిన పండును వాసనఁజూడగ నదియె పామయి వానిని గఱచి చంపెను.

26. శూద్రకుఁడనురాజు కాశిలోఁ జచ్చుటకు నిశ్చయించుకొని కాశీవాసుఁడై కాళ్లున్నచో మఱియొక్కడికైన బోవనిచ్చుభావము నేమోయని మోకాలి చిప్పల నూడదీసికొని యుండెను. అంతనా యూరి యధిపతి యొకగుఱ్ఱమును గొనెను. గాని దానిస్వారిచేయుటకెవ్వఁడు సమర్థుఁడు కాకుండెను. అదిచూచి రాజాగుఱ్ఱము నధిరోహించిన వానికి గొప్పబహుమానము చేసెదనని చెప్ప నది విని శూద్రకుఁ డశ్వపరీక్షయందధికుఁడు గాన తన్నుఁగొనిపోయి యాగుఱ్ఱముపయి గూర్చుండఁబెట్టినచో నాగుఱ్ఱము నధిరోహించి వత్తునని చెప్ప వారట్లు చేసిరి. అంతనాగుఱ్ఱము వానిఁగొని పోయి యొకమఱ్ఱిని బెట్టికొట్టఁగా నక్కడనే ప్రాణములు విడచెను.

38. దేవకియొక్క యెనిమిదవగర్భము 'నిన్నుఁ జంపును' అనునాకాశవాణిపలుకాలించి కంసుఁడు దేవకీవసుదేవుల చెరసాలలో నుంచెను. ఇట్లుండగా నేడుగురు పుట్టిరి. తరువాత నెనిమిదవవాఁడగు కృష్ణుఁడు పుట్టినప్పుడు ఆశిశువును కంసుఁడెక్కడ వచ్చిచంపునో యనుభీతిచే వసుదేవుఁడా గాడిదకాళ్లుపట్టుకొని యార్వవలదని బ్రతిమాలుకొనెను.

40. సూర్యవంశపురాజగు త్రిశంకుని కుమారుఁ డాడినమాట తప్పనివాఁ డగుటచే సత్యహరిశ్చంద్రుఁడని పిలువబడెను. ఇతని రాజధాని అయోధ్యాపురము. ఇతనికి చంద్రమతి యను భార్యయందు లోహితాశ్వుఁడను కుమారుఁడు కలఁడు. సత్యహరిశ్చంద్రుఁడు విశ్వామిత్రు

నికి వాగ్దత్తముచేసిన ధనమునీయలేక నొవ్వుటచే నాఋణము తీరుని మిత్త్రము కాశీపురంబున వీరబాహుండను నొక మాలవాని కమ్ముబడి వాని సేవించెను పిమ్మట గొద్దికాలములోనె తన రాజ్యమును బొందెను.

43. హాలాహలము. ఇదియొక విషపదార్థము. దేవదానవులమృతమునకాసించి పాలసముద్రమును మథింపగా ముందుగానిది జనించినది. ఇదిమిగుల భయంకరమై లోకముల గాల్చుచుండ దేవతల ప్రార్థనవలన నీశ్వరుడు తనగళమందు నిలిపి లోకములబాధ తొలగించెను.

44. జూదమునాటి పరతులప్రకారము అరణ్యాజ్ఞాతవాసములు పూర్తిచేసికొని వచ్చినపిదప కౌరవులు యుద్ధసన్నద్ధులగుచుండగా కృష్ణుడు ధర్మరాజునొద్దనుండి రాయబారియై చని సంధిచేసికొమ్మని మంచిగ జెప్పుచుండ కర్ణాదుల దురాలోచనంబులవిని దుర్యోధనుడు పాండవులీ కృష్ణుని నమ్మియే యింతగంవమీఱియున్నవారు. ఇప్పుడు నిస్సహాయుండగు నీతనిబట్టిచెరసాలలో బెట్టినచో వారిని గెలుచుట సుకరము. అను నిట్టియసందర్భములు పేలుచున్న సమయమున కృష్ణుడు తన విశ్వరూపమును జూపించి యచ్చటనుండి పాండవుల యొద్దకువచ్చెను, కృష్ణుడు చెప్పినమాటలాలింపక యుద్ధముచేసి పుత్రమిత్త్రాదులతో దుర్యోధనుడు మడిసెను.

48. శేషుడు. ఇతడు నాగులలో నగ్రేసరుడు ఇతడు కద్రువయందు కశ్యపునకు గలిగినవాడు, ఇతడు మిగుల మంచిగుణములు గలవాడు. ఇతని తల్లియు సోదరులును సవతితల్లియగు వినతను మో

నపుచ్చ బూయకొనగా సీతనంగీకరింపక దుష్టులగు జననీ సోదరులను విడిచి నారాయణునిగూర్చి ఘోరమగు తపస్సుచేసి యతనిదయకు బాత్రుడై యతని యనుమతి ప్రకారము భూమిని వహింపబోయెను.

57. పూర్వము ధృతరాష్ట్రుని ఆజ్ఞ ప్రకారము ధర్మరాజాదులు కుంతీదేవియు కాశిలో క్రొత్తగా కట్టించిన లక్క-యింటిలోని వాసముచేసిరి లక్క-యింటిలోనుండగ దానిని కాల్చుటకు దుర్యోధనుడు కొందరిని నియమించెను. విదురున కీ సంగతి తెలిసి పాండవులకు చెప్పించగా ఒక అర్థరాత్రియందు ఆయిల్లును తగలబెట్టనున్న దుష్టులున్ను ఆయింటిలోనే నిద్రించుచుండ భీముడు జననిసోదరులను భుజముమీద యెక్కించుకున్నవాడై యిల్లుతగలపెట్టి తెల్లవారునరికి ఒకఅరణ్యమును తీసుకొనివెళ్ళెను మేలాకించి వారందరు యీ అద్భుతమును కొనియాడిరి అప్పుడువారు బ్రాహ్మణవేషధారులయి ఏకచక్రపురిలో కొన్ని రోజులు నివసించిరి.

62. దక్షప్రజాపతి యొకదినమున తనకుమారితను జూడబోయెను. ఈశ్వరుడు జపగృహములో నుండబట్టి మామగారిని యెదుర్కొని గౌరవింపకపోయె. అందుకు దక్షుడు కోపపడి ఈశ్వరుడుసమాధిలోనున్నాడని తెలుసుకొనక తనను అవమానించినాడని నిందించుచు తాను పిలువవచ్చిన యజ్ఞముకు పిలువకనె వెళ్ళిపోయెను. అందువలన ఈశ్వరుడాయవమానము సహింపక వీరభద్రునిపుట్టించి దక్షునియింటికి పంపగా కోపముతో వెళ్ళిదక్షుయజ్ఞమును ధ్వంసముచేసిదక్షునిచంపెను.

63. పూర్వకాలమున గొల్లలందరు ఇంద్రయాగము చేయుచుండిరి. ఆయాగముకు కృష్ణుడు విఘ్నముచేయగా దేవేంద్రుడు కోపిం

చినవాడై పదహారురాత్రులు గోపాలకులను కష్టపెట్టుటకు రాళ్ళ వానకురిపించెను. అప్పుడు కృష్ణుడు ఒకపర్వతమును గోడుగువలెపట్టిన వాడై దానిక్రింద సమస్తమైన గోపాలకులను వుంచి వారిప్రాణముల కాపాడెను.

69. శిశుపాలుడు చేదిదేశమును పాలించురాజు. ఇతనికి దంత వక్త్రుడను తమ్ముడుగలడు. వీరెప్పుడు కృష్ణుని నిందించుచుండువారు ధర్మరాజు రాజసూయము చేయుచు సమస్తరాజులను బిలిచెను. శిశు పాల దంతవక్త్రులున్నూ వచ్చిరి. యాగాంతము నీధర్మరాజు భీష్ము డు మున్నగువారి అనుజ్ఞనుపొంది మొదట కృష్ణునిపూజించెను. అది చూచి శిశుపాలదంతవక్త్రులు ఓర్వలేక జారుడనియు దొంగయనియు నూటిలిట్లుకంటె యెక్కువ తిట్లు తిట్టిరి నూరుతప్పులకంటెయె క్కువచేసినాడుగనుక కృష్ణుడుసహింపక తత్కాలముననే శిశుపాలుని శిరస్సు తనచక్రముచే దునిమెను.

73. బలరామకృష్ణులు నిర్యాణము పొందినపిమ్మట వారల భార్యలనుగాపాడుటకు నర్జునుడుమాత్రముండెను. ఇట్లుండ నొకనాడు మ్లేచ్ఛులు కృష్ణునిపైనున్న కోపమును పురస్కరించుకొని యతనిభా ర్యలను బలత్కారమున దీసికొనిపోవుచుండిరి. అప్పుడర్జునుడు వారల తో యుద్ధమునకు నభిముఖుడాయెను. కానివారల గెలువలేకపోయెను అంతవారలు కృష్ణభార్యలలో చెక్కుండ్రదీసికొనిపోయిరి.

76. ద్వాపరయుగమున నారదమహాముని ధృతరాష్ట్రుని యి ల్లాలగు గాంధారిని చూచుటకువెళ్ళి చూచి పతివ్రతయనియు అదృ ష్టవంతురాలనియు అనేకవిధముల స్తోత్రము చేసెను. మహామునీ!

నిక్కమే కాని నాకుమారులు దుర్మార్గులు పాండవులవలన నాపుత్రులకు హానికలుగునని భయపడుచున్నాను. అట్టి విచారము పోగొట్టుకొనుటకు ఉపాయమున్నదో చెప్పుమనెను. ఓగాంధారీ! గజ గౌరీవ్రతము కలదు. ఆవ్రతమును చేసినయెడ నీకోరికలు సఫలమగును. ఇందుకు నిదర్శనమై ఒకకథనువినుము. పూర్వము శచీదేవి ఐరావతము నెక్కి కైలాసపర్వతమునకు వెళ్ళెను. అప్పుడు పార్వతి శచీదేవిని చూచి యీమె తెల్లనియేనుగునెక్కి వచ్చినది యిట్టియేనుగు నాకులేకపోయెనేయని విచారించుచుండెను. అదిగ్రహించి ఈశ్వరుడు గణేశ్వరుని తనప్రభావముచే ఏనుగుగాచేసి పార్వతిని యెక్కించగా పదునాలుగు సంవత్సరములా యేనుగునెక్కి సంతోషముతో తిరిగెను. అది మొదలుకొని దేవతలందరు మట్టియేనుగునుచేసి గౌరీ విగ్రహమును వుంచి పదునాలుగు సంవత్సరములు వ్రతముచేసి తమ మనోరథములను పొందుచున్నారు. నీవా వ్రతమునుచేసిన నీకోరికలు నెరవేరునని నారదుడు చెప్పగా గాంధారి తనపుత్రులచే మన్ను తెప్పించి ఆవ్రతమును చేయ ప్రయత్నించుచుండ కుంతీదేవిచూచి విచారించుచుండెను ధర్మరాజాదులు తల్లినిచూచి విచారించుటకు కారణమేమనిరి. గాంధారి చేయబోవు వ్రతమును నేనుచేయుదుననియు మన్ను లేదని విచారించుచున్నాననియు కుంతి చెప్పెను. అప్పుడర్జునుడు అమ్మా! నీవు విచారింపవద్దు నీకు మన్నుయెందుకు ఐరావతమునే తెచ్చియిచ్చెదనని ఇంద్రలోకమునకు వెళ్ళి అప్పుడె ఐరావతమును తెచ్చి తల్లి కిచ్చి ఆమె వ్రతమును నెరవేర్చెను.

81. ధర్మరాజు పరీక్షిన్మహారాజుకు పట్టాభిషేకముచేసి తన

తమ్ములతోను భార్యతోనుగూడి వనమునకు వెళ్ళుచుండెను. కొంత దరకువెళ్లగా ద్రౌపది తరువాత సహదేవుడు పిమ్మట నకులుడు అనంతరమున అర్జునుడు తదుపరి భీముడు ప్రాణములవిడచిరి. ధర్మరాజు వెంటనున్న కుక్కమాత్రము ఆయనతోకూడాయుండెను. భార్యాసోదరులువిగతప్రాణులైనందుకు ధర్మరాజావంతయు దుఃఖింపక మరికొంతదూరము వెళ్లునప్పటికి దేవలోకవిమానము తెచ్చి ధర్మరాజునందు కూర్చుండకోరిరి. ధర్మరాజుతనతో వచ్చుచున్న కుక్కను ముందునెక్కించితరువాత తానెక్కి స్వర్గమునకుపోయెను.

82. పాండవులును కౌరవులును రాజ్యముకయిపోరాడిరి. ఆ యుద్ధములోను భయపక్షములవారు పెక్కండ్రునశించిరి, అయినను ప్రస్తుతమున పాండవుల సైన్యమధికముగానుండెను దుర్యోధనునకుగృతవర్మ కృపాచార్యుడు అశ్వత్థామయను ముగ్గురుయోధులు మాత్రముకలరు. అందువలన దుర్యోధనుడు భయపడియాయోధత్రయమును సైన్యము నుసమకూర్చనంపి తానొకతటాకమున జలస్తంభనవిద్యచేదాగియుండెను. అదిధర్మరాజాదులు తెలిసికొని యచటికిబోయి దుర్యోధను నిందింపదొడగిరి. అంతవాడు వారిమాటలసహింపలేక తటాకము వెడలివచ్చి భీమునితో ఘోరముగా బోరిప్రాణములవిడచెను.

83. రాముడు రావణుని జంపుటకు ఘోరమగుయుద్ధము చేసి వానిశిరస్సుం నేలబడునట్లుచేయుచున్నను వానిశిరస్సులుతిరిగి మొలచుచుండెను. అందుచేరాముడుమరింత కోపముతో రావణునిశిరస్సుల ద్రుంచికొండలంత లేసిప్రోవులుపెట్టుచుండెను గానివాడుచావలేదు. అంతటరాముడుచేయునదిలేక చూచుచుండ విభీషణుడు రామునియొద్ద

కువచ్చి రావణుని నాభియం దమృతకలశమున్న దనియు దానిముందుగ నింకింపనిచో వానితల లక్షలు మొలచుచుండుననియు జెప్పెను. అప్పుడురాముడాగ్నేయాస్త్రమును వేసికొనియుండుగ నమృతమునింకించితరువాత సులభముగా వానిని సంహరించెను.

96. రాహువు. వీడొక రాక్షసుడు వీనితల్లి సింహిక విష్ణువు మోహినీ దేవియై దేవదానవులకు అమృతము పంచిపెట్టుచుండగా వీడుకుటిలుడై రాక్షసులలో కూర్చుండక దేవతలతో గూర్చుండెను. అంతసూర్యచంద్రులాసంగతి విష్ణువునకు దెలుపగతడు తనచక్రముచే వీనిశిరస్సు ఖండించెనుకాని యమృతసంపర్కముచే దలయు మొండెమును బ్రతికి యుండెను. అందులో దలరాహువును మొండెముకేతువునాయెను. వీరు సూర్యచంద్రులు తమకు చేసిన యపకారమును మనమునసుంచుకొని వారిని బాధించుచుందురు.

97. బకాసురుడు. వీడొక రక్కసుడు. వీడేకచక్రపురమునకు సమీపముననున్న యొకగుట్ట మీద వసించుచుండెను వీడొక్కమారా గ్రామవాసులనందరిని దినుటకు బూనుకొనగా వారందరు ప్రతిదినమొక్కొకని వానికి బంపెదమని వేడుకొనిరి వాడందులకంగీకరించి యేకచక్రపురవాసులచేపంపబడు మనుష్యుని దినుచుజీవించుచుండెను ఇట్లుచిర కాలము జరిగినపిదప నొకబ్రాహ్మణుడు పోవలసియుండెను. అతడం దులకువిచారించుచుండగా దైవవశమున వచ్చియచ్చటనివసించియున్న కుంతీదేవి యావృత్తాంతమెరిగి బ్రాహ్మణునియొద్దకేగి యాతనివిచారముబాపి యతనికిమారుగా దనకుమారుడగు భీమునిబంపెను. అంతనతడు మహాబలుడుగావున నాబకాసురునిజంపి యాబ్రాహ్మణుని

ప్రాణము కాక యాయూరివారియందరి యుసురులను గూడదక్కించెను

101 పూర్వముయింద్రద్యుమ్న మహారాజు అగస్త్యుని శాపము వలన గజేంద్రుడయ్యె. ఆగజేంద్రుడుతన భార్యలతో బయలువెడలి కొలనికి నీరుత్రాగుటకు వెళ్లెను ఆకొలనిలో యున్న మొసలియొకటివచ్చియేనుగుకాలుపట్టుకొనెను కరిమకరంబులు రెండును వేయిసంవత్సరములు పోరాడితుదకు బలహీనుడై గజేంద్రుడు భగవంతుని అనేకవిధములస్తోత్రముచేసెను విష్ణుమూర్తి అటకువచ్చి తనచక్రముతో మొసలినిచంపి గజరాజునురక్షించి వైకుంఠమునకు తీసికొనివెళ్లెను.

సంపూర్ణము.

Kamala Printing Works
COCANADA.

13520